



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 129 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 31 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-




## సంపాదనలో కొంత భాగాన్ని
# సమాజానికి వెచ్చించాలి

### మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్థిక అసమానతలు తగ్గితేనే సమాజం బాగుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ భవన నిర్మాణానికి పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. “మనం మాత్రమే కాదు.. సమాజం కూడా బాగుండాలనేది మన సంస్కృతి. అనేక సేవా కార్యక్రమాలకు ముందు కొచ్చి భారీగా విరాళాలు అందిస్తు న్నారు. రూ.100 కోట్లు ఖర్చు పెట్టి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చైతన్యం పెరిగింది. సేవా కార్యక్రమాలకు చాలా మంది ముందుకొస్తున్నారు. చదువు అనేది గేమ్‌ఛేంజర్.. సరైన సమయంలో నిర్ణయాలు తీసుకోవాలి. భారత రత్నకు మారుపేరుగా మాజీ రాష్ట్రపతి కలాం నిలిచారు. సాధారణ కుటుంబంలో పుట్టినా.. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తే ఉన్నత స్థితికి చేరుకుంటారు. సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి వెచ్చించాలి. పీ4 కార్యక్రమానికి ముందుకురావాలి” ” అని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు ఉన్నారు.



## ప్రభుత్వం చేసే ప్రతి మంచిని
# ప్రజల్లోకి తీసుకెళ్లండి

### పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండండి
### కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం.. కలిసికట్టుగా పని చేయండి
### 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణలో పాల్గొన్న నేతలకు మంత్రి లోకేష్ సూచనలు

**మంగళగిరి, విశ్వం వాయిస్ న్యూస్ :** టౌన్, వార్డు, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం నిర్వహించిన 11వ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన విస్తృతంగా మాట్లాడారు. పార్టీ క్యాడర్ సమన్వయంతో పాటు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని లోకేష్ స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

**అభివృద్ధిపైనే కాదు.. దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోండి**

2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మిగతా .. 2లో..

---

ఏపీపీఎస్సీ గ్రూప్-1
## తుది ఎంపిక జాబితా విడుదల



**విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రూప్-1 తుది ఎంపిక జాబితాను ఎట్టకేలకు ఏపీపీఎస్సీ విడుదల చేసింది. 87 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాల కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. వివిధ కేటగిరీల్లో పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక చేసిన వారి హాల్ టికెట్ నంబర్లతో కూడిన జాబితాతో పాటు ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఇతర వివరాలను అధికారులు వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. రిజర్వేషన్ రోస్టర్ కేసులో స్టే లేకపోవడం, న్యాయస్థానం ఆదేశాలకు లోబడి ఫలితాలు వెల్లడించేందుకు హైకోర్టు అనుమతించడంతో మిగతా .. 2లో..

---

దగదర్తి ఎఫ్‌ఏసీ తహసీల్దారుపై
## అనిశా పంజా..

### రూ.కోట్లలో ఆస్తుల గుర్తింపు



**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పాలకృష్ణ.. దగదర్తి డిప్యూటీ తహసీల్దారు.. తహసీల్దారుగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తూ రూ.కోట్లు కూడబెట్టారు. ఆస్తులు సంపాదించడమే పనిగా పెట్టుకున్నారు. ఇంటినే కార్యాలయంగా మార్చుకున్నారు. ప్రతి దస్త్రానికి ఒక ధర నిర్ణయించి భారీస్థాయిలో సమకూర్చుకున్నారు. ఈ నేపథ్యంలో అనిశా దృష్టి సారించి శుక్రవారం ఏక కాలంలో ఆయన ఇంటితో పాటు స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేశారు.

**సోదాల్లో భారీగా ఆస్తులు..**

ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు అనిశా సోదాల్లో వెలుగులోకి వచ్చింది. నెల్లూరు అనిశా ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణుడు పర్యవేక్షణలో బృందాలు ఉదయం ఆరు గంటల నుంచి నెల్లూరు తెలుగు గంగ కాలనీ సమీపంలోని విజయలక్ష్మీ నగర్‌లోని పాలకృష్ణ ఇంటితో పాటు స్నేహితులు ఇళ్లు, బుచ్చిరెడ్డిపాలెంలోని అతని సోదరుడు, దగదర్తిలోని తహసీల్దారు కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. నెల్లూరు తెలుగు గంగ మిగతా .. 2లో..

---

జంతువుల కొవ్వులు లేవని
## ఎక్కడా నిర్ధారణ కాలేదు

### తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత తితిదే ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా? అని ప్రశ్నించారు. “సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి తితిదేని మనమంతా కాపాడుకోవాలి”అని బీఆర్ నాయుడు అన్నారు.

---

అనధికార భవనాలు, లేఅవుట్లు క్రమబద్ధీకరణపై
## ప్రజలకు అవగాహన కల్పించాలి

### మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్ని మున్సిపాలిటీల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, తాగునీరు, స్ట్రీట్ లైట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా కమిషనర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. అనధికార భవనాలు, లేఅవుట్లు క్రమబద్ధీకరించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ పూర్తిగా తొలగించాలని స్పష్టం చేశారు. వీధి కుక్కలు, పందులతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు మిగతా .. 2లో..

---

భక్తులను మభ్యపెట్టి చోరీకి పాల్పడే
## అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమలలో భక్తులను మాటలతో మభ్యపెట్టి చోరీలకు పాల్పడే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ శ్రీరాముడు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లాకు చెందిన కొండ బాలకృష్ణ అలియాస్ రమేష్, హనుమకొండ జిల్లాకు చెందిన మంద నవీన్ ముఠాగా ఏర్పడ్డారు. వీరు ఈనెల 28న కర్ణాటకకు చెందిన శివకుమార్‌తో పీఏసీ-5 వద్ద, తెలంగాణకు చెందిన మరో భక్తుడితో ఈనెల 29వ తేదీన కల్యాణకట్ట షెడ్ల పరిసర ప్రాంతాల్లో పరిచయం ఏర్పరచుకున్నారు. వారి లగేజీ బ్యాగులను మాయమాటలతో స్వాధీనం చేసుకుని అందులోని నగదు, వస్తువులు చోరీ చేశారు. దీనిపై బాధితులు ఇచ్చిన మిగతా .. 2లో..

---

## శబరిమల బంగారం చోరీ..

### నటుడు జయరామ్‌ను విచారించిన సిట్..



**విశ్వం వాయిస్ న్యూస్ :** శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్‌ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో మిగతా .. 2లో..

---

ఐటీ సోదాలు జరుగుతుండగానే..
## గదిలో రియల్టర్ ఆత్మహత్య




**విశ్వం వాయిస్ న్యూస్ :** బెంగళూరులో ఓ రియల్టర్ ఆఫీసులో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సమయంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రియల్ ఎస్టేట్ సంస్థ యాజమాని సీజే రాయ్.. తన కార్యాలయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రైవేటు గదిలోకి వెళ్లిన ఆయన లైసెన్స్ గన్‌తో కాల్చుకున్నట్లు తెలుస్తోంది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా రాయ్ అప్పటికే మిగతా .. 2లో..

---

క్యూబాకు చమురు విక్రయిస్తే..
## టారిఫ్‌లు విధిస్తా..

### ట్రంప్ హెచ్చరికలు



**విశ్వం వాయిస్ న్యూస్ :** క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దేశానికి చమురు విక్రయించే ఏ దేశంపైనైనా టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ఆయన సంతకం కూడా చేశారు. క్యూబా విషయంలో జాతీయ అత్యవసర పరిస్థితి కింద ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఈ తాజా ఉత్తర్వులు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్నాయి. ట్రంప్ తాజా చర్య మెక్సికోపై మిగతా .. 2లో..

---

పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టును
## పూర్తిగా వ్యతిరేకించాం

### తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో ఇవాళ జరిగిన సమావేశంలో అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఇవాళ్టి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మిగతా .. 2లో..

---

నదీ జలాల వివాదాలపై
## కేంద్ర జలశక్తిశాఖ సమావేశం

**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలపై ఏర్పాటైన కమిటీ.. కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశమైంది. నీటి వివాదాలపై ఈనెల 2న కేంద్ర జలశక్తిశాఖ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జలసంఘం ఛైర్మన్ అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. నీటి పంపకాలు, సమస్యలు, వివాదాలపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ అయ్యింది.

---

## ‘నిఫా’తో ప్రమాదం లేదు

### ప్రపంచ ఆరోగ్య సంస్థ

**విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్‌లోని పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ఇద్దరికి నిఫా వైరస్ సోకడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం వైరస్ వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ వైరస్ వ్యాప్తిపై భయంతో చైనా థాయ్‌లాండ్, నేపాల్, మలేసియా, తైవాన్ వంటి దేశాలు తమ దేశంలోకి వచ్చే భారతీయులకు ‘నిఫా’ స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించాయి. దీనిపై ప్రపంచ మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

అమలు చేసినా, వాటిని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని లోకేష్ గుర్తు చేశారు. అదే అప్పటి ఓటమికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజలకు నేరుగా వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. 2019లో అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెట్టామని, కానీ ప్రతిపక్షం దుష్ప్రచార రాజకీయాలతో అధికారంలోకి వచ్చిందని లోకేష్ అన్నారు. ఇకపై అభివృద్ధితో పాటు, తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేసే శక్తులను ధీటుగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు.

**కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం**

కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యమని లోకేష్ తెలిపారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకుని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు అలగడం తగదని, ప్రతి ఒక్కరి కష్టాన్ని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం అని, కుటుంబంలో సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

**తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి**

గత వైసీపీ ప్రభుత్వం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిందని లోకేష్ తీవ్ర విమర్శలు చేశారు. చేయకూడని పాపాలు చేసి, ఇప్పుడు కూడా తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ దుష్ప్రచారాలతో నిండిపోయిందని,తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టడంతో పాటు ఆ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తెలుగుదేశం కార్యకర్తలదేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త చేస్తున్న సేవలు, కష్టాలను వీఎ ఎఖా యాప్ ద్వారా పార్టీకి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో వీఎ ఎఖా యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులు పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా మారతాయని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్-1**

## తుది ఎంపిక జాబితా విడుదల

ఈ ఫలితాలను అధికారులు ప్రకటించారు. గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ 2023 డిసెంబరు 8న ప్రకటన విడుదల చేయగా.. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ నిర్వహించింది. 2025 మేలో మెయిన్స్ నిర్వహించి, జూన్‌లో ఫలితాలు విడుదల చేసింది. జూన్ 23 నుంచి జులై 15 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎట్టకేలకు శుక్రవారం రాత్రి తుది ఎంపిక జాబితాను వెలువరించింది.

**భక్తులను మభ్యపెట్టి చోరీకి పాల్పడే**

## అంతర్రాష్ట్ర దొంగలు అరెస్ట్

ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను రాంభగీచా కార్ పార్కింగ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి.. సెల్‌ఫోన్, రూ.45 నగదు స్వాధీనం చేసుకున్నారు.

**దగదర్తి ఎఫ్‌ఏసీ తహసీల్దారుపై**

## అనిశా పంజా..

సమీపంలో 33.24 అంకణాల్లోని జీం3 స్కూలు భవనం, చేజర్ల మండలంలో 5.59 ఎకరాల వ్యవసాయ భూమి, పొదలకూరు మండలం తోడేరు గ్రామంలో 31.48 చదరపు గజాల ఇంటి స్థలం, ఒక స్కూలు వ్యాన్, ద్విచక్ర వాహనం, ఇంట్లో రూ.లక్ష నగదు, 395.36 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. దగదర్తి భూముల వ్యవహారంలో పలు ఆరోపణలు ఉండటంతో ఆ దిశగా అధికారులు విచారిస్తున్నారు. ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.కోట్లలో ఉండొచ్చని తెలుస్తోంది. ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైన సోదాలు రాత్రి వరకు కొనసాగాయి.

## ప్రజలకు అవగాహన కల్పించాలి

చేపట్టాలని ఆదేశించారు. అనంతపురంలో జరుగుతున్న ప్రాంతీయ మున్సిపల్ కమిషనర్ల సదస్సుకు మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ విభాగం కొత్త వెబ్‌సైట్‌ను మంత్రి ఆవిష్కరించారు. 123 మున్సిపాలిటీలకు అనుసంధానం చేస్తూ ఇంటిగ్రేటెడ్ డ్యాష్ బోర్డుతో కొత్త వెబ్‌సైట్ రూపొందించారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు ఆన్‌లైన్ పేమెంట్స్ చేసేలా వెబ్‌సైట్ రూపొందించారు. టౌన్‌ప్లానింగ్ విభాగంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చినందుకు డైరెక్టర్ విద్యుల్లతను మంత్రి అభినందించారు. సమావేశానికి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

## శబరిమల బంగారం చోరీ..

2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. దీనికి సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వీరి మధ్య ఏవైనా ఆర్థికలావాదేవీలు జరిగాయా అనే కోణంలో కూడా విచారించిందని వెల్లడించాయి. కేరళ (ఖవతీఖశ్రీఖ)లోని శబరిమల ఆలయంలో ద్వారపాలకుల విగ్రహాలు, గర్భగుడి తలుపుల నుంచి బంగారం అదృశ్యం కావడంపై సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసుకు సంబంధించి 12 మందిని సిట్ అరెస్టు చేసింది. నటుడు జయరామ్ 'అల వైకుంఠపురములో', 'హాయ్ నాన్న', 'గుంటూరు కారం', 'మిరాయ్', 'కాంతార: చాప్టర్1' వంటి పలు సినిమాల్లో కీలకపాత్రల్లో కనిపించారు.

## గదిలో రియల్టర్ ఆత్మహత్య

మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాన్ఫిడెంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ సీజే రాయ్.. కర్ణాటక, కేరళలతోపాటు యూఏఈలోనూ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ సంస్థపై ఇటీవల దృష్టి సారించిన ఐటీ శాఖ.. గత రెండు మూడు రోజులుగా బెంగళూరులోని ఆఫీసుల్లో సోదాలు చేపట్టింది. ఈ క్రమంలో రిచ్‌మండ్ సర్కిల్ సమీపంలో ఉన్న ఆఫీసులో శుక్రవారం ఉదయం నుంచి ఐటీ అధికారులు సోదాలు కొనసాగించారు. ఇదే సమయంలో మధ్యాహ్నం ఆఫీసుకు వచ్చిన రాయ్‌ను.. ఐటీ అధికారులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కొన్ని డాక్యుమెంట్లు తీసుకొని వస్తానని చెప్పి తన ప్రైవేటు గదిలోకి వెళ్లిన ఆయన లైసెన్స్ గన్‌తో కాల్చుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని విదేశాల్లో ఉంటున్న ఆయన కుటుంబీకులకు తెలియజేసినట్లు బెంగళూరు పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. కేరళకు చెందిన రాయ్.. పలు మలయాళీ సినిమాలకు నిర్మాతగా వ్యవహరించారు. బలవన్మరణానికి కారణాలు తెలియనప్పటికీ.. ఆదాయానికి మించిన ఆస్తులు ఉండటం, చర్యలు తప్పవన్న భయంతోనే ఈ తీవ్ర చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

**క్యూబాకు చమురు విక్రయిస్తే..**

## టారిఫ్‌లు విధిస్తా..

ఒత్తిడి పెంచనుంది. క్యూబా ప్రభుత్వం నుంచి దూరం కావాలని దానిపై ట్రంప్ ఒత్తిడి చేస్తున్నారు. ఇటీవల మెక్సికో దేశాధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ మాట్లాడుతూ.. క్యూబాకు చమురు రవాణాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, అమెరికా ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.

**కెనడా విమానాలపై 50శాతం టారిఫ్‌లు..!**

అమెరికా- కెనడాల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి. కెనడాపై ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బెదిరింపులకు పాల్పడ్డారు. అమెరికాలోకి దిగుమతయ్యే కెనడాకు చెందిన విమానాలపై 50శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. జార్జియా కేంద్రంగా పనిచేస్తున్న అమెరికాకు చెందిన గల్ఫ్‌స్ట్రీమ్ ఏరోస్పేస్ జెట్‌లను సర్టిఫై చేసేందుకు కెనడా నిరాకరించిందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. దీన్ని వెంటనే సరిదిద్దుకోకపోతే.. టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. వీటిపై కెనడా ఇంకా స్పందించలేదు. కాగా.. ఇటీవల చైనాతో ట్రేడ్ డీల్‌పై ముందుకెళ్తే ఆ దేశ దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

## 'నిఫా'తో ప్రమాదం లేదు

ఆరోగ్యసంస్థ స్పందిస్తూ.. భారత్‌లో నిఫా ప్రభావం తక్కువగానే ఉందని.. దానితో ప్రమాదమేమీ లేదని ప్రపంచ దేశాలకు తెలిపింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి భారత్ వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ వైరస్ వల్ల భారత్‌పై ప్రయాణ, వాణిజ్య పరిమితులు విధించాల్సిన అవసరం లేదని డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ దేశాలకు సూచించింది. ఈ నిఫా వైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాపిస్తున్నట్లు ఆధారాలు ఏమీ లేవని.. దీనివల్ల ప్రపంచదేశాలకు ప్రమాదం తక్కువేనని తెలిపింది. వ్యాధి బారిన పడిన ఇద్దరు వ్యక్తులు ఎటువంటి ప్రయాణాలు చేయలేదని భారత ప్రభుత్వం తెలిపినట్లు పేర్కొంది. అందువల్ల ఇది భారత్‌లోని ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపించే అవకాశం లేదని పేర్కొంది. భారత్‌లో నిఫా వైరస్ వ్యాప్తి వేళ పొరుగుదేశం చైనా అప్రమత్తమైంది. భారత్ సహా వైరస్ ప్రభావిత ప్రాంతాల నుంచి వస్తున్న ప్రయాణికులకు చైనా విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ ప్రక్రియ ప్రారంభించింది. ఇప్పటివరకైతే తమ దేశంలో నిఫా కేసులేవీ నమోదు కాలేదని చైనాలోని వ్యాధి నియంత్రణ, నిర్మూలనా కేంద్రం ఇటీవల వెల్లడించింది.

## పూర్తిగా వ్యతిరేకించాం..

కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. దిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు.

**మా కొడుకు జాడ చెప్పరూ అంటూ**

## 8 ఏళ్లుగా పోలీస్ స్టేషన్‌కు తల్లిదండ్రులు..



ఎనిమిదేళ్లుగా తప్పిపోయిన తనయుడు తిరిగి వస్తాడేమోనన్న ఆశతో తల్లడిల్లిన తల్లిదండ్రుల కలను నిజం చేశారు విజయనగరం జిల్లా పోలీసులు. గుర్ల మండలానికి చెందిన పైడిరాజు మిస్సింగ్ కేసును ఆధునిక సాంకేతికతతో విజయవంతంగా ఛేదించి, అతడిని సురక్షితంగా కుటుంబానికి చేరవేశారు. ఈ ఘటన పోలీసులపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచుతోంది. తప్పిపోయిన తనయుడు ఎప్పటికైనా తమ చెంతకు వచ్చి చేరుతాడేమోనన్న ఆశతో ఎనిమిదేళ్లుగా తల్లడిల్లిన ఆ తల్లిదండ్రుల కలకు నిజం చేశారు విజయనగరం జిల్లా పోలీసులు. ఒక మిస్సింగ్ కేసును విజయవంతంగా ఛేదించి, కన్నీళ్లకు ఆనందాన్ని జత చేశారు. గుర్ల మండలం చింతలపేట గ్రామానికి చెందిన పైడిరాజు 2018లో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు చేసిన ప్రయత్నాలన్నీ ఫలించలేదు. అదే ఏడాది గుర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, పలు కోణాల్లో దర్యాప్తు చేసినప్పటికీ అతని జాడ దొరకలేదు. 2019-2020 మధ్య కరోనా మహమ్మారి కారణంగా అతడు తిరిగి వస్తాడన్న నమ్మకం కూడా తల్లిదండ్రుల్లో క్రమంగా మసకబారింది. అయితే కుమారుడిపై ఉన్న ప్రేమతో వారు ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తమ కుమారుడి ఆచూకీ తెలుసుకోవాలని వేడుకుంటూనే ఉన్నారు. వారి వేదనను గమనించిన గుర్ల ఎస్ఐ నారాయణరావు ఈ కేసును వ్యక్తిగత సవాలుగా స్వీకరించారు. ఉన్నతాధికారుల సూచనలతో పాటు సిబ్బంది మురళి, సురేష్‌లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసును మళ్లీ దర్యాప్తు చేశారు. సాంకేతిక ఆధారాల సహాయంతో పైడిరాజు తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే అక్కడికి వెళ్లి అతన్ని సురక్షితంగా స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఎన్నేళ్లుగా కనిపించకుండా ఉన్న తనపై తల్లిదండ్రులు ఎలా స్పందిస్తారోనన్న భయంతోనే ఇంటికి రాలేదని పైడిరాజు పోలీసులకు తెలిపాడు. పోలీసుల సహకారంతో తల్లిదండ్రుల చెంతకు చేరిన ఆనందం మాటల్లో చెప్పలేనిదని అతడు భావోద్వేగంగా వెల్లడించాడు. ఈ కేసులో కీలకంగా పనిచేసిన గుర్ల పోలీసుల సేవలకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ.. నూతన టెక్నాలజీ వినియోగం, నిరంతర సమీక్షల వల్లే ఎనిమిదేళ్ల పాత మిస్సింగ్ కేసును పరిష్కరించగలిగామని అన్నారు. ఇలాంటి సేవలు ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత బలపరుస్తాయని స్పష్టం చేశారు.

## పోలీసు శాఖలో అత్యంత దిగువ స్థాయిలో ఉండి.. కోట్లకు పడగలెత్తాడు.. వామ్మో..

విజయనగరం జిల్లాలో హోంగార్డ్ నెట్టి శ్రీనివాసరావు అవినీతి కేసు రోజురోజుకీ మరింత ఉత్కంఠను రేపుతోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన ఆయనకు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏసీబీ సోదాల్లో బయటపడిన రూ.20 కోట్ల అక్రమ సంపాదన, జిల్లా స్థాయి అధికారులతో ఉన్న లింకులు, గోప్య సమాచారం లీక్ చేసిన ఆధారాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఇది ఒక్కడి పని కాదన్న అనుమానాలతో ఏసీబీ అధికారులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. విజయనగరం జిల్లాలో హోంగార్డ్ నెట్టి శ్రీనివాసరావు అవినీతి వ్యవహారం ఉత్కంఠగా మారుతుంది. ఏసీబీ అధికారులు నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. ఆదాయానికి మించిన ఆస్తులు కేసులో అరెస్ట్ అయిన హోంగార్డ్ అక్రమ సంపాదన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. కేసులో తవ్వేకొద్ది ఆసక్తికర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.



హోంగార్డ్ నెట్టి శ్రీనివాసరావు ఇంటిపై జరిగిన ఏసీబీ సోదాలు సంచలనగా మారాయి. పోలీస్ శాఖలో చివరి స్థానమైన పోలీస్ హోంగార్డుగా పనిచేస్తూ 20 కోట్లు అక్రమంగా సంపాదించిన వ్యవహారం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సుమారు 36 గంటల పాటు విజయనగరం, గుర్లతో పాటు విశాఖపట్నంలో రెండు చోట్ల జరిగిన సోదాల్లో అనేక స్థిర, చర ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. విజయనగరం, విశాఖపట్నంలో ఇళ్ల స్థలాలు, అపార్ట్మెంట్లో ఫ్లాట్స్, పలు మండలాల్లో ప్రభుత్వ స్థలాలు బంధువుల పేర్లపై పట్టాలు పొందినట్లు అధికారులు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. అయితే తీగ లాగితే డొంక కదిలినట్లు.. సోదాలకు వెళ్లిన ఏసీబీ అధికారులు శ్రీనివాసరావు మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని పలు కీలక సమాచారం సేకరించారు. అంతేకాకుండా అతని పర్సనల్ డైరీలో పలు కీలక సమాచారం సైతం సేకరించారు. హోంగార్డ్ శ్రీనివాసరావుకు పలువురు జిల్లా అధికారులతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలతో లింక్స్ ఉన్నట్లు ప్రాథమిక గుర్తించారు. అవినీతి అధికారులకు సమాచారం ముందస్తుగా ఇస్తూ.. వారి వద్ద నుంచి లంచాలు పొందినట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ క్రమంలోనే ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసిన వ్యవహారంలో కూడా హోంగార్డ్ శ్రీనివాసరావు ముందస్తు సమాచారం ఇచ్చాడనే విషయం తెలుస్తుంది. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న పదుల సంఖ్యలో ఉన్నతాధికారులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు కొనసాగించిన రికార్డులు, ఆర్థిక లావాదేవీల వివరాలు లభ్యమయ్యాయి.

## ఛీ.. ఛీ నువ్వేం ఫ్రెండువిరా?..

**అమ్మాయి కోసం స్నేహితుడినే హత్య చేసిన గనుడు!**





ప్రేమ వ్యవహారం ఓ యువకుడి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. నిండా ఇరవైఏళ్ళు నిండని ఇద్దరు స్నేహితుల మధ్య ఓ బాలిక విషయంలో చెలరేగిన గొడవ.. ఒకరి ప్రాణాలు తీసేలా చేసింది. ఈ ట్రయాంగిల్ లవ్ స్టోరీలో బాలిక ప్రేమ కోసం స్నేహితుడ్ని మరో స్నేహితుడు దారుణంగా పొడిచి చంపేశాడు. బాపట్లజిల్లా చీరాలలో జరిగిన ఈ దారుణ స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. బాపట్లజిల్లా చీరాలలో దారుణం జరిగింది. పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర ఓ యువకుడు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఒక్కసారిగా భయంతో వణికిపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఘుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి ఒంటిపై కత్తి గాయాలతో తీవ్ర రక్తస్రావమై మృతి చెందినట్టు గుర్తించి హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు స్వర్ణ గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువకుడు కొండె త్రినాథ్‌గా గుర్తించారు. అయితే పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం ప్రకారం: బాపట్లజిల్లా కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన కొండె వెంకటేశ్వర్లు, రాజేశ్వరి దంపతుల రెండో కుమారుడు త్రినాద్(19) తన అన్నతో చీరాలలోని నానమ్మ ఇంటి దగ్గర ఉంటున్నాడు. అయితే రోజువారీ విద్యుత్ సంబంధిత కూలి పనులు చేస్తూ జీవనం సాగించే త్రినాద్ రెండు రోజుల క్రితం స్వర్ణలోని అమ్మమ్మ వద్దకు వెళ్లి వచ్చాడు. ఆ తరువాత ఏం జరిగిందో తెలియదు కానీ బుధవారం ఉదయం చీరాల రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద విగతజీవిగా కనింపిచాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తినాద్‌ను హత్య చేసినట్టు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.దీంతో అక్కడి చేరుకున్న తినాద్ బంధువులు అతను ధరించిన దుస్తువుల ఆధారంగా గుర్తించి కన్నీటి పర్యంతమయ్యారు. నిండా ఇరవైఏళ్ళు కూడా లేని, త్రినాథ్ ఏం తప్పు చేశాడని దారుణంగా చంపేశారని రోదిస్తున్నారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను వేడుకుంటున్నారు.

**హత్యకు కారణం ప్రేమేనా?**

అయితే త్రినాథ్ హత్య కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. చీరాల డిఎస్‌పి మొయిన్, ఒన్‌టౌన్ సిఐ సుబ్బారావు ఘటనా స్థలాన్ని పరిశీలించి త్రినాథ్ సెల్‌ఫోన్ ఆధారంగా చివరిగా అతనితో మాట్లాడిన వారిని గుర్తించారు. ఈ విచారణలో ఓ బాలిక విషయంలో మృతుడు త్రినాథ్‌తో అతని స్నేహితుల్లో ఒకరు గొడవ పడ్డారని గుర్తించారు. బాలికను త్రినాథ్‌తో పాటు మరో యువకుడు కూడా ప్రేమించాడని, అయితే ఆ బాలిక త్రినాథ్‌ను ప్రేమించడంతో కక్ష పెంచుకున్న యువకుడు త్రినాథ్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్టు అనుమానిస్తున్నారు. హత్య చేసిన యువకుడితో మరి కొంతమంది హత్యలో పాలుపంచుకుని ఉన్నారని భావిస్తున్నారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్టు పోలీసులు చెబుతున్నారు.

**త్వరలోనే పట్టుకుంటాం**

ఓ బాలిక ప్రేమ విషయంలో స్నేహితుల మధ్య చెలరేగిన గొడవ కారణంగా త్రినాథ్ హత్యకు గురవడం స్థానికంగా కలకలం రేగింది. హత్యకు గురైన ప్రాంతం శివారు ప్రాంతం కావడం, ప్రతి నిత్యం రైల్వే ఓవర్ బ్రిడ్జి క్రింద మందుబాబులు మద్యం సేవిస్తూ ఉండటంతో ఎవరైనా ఈ హత్యను చూశారా. అంటూ ఆరా తీస్తున్నారు పోలీసులు. పోస్ట్ మార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. త్వరలోనే నిందితులను అరెస్ట్ చేస్తామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎడిటర్ వాయిస్

## షర్మిలకు రాజ్యసభ యోగం ఉందా?

వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉంటున్నారు. ఆమె 2024 జనవరిలో ఈ పదవిని స్వీకరించారు. ఇప్పటికి రెండేళ్ళుగా కొనసాగుతున్నారు. ఆమె రాక వల్ల ఆమె పగ్గాలు అందుకున్న తరువాత కాంగ్రెస్ పరిషితిలో ఏమైనా మార్పు ఉందా అంటే పెద్దగా లేదు అని చెప్పాలి. అయితే జాతీయ కాంగ్రెస్ నేతలకు ఆమె అతి పెద్ద ఊరటను కలిగించిన విషయం ఏమిటి అంటే కాంగ్రెస్‌ని ఏపీలో దెబ్బ తీసి మొత్తం ఓటు బ్యాంక్ ని తన కొత్త పార్టీ వైసీపీలో కలిపేసుకున్న వైఎస్ జగన్ ని అధికారంలోకి దించడం. వైసీపీ ఓటమి కూడా ఈసారి ఘోరంగా ఉంది. దాంతో ఏమైనా ఆశలు ఉంటే వైసీపీ మరింత వీక్ కావడం మీదనే ఉన్నాయి.

కాంగ్రెస్ బలోపేతం కోసం : అయితే కాంగ్రెస్ బలోపేతం కోసం వైఎస్ షర్మిల చేసిన ప్రయత్నాలు ఏవీ పెద్దగా ఫలించలేదు, ఆమె వైసీపీని ఫోకస్ చేస్తూ తీసుకున్న రాజకీయ ఎత్తుగడలు కూడా పెద్దగా పారలేదు, కాంగ్రెస్ లో సీనియర్లు సైలెంట్ అయ్యారు, వైసీపీ నుంచి ఎవరూ కాంగ్రెస్ వైపు రాలేదు. ఈ విధంగా ఉన్న నేపథ్యంలో షర్మిలకు ఒక అవకాశం లభించింది. అదే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చి దాని రూల్స్ ని మార్చి కేంద్రంలో మోడీ సర్కార్ జీ రాం జీ అన్న కొత్త చట్టం చేయడం. దాన్ని ఆయుధంగా మార్చుకునే పనిలో షర్మిల ప్రస్తుతం ఉన్నారు.

జిల్లాలలో యాత్రలతో : విశేషం ఏంటి అంటే జాతీయ ఉపాధి పథకాన్ని 2006 ఫిబ్రవరిలో అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్సార్ అనంతపురం జిల్లాలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ తో యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీతో ప్రారంభం చేయించారు. సరిగ్గా ఇరవై ఏళ్ళు ఆ పథకానికి నిండిన వేళ మోడీ ప్రభుత్వం మొత్తం మార్చేసింది. దాంతో రాహుల్ గాంధీని అనంతపురానికి తెచ్చి పెద్ద సభను పెట్టి తన తండ్రి వైఎస్సార్ వారసత్వాన్ని కాంగ్రెస్ పథకాన్ని కొనసాగించేలా షర్మిల రాజకీయ యుధానికి సిద్ధపడుతున్నారు. ఆమె ఆ మీదట వరసగా జిల్లాల పర్యటనకు కూడా శ్రీకారం చుడుతున్నారు.

మొత్తం ఏపీ అంతటా : వలస కార్మికుల సమస్యగా జాతీయ ఉపాధి హామీ పథకం ఉంది. దాంతో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ప్రభావితం చేసే ఈ అంశం మీద షర్మిల జిల్లా పర్యటనలు చేయబోతున్నారు ఒక విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు వర్గాలను టచ్ చేస్తూ సాగే షర్మిల యాత్రకు ఎంతో కొంత ఆదరణ లభించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అదే సమయంలో షర్మిల ఈసారి పట్టుదలగా జనంలోకి రానున్నారు అని అంటున్నారు. రాహుల్ గాంధీని రప్పించి మరీ ఏపీలో కాంగ్రెస్ గ్రాఫ్ పెంచుతాను అని కూడా చెప్పబోతున్నారు.

రాజ్యసభ ఆశలతో : ఇక షర్మిల తన పార్టీని తెలంగాణాలో స్థాపించి మూడేళ్ళు అక్కడ పోరాడారు. కాంగ్రెస్ లో తన పార్టీని విలీనం చేసి మరీ ఏపీలో రాజకీయం మొదలెట్టారు. ఆమెకు ఆనాడు కాంగ్రెస్ పెద్దల నుంచి ఒక హామీ లభించింది అని ప్రచారం జరిగింది. అదేంటి అంటే రాజ్యసభకు ఆమెని నామినేట్ చేస్తామని. ఈ మధ్యలో ఒకటి రెండు సార్లు రాజ్యసభకు సీట్లు ఖాళీ అయినా షర్మిల ఊసే లేకుండా పోయింది. ఇక ఈ ఏడాది ఏకంగా 73 సీట్లు రాజ్యసభలో ఖాళీ అవుతున్నాయి. మరి ఇందులో కాంగ్రెస్ కి కొన్ని సీట్లు లభిస్తాయి. అందులో ఏమైనా ఒకటి షర్మిలకు అకామిడేట్ చేస్తారా అన్నది చర్చగా ఉంది.

టైట్ గా పొజిషన్ : అయితే కాంగ్రెస్ పరిస్థితి చూస్తే రాజ్యసభలో 73 సీట్లు ఖాళీ అయినా ఆ పార్టీకి దక్కేది తక్కువే అని అంటున్నారు. ప్రస్తుతం రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీకి 27 సీట్లు ఉన్నాయి. 73 మంది సభ్యులు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఆ సీట్లు తగ్గుతాయి. ఇక 2026 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ సీట్లు 25 ప్లస్ సీట్లకు పడిపోతుందని అంటున్నారు. పైగా పదవీ విరమణ చేస్తున్న అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గె వంటి వారిని తిరిగి కొనసాగించాల్సి ఉంది. మొత్తంగా చూస్తే షర్మిల ఆశలు అయితే ఉన్నాయని ప్రచారం సాగుతోంది. కర్ణాటక, తెలంగాణా, హిమాచల్ ప్రదేశ్ ఇలా మూడింట్లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఏడు సీట్లు ఇక్కడ ఖాళీ అవుతున్నాయి. ఇందులో కాంగ్రెస్ కి అయిదు కచ్చితంగా వస్తాయి. మహారాష్ట్ర, తమిళనాడు అసోం వంటి చోట్ల కలుపుకుంటే ఒకటి రెండు దక్కితే దక్కాల్సి ఉంది. చూడాలి మరి కర్ణాటక కోటానా లేక తెలంగాణా కోటానా అన్నది చూస్తే షర్మిలకు సీటు అకామిడేట్ అవుతుందని అంటున్నారు.తెనాలిలో గంజాయి ముఠా



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## తెనాలిలో గంజాయి ముఠా అరెస్ట్



**తెనాలి టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యసనాలకు బానిసలుగా మారి, తమ అవసరాలకు సుల భంగా డబ్బు సంపాదించాలనే ఆలో చనతో గంజాయి విక్రయిస్తున్న ముఠా, వారి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వినియోగిస్తున్న వారిని తెనాలి గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ బి.జనార్దనరావు కేసు వివరాలను వెల్లడించారు. "బాపట జిల్లా స్టువర్ట్‌పురానికి చెందిన విజయ్ విశాఖ పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చాడు. అతని వద్ద తెనాలికి చెందిన గోపికిరణ్, మనుశంకర్, బసవేశ్వరరావు, జాకీర్‌హుస్సేన్ కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. వీరి వద్ద నుంచి రోహిత్, సూర్యప్రకాష్, శివనాగమణికంఠ గంజాయి కొని వినియోగిస్తున్నారు. తొలుత వినియోగదారులను పట్టుకున్నాం. ఆపై వారు ఇచ్చిన సమాచారం మేరకు విక్రయదారులను అరెస్ట్ చేశాం. వీరి వద్ద నుంచి మొత్తం 1600 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నాం. గంజాయిని విక్రయిస్తున్న ముఠాలో విజయ్, మనుశంకర్, బసవేశ్వరరావుపై గతంలోనూ ఇదే తరహా కేసులు నమోదయ్యాయి. నిందితుల్లో ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, జిమ్ శిక్షకుడు ఉన్నారు. తెనాలికి చెందిన వినియోగదారులు ముగ్గురూ 25 ఏళ్ల లోపు వారే. వీరిలో ఒకరు బీటెక్ చదువుతూ మధ్యలో ఆపేయగా.. మరో యువకుడు ఇటీవలే డిగ్రీ పూర్తి చేశాడు. మరొకరు ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నాడు. ఈ కేసులో మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవాల్సి ఉంది. విచారణలో లిక్విడ్ గంజాయి ఆనవాళ్లు కూడా లభించాయి. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నాం" అని డీఎస్పీ తెలిపారు.

## వేధింపులకు.. మహిళా కానిస్టేబుల్ బలి



**వరంగల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇద్దరు వ్యక్తులు వేధించడంతో.. అవమానం భరించలేక మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. హనుమకొండ పోలీసుల కథనం ప్రకారం... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండాకు చెందిన అనిత వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో పని చేస్తున్నారు. ఆమెను దూరపు బంధువైన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కొమ్మనపల్లి తండాకు చెందిన రాజేందర్ పెళ్లి చేసుకుంటానని నాలుగేళ్లుగా చెబుతూ వస్తున్నాడు. కానీ ఆమె డ్యూటీలో ఉండగా వీడియో కాల్ చేయమంటూ, వేరే ఎవరితోనో మాట్లాడుతున్నావు అంటూ తరచూ వేధించేవాడు. భరించలేక అనిత ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పారు. వారు రాజేందర్ పద్ధతి నచ్చక, తమ కూతురిని అతడికి ఇచ్చి పెళ్లి చేయడం కుదరదని తెగేసి చెప్పారు. అయినా రాజేందర్ బతిమాలుతూనే ఉన్నాడు. మరోవైపు అనిత తన క్లాస్‌మేట్ జబ్బార్‌లాల్‌తో చనువుగా ఉండటం, వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోవాలి అనుకోవడం రాజేందర్ తెలుసుకున్నాడు. కోపంతో జబ్బార్‌కు ఫోన్ చేసి చెడుగా చెప్పాడు. నమ్మిన జబ్బార్ కూడా అనితను వేధించడం మొదలు పెట్టాడు. పెళ్లి చేసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయసాగాడు. ఈ నేపథ్యంలో తీవ్ర మానసిక ఆందోళనకు గురైన అనిత ఈ నెల 27న రాజేందర్‌కు ఫోన్ చేసి 'నువ్వు, జబ్బార్ కలిసి నా జీవితాన్ని నాశనం చేశారు. మీవల్లే ఆత్మహత్య చేసుకుంటున్నాను' అన్నారు. నిర్లక్ష్యంగా చావమని సమాధానం చెప్పాడు రాజేందర్. వెంటనే అనిత గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు రాజేందర్, అతడి కుటుంబ సభ్యులు, జబ్బార్‌పై గురువారం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఏపీలో పలుచోట్ల ఏసీబీ మెరుపు దాడులు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదాయానికి మించి ఆస్తుల ఫిర్యాదులతో ఏపీలో ఏసీబీ వరుస దాడులు చేస్తోంది. నిన్న ఒకేసారి రెండు చోట్ల మెరుపు దాడులు చేసిన అధికారులు.. ఇవాళ నెల్లూరు జిల్లా దగదర్తి తహసీల్దార్ పాలకృష్ణ ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఏకకాలంలో 8 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. పాలకృష్ణ, అతని మిత్రులు, బంధువుల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. సోదాల్లో నగదు, బంగారం, ఇతర ఆస్తులు గుర్తించినట్లు సమాచారం. న్యాయశాఖ ఉద్యోగులపై మరో ఫిర్యాదుతో ఐదు చోట్ల తనిఖీలు జరుగుతున్నాయి. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోనూ విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.

## నాంపల్లి అగ్ని ప్రమాద ఘటన..

### వెలుగులోకి ఆడియో కాల్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నాంపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న బచ్చాస్ ఫర్నిచర్ దుకాణంలో ఈనెల 24న జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సెల్లార్‌లో చిక్కుకున్న వారు చివరి నిముషంలో మాట్లాడిన ఆడియో కాల్ బయటకు వచ్చింది. మృతుల్లో ఒకరైన ఇంతియాజ్ బయట ఉన్న బంధువులతో మాట్లాడిన సంభాషణలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ప్రాణ భయంతో కాపాడాలని... వేడుకుంటున్న ఆర్తనాదాలు స్థానికులను కలిచి వేశాయి. ఈనెల 24న మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నిచర్ దుకాణం నిర్వహిస్తున్న భవనంలోని సెల్లార్‌లో మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలో ఒక్కసారి మంటలు వ్యాపించి ఎగసి పడ్డాయి. ఆ సమయంలో భవనంలో ఉన్న వారంతా బయటకు వచ్చేశారు. అయితే.. భవనం కాపాలాదారుడు యాదయ్య కుమారులు ప్రణీత్ (10), అఖిల్ (7)ఇద్దరూ సెల్లార్‌లోనే చిక్కుకుపోయారు. వారిని కాపాడేందుకు కర్ణాటకకు చెందిన ఉస్మాన్ ఖాన్ ఆయన భార్య బేబి, అక్కడే పనిచేసే ఇంతియాజ్ సైతం సెల్లార్‌లోకి వెళ్లారు. క్షణాల్లోనే భవనం మొత్తం అగ్నికీలలు వ్యాపించడంతో దట్టమైన పొగ అలుముకుంది. లోపల ఎక్కడ ఉన్నామో తెలియడంలేదని, బయటకు రాలేకపోతున్నామని ఇంతియాజ్ .. బంధువులకు ఫోన్ చేసి చెప్పాడు. అతడు ఫోన్ మాట్లాడుతుండగానే.. ఓవైపు పిల్లలు, మరోవైపు సెల్లార్ లోకి వెళ్లిన ముగ్గురు కూడా సజీవ దహనం అయ్యారు. ఫోన్ కూడా మంటల్లో దగ్ధమైంది. చివరి క్షణాల్లో బాధితుల ఆర్తనాదాలు ఫోన్‌లో రికార్డయ్యాయి.

## చిన్న కొలువు.. భారీగా అక్రమ ఆదాయం

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సబార్డినేట్ తిరుమలేష్ ఆస్తులపై అనిశా సోదాలు**
**ఆస్తుల విలువ రూ.50 కోట్లుగా అంచనా**
**స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి వస్తువులు**



**మర్రిపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుపతి జిల్లా రేణిగుంటలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తూ సస్పెన్షన్‌కు గురైన ఆఫీస్ సబార్డినేట్ తిరుమలేష్ ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు అవినీతి నిరోధక శాఖ (అనిశా) గుర్తించింది. ఈ మేరకు అనిశా అదనపు ఎస్పీ విమలకుమారి పర్యవేక్షణలో మూడు బృందాలు తిరుపతి, నెల్లూరులోని ఆరు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించాయి. తిరుపతి రామచంద్రనగర్‌లోని శ్రీలక్ష్మి నివాస్ అపార్ట్‌మెంట్లో గురువారం ఉదయం ఓ బృందం సోదాలు చేసింది. తిరుమలేష్ సమక్షంలో తనిఖీలు చేశారు. తిరుపతిలోని చైతన్యపురంలో జీ ప్లస్ త్రీ భవనం, తిరుచానూరు పరిధిలో రెండు స్థలాలతోపాటు మరో రెండు ఆస్తుల పత్రాలను గుర్తించారు. నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్తోపాటు భూములు, భవనాలకు (మరో పది ఆస్తులు) సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ రూ.15.26 లక్షల నగదు, 1.4 కిలోల బంగారు, 8.7 కిలోల వెండి సామగ్రి గుర్తించారు. కారు, మూడు ద్విచక్ర వాహనాలు, విలువైన గృహోపకరణాలు సోదాల్లో బయటపడ్డాయి. రెండు బ్యాంకు లాకర్లలోని నగదు, ఆభరణాలను మదింపు చేయనున్నారు. తిరుపతి తిమ్మినాయుడుపాళెంలోని అతని సన్నిహితుల అపార్ట్‌మెంట్లోనూ సోదాలు జరిపారు. అక్కడ కిలో బంగారు ఆభరణాలు, నాలుగు కిలోల వెండి సామగ్రి గుర్తించారు. నగరంలోని గిరిపురంలోని సొంతింటితోపాటు మరో ఇంటిలోనూ.. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని డీసీపల్లిలోని రెండు ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహించారు. అక్కడ నిర్మాణంలో ఉన్న జీ ప్లస్ త్రీ భవనానికి సంబంధించిన పత్రాలను గుర్తించారు. గుర్తించిన ఆస్తుల విలువ సుమారు రూ.50 కోట్లు ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేశారు. సంబంధిత పత్రాలు, బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి కూడా సోదాలు కొనసాగాయి. శుక్రవారం ఉదయం తిరుమలేష్‌ను అరెస్టు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టుకు తరలించే అవకాశం ఉంది.

# సమతా కుంభ్ సంరంభం షురూ..

వందే గురుపరాంపరాం..ఓం నమో నారాయణాయ.. శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల నాలుగవ బ్రహ్మోత్సవాలకు వేళాయింది. నేటి నుంచే సమతా కుంభ్-2026 మహోత్సవాల ప్రారంభం. భగవద్రామానుజ సన్నిధిలో ఆధ్మాత్మిక ఝరి.. అదివో అల్లదివో ఇలపైన అల వైకుంఠపురి.. అంటూ సమతా కుంబ్ మార్మోగింది. నిత్యం జరిగే కైంకర్యాలతో పాటు విశేషోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వందే గురుపరాంపరాం..ఓం నమో నారాయణాయ.. శ్రీరామానుజాచార్య 108 దివ్యదేశాల నాలుగవ బ్రహ్మోత్సవాలకు వేళాయింది. నేటి నుంచే సమతా కుంభ్-2026 మహోత్సవాల ప్రారంభం. భగవద్రామానుజ సన్నిధిలో ఆధ్మాత్మిక ఝరి.. అదివో అల్లదివో ఇలపైన అల వైకుంఠపురి.. అంటూ సమతా కుంబ్ మార్మోగింది. ఆధ్యాత్మిక నగరం మహాద్భుత ఘట్టానికి వేదిక కానుంది. ముచ్చింతల్‌లోని శ్రీరామనగరంలో నేటి నుంచి సమతాకుంభ్ ప్రారంభం అవుతుంది. 108 దివ్యదేశాల నాలుగో వార్షిక బ్రహ్మోత్సవాలకు చిన్నజీయర్ స్వామి అంకురార్పణ చేయనున్నారు. కన్నులపండుగగా సాగే ఉత్సవాలను కన్నులారా వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అశేష సంఖ్యలో తరలిరానున్నారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో సమతాకుంభ్ 2026 శ్రీరామానుజాచార్య-108 దివ్యదేశాల నాలుగో వార్షిక తృతీయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఫిబ్రవరి 9 వరకు జరుగనున్నాయి. ఉత్సవారంభ స్నపనం, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలను స్వామివారు ప్రారంభించనున్నారు. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ విశేష కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే రోజూ సుప్రభాతం, అష్టాక్షరీ మంత్ర జపంతో పాటు విష్ణు సహస్రనామ పారాయణం చేయనున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ముచ్చింతల్ ఆధ్యాత్మిక శోభతో అలరారుతోంది. భగవద్రామానుజాచార్యుల జన్మ నక్షత్రం ఆరుద్ర! ఈ నక్షత్రం రోజునే ఉత్సవాలను ఆరంభించడం ఆనవాయితీ. రామానుజ సువర్ణమూర్తికి ఉత్సవారంభ స్నపనం,




### కనుల పండవగా శ్రీరామానుజాచార్య దివ్యదేశాల బ్రహ్మోత్సవాలు



సాయంత్రం ఆరుగంటలకు అంకురారోపణతో సమతా కుంభ్ నాలుగవ బ్రహ్మోత్సవాల మహారంభం మొదలు కానుంది. శ్రీరామనామ స్మరణతో సమతా కుంభ్ మార్మోగుతోంది. జనవరి 31 తేదీన ధ్వజారోహణం.. గరుడ ప్రసాద వితరణతో బ్రహోత్వవాలు ప్రారంభమవుతాయి. మొదటి రోజు ఉదయం అగ్ని ప్రతిష్ఠ , సూర్యప్రభ వాహన సేవ, సాయంత్రం శేషవాహన సేవ, 108 దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు నిర్వహించనున్నట్లు సమతా కుంభ్ నిర్వాహకులు తెలిపారు. ఇక ఫిబ్రవరి 01న దివ్యదేశమూర్తులకు తిరుమంజన సేవ, శ్రీరామ అష్టోత్తర శతనామార్చన జరుగుతుంది. సాయంత్రం చంద్రవాహన సేవ, దివ్యదేశాధీశులకు 18 సేవలు ఉంటాయి. ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం రామానుజ నూత్తందాది, సాయంత్రం హనుమద్వాహన సేవ ఉంటుంది. ఫిబ్రవరి 3వ తేదీ డోలోత్సవం, గజవాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 4న శాంతి కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగనుంది. ఫిబ్రవరి 5వ తేదీన వసంతోత్సవం, అశ్వవాహన సేవ నిర్వహిస్తారు. ఇక ఫిబ్రవరి 6వ తేదీన సామూహిక లక్ష్మీపూజ, గద్యత్రయ పారాయణము, గరుడ వాహన సేవ ఉంటుంది. ఫిబ్రవరి 7వ తేదీన ఆచార్య వరివస్య, తెప్పోత్సవం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8వ తేదీన రథోత్సవం కనుల పండువగా సాగనుంది. అదే రోజు సాయంత్రం చక్రస్నానం జరుగుతుంది. ఫిబ్రవరి 9వ తేదీన శ్రీపుష్పయాగం, సాయంత్రం మహాపూర్ణాహుతి కార్యక్రమంలో సమతాకుంభ్ సంబరం ముగియనుంది. భగవద్రామానుజ సమతా స్ఫూర్తిగా.. సంకల్ప సారధి సారథ్యాన .. సమత్ కుంభ నాలుగవ బ్రహ్మోత్సవాల వేళ సకల జనులకు ప్రేమపూర్వక శుభసందేశం అందించారు చినన జీయర్ స్వామిజీ. సమతా కుంభ్-2026 పది రోజుల వేడుకల్లో ప్రతి రోజూ పండగే. ప్రతినిత్యం.. సుప్రభాతం, అష్టాక్షరీ మంత్రజపం, విష్ణు సహస్రనామ పారాయణం, విశేష వాహన సేవలు నిర్వహిస్తారు. ఉత్సవాలకు విశేషంగా తరలివస్తున్నారు భక్తులు.. నిత్యం జరిగే కైంకర్యాలతో పాటు విశేషోత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ప్రతి ఘట్టం అద్భుతం.. ప్రతీ దృశ్యం అనిర్వచనీయం! శ్రీరామానుజాచార్య - 108 దివ్యదేశాల నాల్గవ బ్రహ్మోత్సవాలకు అందరూ ఆహ్వానితులే. సకల జనులకు ప్రేమపూర్వక శుభ స్వాగతం!!

### అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే

# తోటను సభకు రానివ్వకుండా చేసాం : ఎమ్మెల్యే వేగుళ్ళ

**పన్నుల వసుళ్లకు ప్రచార వాహనాలు అవసరమా? : కౌన్సిలర్ రవి - తాను ఎప్పుడూ వైయస్సార్ పార్టీనే.. : చైర్ పర్సన్ రాణి**

**విశ్వంవాయిస్ దినపత్రికలో మున్సిపాలిటీ జీప్‌పై వచ్చిన కథనం చర్చనీయాంశంగా కౌన్సిల్ సమావేశంలో మారింది.. - మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం**

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా అంచనాల కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. 22 అంశాల ఆమోదాలపై సభ ఆరంభమైంది. సభ ఆరంభంలోనే మూడోవ వార్డు టిడిపి కౌన్సిలర్ యరమాటి గంగరాజు మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో వైయస్సార్ పార్టీ కౌన్సిలర్లు వాకౌట్ చేశారు చైర్పర్సన్ రాణి, వైస్ చైర్మన్ నారయ్య బాబులు ఎందుకు వాక్ అవుట్ చేయలేదని వైయస్సార్ పార్టీకి రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. దీనిపై చైర్ పర్సన్ రాణి స్పందిస్తూ తాను పార్టీ మారే ఆలోచన లేదని తాను ఎప్పుడూ వైయస్సార్ పార్టీకి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. సభ అధ్యక్షురాలుగా ఉన్న తాను సభామర్యాదలకు కట్టుబడి ఉన్నాను కాబట్టి వాకౌట్ చేయలేదని మిగిలిన అంశాలు చర్చించే బాధ్యత తనపై ఉందని ఉన్నానని అంతమాత్రాన వైసీపీ పార్టీని వీడినట్టు కాదని తాను ఎప్పుడూ వైయస్సార్ పార్టీలోనే కొనసాగుతానని వివరణ ఇచ్చారు. మండపేట నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను కౌన్సిల్ కు రాకుండా అడ్డుకున్నారనే కారణంతోనే గత కౌన్సిల్ సమావేశంలో తాము వాకౌట్ చేశామని వైసిపి కౌన్సిలర్ మండపల్లి రవికుమార్ పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోట త్రిమూర్తులు సమావేశాలకు వస్తే ప్రశ్నిస్తారని భయం తోనే అడ్డుకున్నారని ఆరోపించారు. గతంలో ఎమ్మెల్సీ కౌన్సిల్ కు వచ్చేవారన్నారు. 18 నెలల తర్వాత ఆయనకు ఆహ్వానం పంపకుండా అవమానం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పందిస్తూ వాకౌట్ చేసే హక్కు అందరికీ ఉందన్నారు. కౌన్సిల్లో ఏదైనా అంశం పై వాకౌట్ చేసే హక్కు కౌన్సిలర్లకు ఉంటుందన్నారు. తిరిగి సమావేశంలో పాల్గొని మిగిలిన అంశాలపై చర్చించవచ్చున్నారు. గత సమావేశంలో అంతా ముగిసిపోయిన తర్వాత వాకౌట్ ఎందుకు చేశారో చెప్పాలని నిలదీశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు రాకుండా అభ్యంతరం పెట్టాలని వైసీపీకి చెందిన కౌన్సిలర్లే తనను కోరిన అంశాన్ని వెల్లడించారు. మండలాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలు చేయకుండా



ఎమ్మెల్సీ తోట అడ్డుపడుతున్నారని దీంతో మండల సమావేశాల్లో ఆయనను రాకుండా చేశామని స్పష్టం చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీలో అమలు చేశామని పేర్కొన్నారు. కౌన్సిల్లో పలు అంశాలపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రశ్నిస్తున్నారని అందుకే ఆయనను రాకుండా అడ్డుకున్నారని వైసీపీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కమిషనర్, ఇతర కౌన్సిలర్లను మాట్లాడనీయకుండా తోట ప్రవర్తించారని టిడిపి కౌన్సిలర్ గంగరాజు కాళ్ళకూరి స్వరాజ్య భవానిలు పేర్కొన్నారు. కౌన్సిలర్ మండపల్లి రవి కుమార్ మాట్లాడుతూ గతం లో పన్నుల వసూళ్లు ఎలా జరిగేవని, ప్రస్తుతం ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించారు. పన్నుల వసూళ్ళ,ప్రచారానికి 6 లక్షల వ్యయం ఎందుకని ప్రశ్నించారు. గతంలో డిమాండ్ నోటీస్ లు ఇచ్చి మోటార్ సైకిల్ పై మైక్ ప్రచారం చేసేవారని, కానీ ఇప్పుడు జీప్ వినియోగం తీసుకువచ్చి ఖర్చులు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. ఇదే విషయంపై కౌన్సిలర్ కాశీన కాశీ విశ్వనాథం స్పందిస్తూ గత ఏడాది, ఈ ఏడాది మైక్ ప్రచారానికి ఎంత ఖర్చు అయిందని ప్రశ్నించారు. దీనికి అధికారులు గత ఏడాది 40 వేలు, ఈ ఏడాది లక్షా ఐదు వేలు ఖర్చు అయినట్లు చెప్పారు. జీపు అద్దె నెలకు 35 వేల రూపాయలని కమీషనర్ టీవీ రంగారావు తెలిపారు. సచివాలయ సిబ్బందిని, మోటార్ సైకిల్ ను ఉపయోగించి ఖర్చు తగ్గించకుండా ఎందుకు ఇలా చేస్తున్నారని రవి కుమార్ ప్రశ్నించారు. దీనికి కమీషనర్ సమాధానమిస్తూ కొందరు సరైన అవగాహన లేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, మోటార్ సైకిల్ పై ప్రచారం చేసేందుకు దివంగత నేత చంద్రు శ్రీ వర ప్రకాష్ తో కలిసి తాము కొందరితో మాట్లాడగా రోజుకు 1800 రూపాయలు డిమాండ్ చేశారన్నారు. అంతకంటే తక్కువ మొత్తానికే జీప్ వస్తుండటంతో దానిని తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఏడాది కొత్తగా 43 లక్షలు మేర పన్నులు విధించడం జరిగిందన్నారు. ఇందుకు అవసరమైన సిబ్బంది జీప్ లోనే వెళ్ళి పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.ఆర్.ఎస్ లకు సైతం ఈ జీప్ లనే వినియోగించడం జరిగిందన్నారు. పన్నుల వసూళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా మండపేట మున్సిపాలిటీ టాప్ 20 లో ఉందన్నారు. పైగా కొన్ని కేంద్ర ప్రభుత్వ నిధుల మంజూరుకు పన్ను వసూళ్ల లింకు పెట్టడం జరిగిందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని మరి కొన్ని అవసరాలకు సైతం తక్కువ ఖర్చుతోనే జీపును వినియోగించడం జరిగిందని వివరించారు. గతం లో అందరికీ సక్రమంగా డిమాండ్ నోటీస్‌లు వెళ్ళాయనీ, ఇప్పుడు ఎందుకు వెళ్ళడం లేదని రవి కుమార్ పదే పదే ప్రశ్నించారు. అనంతరం 27వ వార్డ్ కౌన్సిలర్ నీలం దుర్గ మాట్లాడుతూ తమ వార్డులో ఎవరికి పన్నుల డిమాండ్ నోటీసులు ఇవ్వలేదని అందరూ తనని వచ్చి ప్రశ్నిస్తున్నారని అడిగారు.పట్టణంలోని ఏ వార్డులోనూ డిమాండ్ నోటీస్ లు ఇవ్వలేదని మిగిలిన కౌన్సిలర్ లు అందరు చెప్పడంతో తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని కమీషనర్ వివరించారు. కాగా ఒక దశలో రవి కుమార్ పై స్వల్ప ఆగ్రహాన్ని ప్రదర్శిస్తూ కమీషనర్ మాట్లాడటంతో కమీషనర్ పై ఎమ్మెల్యే వేగుళ్ళ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సహనంగా సమాధానం చెప్పాలని ఈ ధోరణి మంచిది కాదని సున్నితంగా హెచ్చరించారు.



### ఆటిజం చికిత్సలో

## స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు

### సుప్రీంకోర్టు



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆటిజం క్లినికల్ చికిత్సకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీని చికిత్సలో మూలకణ థెరపీని ఉపయోగించడం అనైతికమని, దీన్ని కొనసాగించడం ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఆమోదిత, వైద్య పర్యవేక్షణలో చేసే క్లినికల్ ట్రయల్స్ కోసం మాత్రమే ఈ థెరపీని అనుమతించాలని స్పష్టం చేసింది. స్టెమ్ సెల్స్ థెరపీతో ఆటిజం నయమవుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ ముంబయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ చికిత్స ప్రభావంతమైందని నిరూపించేందుకు తగిన శాస్త్రీయ ఆధారాలు లేవని అభిప్రాయపడింది. థెరపీల్లో ఉపయోగించే స్టెమ్ సెల్స్‌ను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లో 'డ్రగ్స్'గా పేర్కొన్నంత మాత్రాన చికిత్సలో దీన్ని ఉపయోగించలేమని పేర్కొంది. రోగులు, సంరక్షకులు చికిత్స ప్రయోజనాలు ఆశిస్తుంటారని.. ఇటువంటి నేపథ్యంలో దీన్ని ఉపయోగించడం అనైతికం, వైద్య నిబంధనల ఉల్లంఘనే అవుతుందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే ఈ తరహా చికిత్స తీసుకుంటున్న రోగులకు విషయానికొస్తే.. వాణిజ్య ప్రయత్నంగా వీటిని కొనసాగించలేమని స్పష్టం చేసింది. అయితే, వీరిని క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న కేంద్రాలకు తరలించేంత వరకు ఎయిమ్స్ అధికారులతో సంప్రదించి ఉత్తమ పరిష్కార మార్గాలు చూపాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖను ఆదేశించింది.

## జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం దేశం కోసం మహాత్ముడు చేసిన త్యాగాలు స్మరించుకుందాం సత్యం అహింస అనే ఆయుధాలతో స్వాతంత్రం సాధించిన బాపూజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సత్యం అహింసే గాంధీజీ అమర వారసత్వం

### గాంధీ 78వ వర్ధంతికి కలెక్టరేట్‌లో ఘన నివాళులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మ గాంధీజీ భారత స్వాతంత్ర్య సమరంలో సత్యం, అహింస వంటి ఆయుధాలతో ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారని కలెక్టరేట్ పరిపాలనాధికారి కె.కాశీ విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, గాంధీ వర్ధంతిని అమరవీరుల దినంగా జరుపుకుంటూ, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వీరులందరినీ స్మరించుకోవడం గర్వకారణమన్నారు. గాంధీజీ అహింసా మార్గం, సత్య సంకల్పం నేటికీ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామీణ స్వరాజ్యం, స్వదేశీ, సమానత్వం వంటి గాంధీయ ఆశయాలను ఆచరణలో పెట్టుకుంటూ కోనసీమ జిల్లా ప్రజలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. అహింస, సత్యం, త్యాగం వంటి విలువలను జీవితాంతం ఆచరించిన మహాత్మా గాంధీ భారతదేశానికి మాత్రమే కాక ప్రపంచానికే శాంతి సందేశాన్ని అందించారని అన్నారు. ఆయన చూపిన శాంతి మార్గం నేటికీ సమాజాన్ని ప్రేరేపిస్తోందని పేర్కొన్నారు. గాంధీజీ కన్న కలల భారతాన్ని నిర్మించేందుకు ఆయన సిద్ధాంతాలను మన జీవితాల్లో అమలు చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. 'హే రామ్' అంటూ ప్రాణాలు విడిచిన ఆ మహానీయుడి జీవితం అహింస, సత్యాగ్రహం, స్వదేశీ, సర్వోదయ సూత్రాలతో నిండి ఉందని తెలిపారు. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశ నిర్మాణానికి గాంధీజీ ఆలోచనలు ఇప్పటికీ మూలస్తంభంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి. రమేష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. హరి శేషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండె చప్పుడే పాలన

### ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ఆనందరావు ప్రజల సమస్యలకు తక్షణ స్పందన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లే దృఢ సంకల్పంతో అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరోసారి ప్రజల మనసులు గెలుచుకున్నారు. అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమం ప్రజల నుంచి విశేష స్పందనను పొందింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే గారు స్వయంగా 78 అర్జీలను స్వీకరించి, ప్రతి సమస్యను ఓర్పుగా విని, పరిష్కార దిశగా వెంటనే అడుగులు వేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, డ్రైనేజీ సమస్యలు, ఆరోగ్యానికి సంబంధించిన అత్యవసర అంశాలు ప్రధానంగా ప్రజల విన్నపాల్లో చోటు చేసుకున్నాయి. ప్రజల వినతులపై స్పందించిన ఎమ్మెల్యే ఆనందరావు సంబంధిత శాఖల అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి, నిబంధనల మేరకు ఆలస్యం లేకుండా సమస్యలను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మాటలకే పరిమితం కాకుండా, చర్యలతో పాలన చూపిస్తున్న నాయకుడిగా ఆయన మరోసారి నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన చేరాలన్నదే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజా దర్బార్ ద్వారా సామాన్యుడి గొంతును నేరుగా వినగలుగుతున్నాం. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారు. అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అమలాపురం నియోజకవర్గాన్ని సమస్యల రహితంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గొల్లవిల్లిలో జాతీయ స్థాయి క్రీడా పండుగ

### వాలీబాల్ పోటీల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి గ్రామం జాతీయ స్థాయి క్రీడా వేడుకలకు వేదిక కానుంది. ఈ సందర్భంగా గొల్లవిల్లిలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల ఆహ్వాన పత్రికను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. అరిగెల శ్రీ రంగయ్య మెమోరియల్ పేరిట నిర్వహించనున్న ఈ ఇండియా మెన్ అండ్ ఉమెన్ డే అండ్ నైట్ వాలీబాల్ టోర్నమెంట్ ఫిబ్రవరి 15 నుంచి 19 వరకు ఐదు రోజుల పాటు జరగనుంది. గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం ఈ ప్రతిష్టాత్మక పోటీలకు వేదికగా నిలవనుంది. ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన పురుషుల, మహిళల జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించనున్నాయి. పగలు రాత్రి విధానంలో జరగనున్న ఈ పోటీలు క్రీడాభిమానులకు కనుల విందుగా, యువతకు ప్రేరణగా నిలవనున్నాయి. పోస్టర్ విడుదల అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించడం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. జాతీయ స్థాయి క్రీడాకారులు గొల్లవిల్లి వంటి గ్రామంలో తలపడటం నియోజకవర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, సహనం, జట్టు భావన వంటి విలువలను యువతలో నాటుతాయని అన్నారు. ఇలాంటి ప్రతిష్టాత్మక క్రీడా పోటీలను నిర్వహిస్తున్న అరిగెల కుటుంబ సభ్యులు, నిర్వాహక కమిటీ సభ్యులు అభినందనీయులని పేర్కొంటూ, ఈ టోర్నమెంట్ విజయవంతానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే ఆనందరావు భరోసా ఇచ్చారు. ఈ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలతో గొల్లవిల్లి గ్రామం రాష్ట్రం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా క్రీడా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు సాధించనుందని క్రీడాభిమానులు అభిప్రాయపడుతున్నారు.

### మహాపాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు

## వైకాపా నేతల విషప్రచారం : మంత్రి సుభాష్

అమరావతి: తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో వైకాపా చేస్తోన్న తప్పుడు ప్రచారాలపై మంత్రి వాసంశెట్టి సుభాష్ మండిపడ్డారు. సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్‌చీట్‌ను.. సిట్ ఇచ్చినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు. సిట్ పూర్తిస్థాయి నివేదిక వస్తే.. ఆ పార్టీ నేతలకు గుండెపోటులు వస్తాయన్నారు. "మహా పాపాన్ని కప్పిపుచ్చుకునేందుకు వైకాపా నేతలు విష ప్రచారం చేస్తున్నారు. తిరుమలపై జగన్, ఆయన బ్యాచ్ ఎందుకు కక్ష కట్టిందో చెప్పాలి. వైఎస్ కూడా ఐదు కొండలంటూ గతంలో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. జగన్ డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటం, గుడికి వెళ్లకుండా సెట్టింగ్‌లు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారు. కరుణాకర్‌రెడ్డి మనుషులు ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి దొరికిపోయారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధరణ అయినా సంబరాలా? ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిది" అని మంత్రి హితవు పలికారు.

## ఆర్మీ జవాను భార్యపై దాడి

### స్పృహ తప్పేలా కొట్టిన ఇద్దరు వ్యక్తులు

### న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్న జవాన్ భార్య

**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**



అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాలెం రెండో వార్డులో నివసిస్తున్న జనిపెల్లి సంధ్యా రాణి అనే మహిళపై దారుణమైన దాడి జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన విషయమై తనపై కక్షపూరితంగా దాడి చేసి, చంపే ప్రయత్నం చేశారని బాధితురాలు ఆరోపిస్తున్నారు. తమ వీధిలో సిమెంట్ రోడ్డు వేయనున్న నేపథ్యంలో, రోడ్డుకు ఆనుకుని ఉన్న మట్టి, ప్రహారీని తొలగించాలంటూ కొందరు వచ్చి ఒత్తిడి చేశారని సంధ్యా రాణి తెలిపారు. అయితే ఈ విషయమై తాను ఇప్పటికే కాంట్రాక్టర్‌తో మాట్లాడగా, రోడ్డుకు 10 అడుగుల మేర వేసే విధంగా ఉండటంతో మట్టి తీయాల్సిన అవసరం లేదని చెప్పారని స్పష్టం చేశారు. అయితే ఈ విషయంలో మాటల దాటి, కక్షపూరితంగా తనపై దాడికి దిగారని ఆమె వాపోయారు. దాకే సత్తిబాబు, కాశి రామచంద్ర రావు అనే ఇద్దరు వ్యక్తులు తనను ఇంట్లో నుంచి లాక్కొచ్చి రోడ్డుపై పడేసి, జుట్టు పట్టుకుని, బట్టలు చింపేసి, విచక్షణారహితంగా కొట్టారని ఆరోపించారు.మహిళననే కనీస గౌరవం కూడా లేకుండా, వేయరాని చోట్ల చేతులు వేసి దారుణంగా ప్రవర్తించారని తెలిపారు. దాడి సమయంలో తాను వీడియో తీస్తుండగా, వీడియో తీస్తావా నీ సంగతి చూస్తాం అంటూ మరింత తీవ్రంగా కొట్టారని, చివరకు స్పృహ కోల్పోయి పడిపోయిన తనను స్థానికులు ఆంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారని చెప్పారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఎస్ఐ గారు తన వద్దకు వచ్చి వివరాలు అడగలేదని, పైగా తానే వారిని కొట్టినట్టుగా తనపై తప్పుడు కేసు నమోదు చేయడం తీవ్ర అన్యాయమని వాపోయారు. తనకు జరిగిన దారుణంపై విచారణ చేయకుండా, దాడి చేసిన వారి తరఫున పోలీసులు మాట్లాడినట్టు భావన కలిగిందని సంధ్యా రాణి ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎక్కడా రోడ్డుకు అడ్డంగా మట్టి వేయలేదని, ఒకవేళ అలాంటిదేమైనా ఉంటే మున్సిపాలిటీ అధికారులు నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని, కానీ ఎలాంటి నోటీసు లేకుండా దౌర్జన్యంగా దాడి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తన భర్త దేశ సరిహద్దుల్లో జవానుగా విధులు నిర్వహిస్తున్నాడని, ఇద్దరు చిన్న పిల్లలతో ఇంట్లో ఒంటరిగా ఉంటున్న సమయంలో ఈ దాడి జరిగిందని ఆమె కన్నీటితో తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని, పోలీసు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. ఒక జవాన్ భార్యకే ఇలాంటి పరిస్థితి వస్తే, సామాన్య మహిళల పరిస్థితి ఏమిటి? మహిళల రక్షణపై ప్రభుత్వాలు, అధికారులు నిజంగా ఆలోచిస్తున్నారా? అంటూ సంధ్యా రాణి ప్రశ్నించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని పోలీసు అధికారులను ఆమె వేడుకుంటున్నారు.

## అంబేద్కర్ చిత్రపటం లేకుండా గణతంత్ర వేడుకలా?

### పేరూరు జడ్పీ హై స్కూల్‌లో కుల వివక్ష ఆరోపణలతో తల్లిదండ్రుల నిరసన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా నిర్వహించడంపై తీవ్ర వివాదం చెలరేగింది. ఈ ఘటనను నిరసిస్తూ మాల మహానాడు నాయకుడు జల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాఠశాల ఎదుట ఆందోళనకు దిగారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ చిత్రపటాన్ని కావాలనే పక్కన పెట్టారని ఆరోపించిన నిరసనకారులు, ఇది కేవలం నిర్లక్ష్యం కాదని, పాఠశాలలో కుల వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఫోటో లేకుండా గణతంత్ర వేడుకలు నిర్వహించడం రాజ్యాంగ విలువలకు అవమానమని నినాదాలు చేస్తూ, బాధ్యులైన హెచ్‌ఎంను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తీవ్రత పెరగడంతో సంఘటన స్థలానికి అమలాపురం పట్టణ సీఐ వీరబాబు, ఎస్సై కిషోర్ బాబు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇరు పక్షాలతో చర్చలు జరిపిన పోలీసులు, వివాదం మరింత ఉద్రిక్తతకు దారితీయకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకుడు జల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ,రాజ్యాంగం విలువలు తెలియకుండా ఎలా ఉద్యోగాలు చేస్తున్నారు? గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్ చిత్రపటం పెట్టకుండా వేడుకలు జరపడం తీవ్ర నేరం. ఇది యాదృచ్ఛికం కాదు, కావాలనే చేసిన చర్య అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకుంటామని హెచ్‌ఎం పోలీసుల సమక్షంలో హామీ ఇవ్వడంతో, చర్చల అనంతరం నిరసన సద్దుమణిగింది. ఈ నిరసన కార్యక్రమంలో గోసంగి సత్యనారాయణమూర్తి, రొక్కాల నాగేశ్వరావు, నాతి శ్రీనివాసరావు, దేవరపల్లి వీరేష్ కుమార్, ముత్తాబత్తుల వీరవెంకట సత్యనారాయణ, ముత్తాబత్తుల ఆనందరావు, జల్లి శేఖర్, మెరమళ్ళ శివ, ముత్తాబత్తుల కనకరాజు, నాగబత్తుల బాలాజీ, ముత్తాబత్తుల రమేష్, తాడి రాజేంద్ర, పులిదిండి ఏడుకొండలు, ముత్తాబత్తుల శ్రీను, ముత్తాబత్తుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై...

విశ్వంవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
శనివారం, 31 జనవరి 2026
www.viswamvoice.com





# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ : మంత్రి సుభాష్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించగా, ఆయన ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా



సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేస్తూ, కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు ఎక్కడ పెండింగ్‌లో ఉండకూడదని అన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సుపరిపాలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ జర్నలిజానికి ప్రతీకగా
# విశ్వం వాయిస్ దినపత్రిక
## ఎంపీ హరీష్ బాలయోగి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజల గొంతుకగా, సమాజ సమస్యలపై నిరంతరం పోరాడుతూ ముందుకు సాగుతున్న విశ్వం వాయిస్ దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అమలాపురంలో స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడగా, విశ్వం వాయిస్ దినపత్రిక జిల్లా ప్రతినిధి వెంకటేష్ ప్రత్యేక చొరవతో ఎంపీ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ, ప్రజలకు నిష్పక్షపాతమైన సమాచారం అందించడంలో మీడియా



కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో విశ్వం వాయిస్ వంటి దినపత్రికలు కీలకంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం విశ్వం వాయిస్ చైర్మన్ ఖండవిల్లి సునీల్ కుమార్ జిల్లా ప్రతినిధి వెంకటేష్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో దినపత్రిక ప్రతిష్టను పెంచుతూ, ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటూ ముందుకు సాగుతున్న వెంకటేష్ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా, నిజాయితీతో వార్తలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్న విశ్వం వాయిస్ దినపత్రిక రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా ప్రజల్లోకి చేరాలని, మీడియా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు వర్రే శేషు పలువురు ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, అభిమానులు పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు.

# పుష్కర ఘాట్ల అభివృద్ధికి పనులు మొదలుపెట్టాలి : ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** గోదావరి పుష్కరాలకు భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి నియోజకవర్గంలో ముఖ్యమైన ఆలయాల్లో పనులకు ప్రణాళికలు రూపొందించాలి 2027 గోదావరి పుష్కరాలకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెంలో హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాస్, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖమైన దేవాలయాలు ఉన్న నియోజవర్గం కొత్తపేట అని కోనసీమ తిరుమల వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు మొదలైన ఆలయాలు ఇక్కడ ఉండటంతో కోట్లాదిగా భక్తులు తరలి రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. దేవాదాయ శాఖ నిధులతో దేవాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మించాల్సిన ఘాట్లను గుర్తించి త్వరగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. సిజిఎఫ్ ఫండ్స్, శ్రీవాణి ట్రస్ట్ ఫండ్స్ ద్వారా నిధులు సేకరించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

### మహోత్ముని మహాశయాలు మార్గదర్శకంగా
# మహాత్ముని ఆశయాలే కాంగ్రెస్‌కు మార్గదర్శకం
## గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా అమలాపురంలో ఘన నివాళులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి బాబి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి అహింస, సత్యం, సేవ అనే మార్గాలను చూపిన మహాత్మా గాంధీ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించడమే కాకుండా, గ్రామీణ కూలీలకు నిజమైన న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని తెలిపారు.ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పొత్తుల రాజకీయాలతో ఉగిసలాడుతోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కిందపడటం ఖాయమని బాబి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు ముషిని రామకృష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల ప్రసాద్, జోగి అర్జున్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు పేరి శర్మ, రూరల్ మండల అధ్యక్షుడు ఏలేశ్వరపు రాధాకృష్ణ పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి వస్కా బాబు, మహిళా నాయకురాలు మహబూబ్ షకీలా, బి.ఏ.జె డబ్ల్యూ రెడ్డి బాబు, రాయుడు వెంకటరమణ, వై.చంటి, బొడ్డు రామకృష్ణ, సుగ్గు ప్రసాద్, కడలి ప్రసాద్ తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మహాత్మునికి నివాళులర్పించారు.

### బీసీలు అంటే మాజీ ముఖ్యమంత్రికి
# అంత చులకన భావమా
## మండల బీసీ నాయకులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒక మంత్రిని వాడు వీడు అని సంబోధించవచ్చా రాజకీయ నైతిక తలను మరిచి అహంకారంతో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన విమర్శలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. రాష్ట్ర మంత్రిపై అమర్యాదగా విమర్శలు చేయటంపై బీసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాజకీయంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజం.ఒక వ్యక్తిని విమర్శించేటప్పుడు గౌరవతనం ఉండాలి. గౌరవంగా సంబోధిస్తూ మాట్లాడాలి. విమర్శలో కూడా హుందాతనం కనిపించాలి. చులకన భావంతో మాట్లాడకూడదు అని ఒక మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియకపోవటం రాష్ట్రంలో ఇటువంటి నాయకులు ఉండటం ఈ రాష్ట్ర దౌర్భాగ్యంగా భావించాలి. అహంకారతనం ప్రదర్శించటం బూతులు మాట్లాడటం గత ప్రభుత్వంలో చూశాము. ప్రజలు వీరికి గట్టి సమాధానమే చెప్పారు. రాష్ట్రంలో ఏ పార్టీకి ఎన్నడూ లేనివిధంగా 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. అయినా వీరి అహంకారం తగ్గలేదు. ఒక రాష్ట్ర మంత్రిని పట్టుకొని వీడు అని మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం అహంకారతనానికి నిదర్శనం.ఆ మంత్రి బీసీ కాబట్టే మీరు అంత చులకనగా మాట్లాడారని బీసీ నాయకులు ప్రశ్నిస్తున్నారు ఇంతకీ విషయం ఏమిటంటే... కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సంక్రాంతి సంబరాలలో డాన్స్ చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విమర్శలు చేశారు. అదేదో చేయకూడని పని చేశారన్నట్టుగా విమర్శలు గుప్పించారు. గతంలో అంబటి రాంబాబు, రోజాలు డాన్సులు చేయలేదా మంత్రులు బూతుల మాట్లాడుతున్నప్పుడు అది చూసి మీరు ముసి ముసి నవ్వులు నవ్వుకోలేదా !! డ్యాన్సులు చేయకూడదని బూతులు మాట్లాడకూడదని మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంత్రులకు ఎందుకు చెప్పలేకపోయారు. వారు ఉన్నత కులానికి చెందిన వారు కాబట్టి ఆరోజు మీకు నచ్చింది. బీసీ మంత్రి చేస్తే మీరు విమర్శలు చేస్తున్నారు. డాన్స్ చేయటం అదేమీ తప్పు కాదే!! ఆనందం వచ్చినప్పుడు ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా స్పందిస్తారు. ఉత్సాహం కలిగిన యువత డాన్స్ చేస్తారు. ప్రజలను సంతోష పరిచేందుకే డాన్స్ చేశానని నేను కూడా మీలో ఒక్కడినే అంటూ డాన్స్ చేసిన ఆ క్షణంలోనే చాలా స్పష్టంగా మంత్రి సుభాష్ వేదిక మీద చెప్పారు. అక్కడ ఉన్న ప్రజలు సంతోషించారు. ఆనందపడ్డారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు కొంతమందికి రుచించడం లేదు. ముఖ్యంగా ప్రతిపక్ష వైసిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదో విధంగా ట్రోల్ చేయాలని చూస్తున్నారు. గతంలో నారా లోకేష్ పై వైసీపీ నాయకులు రకరకాలుగా ట్రోల్ చేశారు. ఆయన శరీర ఆకృతిపై దిగజారుడు విమర్శలు చేశారు. ఆయన ఆయన శరీరాకృతిని మార్చుకుని ఆయన పనితనంతో నారా లోకేష్ గట్టి సమాధానం చెప్పారు. విమర్శకుల నోర్లు మూయించారు. ప్రజలు మనస్సు గెలుచుకున్న వ్యక్తులపై విమర్శలు చేస్తే అవి వారికే తిరిగి తగులుతాయి అన్న విషయాన్ని గతంలో పరిస్థితులు రుజువు చేశాయి.అహంకారాన్ని విడిచిపెట్టి ప్రజల మనసు ఎలా గెలుచుకోవాలో తెలుసుకోవాల్సిందిగా బీసీ నాయకులు రెడ్డి తాతాజీ గుబ్బల మూర్తి దంగేటి చంటి గుబ్బల సత్యనారాయణ వనము సత్యనారాయణ కముజు గోపి చొడే రమేష్, చొడే వెంకటేశ్వరరావులు సూచించారు.

### మహాత్ముని ఆశయాలు
# నేటి తరానికి ఆదర్శం
**- దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ**
**- వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అహింస, సత్యం, త్యాగం అనే ఆయుధాలతో ప్రపంచానికే దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధించిన విలువలను నేటి యువత ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో గాంధీజీ సిద్ధాంతాలు మరింత ప్రాసంగికమని, సామాజిక సమానత్వం, శాంతి, నైతిక విలువల స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహాత్మునికి అంజలి ఘటించారు.

# బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలకు అంతరాయం




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం నుండి వాడపాలెం వరకు ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు మరియు ఎలక్ట్రికల్ పోల్స్ మార్పు కారణంగా, బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలకు అంతరాయం కలిగింది. విద్యుత్ శాఖ అధికారుల సమాచారం ప్రకారం, ఈ పనులు పూర్తి కావడానికి మరో 2 రోజుల సమయం పట్టవచ్చు. కావున కస్టమర్లు అందరూ ఈ విషయాన్ని గమనించి, మాకు సహకరించవలసిందిగా కోరుతున్నాము. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి, ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరిస్తాము. అసౌకర్యానికి క్షమించవలసిందిగా కోరుతున్నాము అని బిఎస్ఎన్ఎల్ ఫైబర్ డిపార్ట్‌మెంట్ దాసరి సతీష్ తెలియజేశారు.


# ప్రజా దర్బార్‌తో ప్రజలకు చేరువగా ప్రభుత్వం : ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే కార్యక్రమమే ప్రజా దర్బార్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. ప్రజలు




నేరుగా తనను కలుసుకుని తమ సమస్యలను తెలియజేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 45 వినతులు అందాయి. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన అర్జీలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

### పేద విద్యార్థుల భవిష్యత్తుకు
# బాటలు వేస్తున్న జిఎంకే చారిటబుల్ ట్రస్ట్
## 2025-26 విద్యా సంవత్సరానికి రూ.6.65 లక్షల ఆర్థిక చేయూత




GMK చారిటబుల్ ట్రస్ట్ వారు

2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు అందజేసిన ప్రోత్సాహక వివరాలు

| | |
|---|---|
| 1. G.స్మృతుల (Btech) | - 1,20,000/- |
| 2. M.నరేష్ (ఇంటర్) | - 85,000/- |
| 3. G.శ్రీలక్ష్మి (MBA) | - 85,000/- |
| 4. G.సుప్రియ (Degree) | - 80,000/- |
| 5. V.అశ్విని (ఇంటర్) | - 75,000/- |
| 6. Y.హార్విక (MBA) | - 50,000/- |
| 7. P.పూజిత (MBA) | - 40,000/- |
| 8. K.హారిక (MBBS) | - 25,000/- |
| 9. S.నవ్య (డిగ్రీ) | - 20,000/- |
| 10. S.ప్రియాంక (Btech) | - 20,000/- |
| 11. G.సతీష్ (5th Class) | - 20,000/- |
| 12. P.హర్షవర్ధన్ (ఇంటర్) | - 20,000/- |
| 13. R.నాగలక్ష్మి (ఇంటర్) | - 10,000/- |
| 14. M.కీర్తికావేరి (డిగ్రీ) | - 15,000/- |

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యే ఆయుధం... పేదరికం అనే గోడలను కూల్చే శక్తి విద్యకే ఉందని మరోసారి నిరూపించింది జిఎంకే చారిటబుల్ ట్రస్ట్. ఉభయ తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ ట్రస్ట్, 2025--26 విద్యా సంవత్సరానికి గాను పేద విద్యార్థుల చదువుకు గట్టి అండగా నిలిచింది. జిఎంకే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత గుత్తుల మీరా కుమార్ పేద విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా రూ.6,65,000 విలువైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయం 5వ తరగతి నుండి ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంబిబిఎస్ వరకు వివిధ కోర్సుల్లో చదువుతున్న 14 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అందించడం విశేషం. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత గుత్తుల మీరా కుమార్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువు ఆగకూడదు. చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి అని ఆకాంక్షించారు. సేవా భావంతో నిరంతరం పేద ప్రజలకు, విద్యార్థులకు ఆర్థిక చేయూత అందిస్తున్న జిఎంకే చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మీరా కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేద విద్యార్థుల కలలకు రెక్కలు ఇస్తూ, విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని నిరూపిస్తున్న జిఎంకే చారిటబుల్ ట్రస్ట్... సేవా రంగంలో మరోసారి ఆదర్శంగా నిలిచింది.

# గ్రూప్-2 ఫలితాల్లో ఏపిపి యాస్‌సిలో ఉద్యోగానికి ఎంపికైన కొత్తపేట యువకుడు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో కొత్తపేట రెడ్డప్పవారి పేటకు చెందిన పోతుల అంబేద్కర్ మొదటి ప్రయత్నం లోనే ఏపిపియాస్‌సిలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికయ్యాడు. ఈ యువకుడు 10వ తరగతి వరకు రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థలో చదివి, ఇంటర్మీడియట్ కాకినాడలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో యంపిసి పూర్తి చేశాడు. తర్వాత, 2023లో భీమవరంలోని యాస్ ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేశాడు. తలిదండ్రులు ఇద్దరు కుమారుడిని ప్రభుత్వ ఉద్యోగి గా చూడాలని కోరిక ఉండేది. తల్లి తండ్రుల కోరిక మేరకు 2023 వ సంవత్సరం నుండి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ గ్రూప్ 2 లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. చిన్న వయసులోనే గ్రూప్-2 ఆఫీసర్‌గా సెలెక్ట్ కావడంతో పలువుర్లు అంబేద్కర్‌ను అభినందిస్తున్నారు. తల్లి తండ్రులు మధుకర్, ఉదయశ్రీ కష్టం తోనే ఈ ఉద్యోగం సాధించానని రానున్న రోజులో మరొక మంచి ఉద్యోగం సాధిస్తానని అంబేద్కర్ తెలిపారు.ఈ పోటీ పరీక్షల ప్రిపరేషన్ లో తల్లితండ్రుల సహకారంతో పాటు, స్నేహితులు, బంధువులు కూడా ప్రోత్సహించేవారని అంబేద్కర్ తెలిపారు.

### నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షల్లో
# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నాలెడ్జ్ అసెస్‌మెంట్ పరీక్షల్లో రావులపాలెం శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో 9 మంది విద్యార్థులు వెయ్యి రూపాయల నగదు బహుమతితో పాటు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించగా, మరో 40 మంది మెడల్స్‌తో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, 50 మంది మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ అన్నారు. చిన్న వయస్సు నుంచే పోటీతత్వ భావనను పెంపొందించేలా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం ఎం.వి. సురేష్, ఆర్.ఐ. నరేష్, ప్రధానోపాధ్యాయులు జగదీష్, సీఈ ఇన్‌ఛార్జ్ వై.ఎస్.ఎన్.మూర్తి, అకాడమిక్ డీన్ జి.నాగేంద్ర, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ కుమారి, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జ్ రాజేశ్వరి, ఒలింపియాడ్ ఇన్‌ఛార్జ్ వై.వి. రమణ విద్యార్థులను అభినందించారు.

# జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమం



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ, వర్ధంతి కార్యక్రమం అంబాజీపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణములో మహాత్మా గాంధీ విగ్రహానికి శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ అధ్యక్షతన,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమమునకు ఏపీసీసీ కార్యవర్గ సభ్యులు మాచవరపు శివన్నారాయణ పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ పట్ల భారతదేశంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న ఎన్డీఏ గవర్నమెంట్ చేస్తున్న తప్పిదములను తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమిటప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్ సిపి పార్టీ వారు కేంద్ర ప్రభుత్వానికి మోడీకి తొత్తులుగా వ్యవహరిస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును తొలగించిన సందర్భముగా ఏ విధముగాను స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏపీసిసి సభ్యులు ములపర్తి మోహన రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, ఆదుర్తి నారాయణ మూర్తి, నాళం వెంకన్న బాబు పాల్గొన్నారు.

# విద్యా బాల మందిర్‌లో గాంధీజీ వర్ధంతి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో మహాత్మాగాంధీ డెబ్బది ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆమె మాట్లాడుతూ గాంధీజీ పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ. భారతదేశ స్వాతంత్ర్య కోసం గాంధీజీ అహింసా మార్గాన్ని అనుసరించారు. సహాయనిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఉద్యమాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించారు ఆయన 1948 జనవరి 30 తేదీన హత్యగావింపబడ్డారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్ని నివాళులర్పించారు.

# కోరమాండల్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి లోకేష్

కాకినాడ యాంల, పశ్వం వాయిస న్యూస : కోరమాండల్ ఆసుపత్రి నూతన భవనాన్ని విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ముందుగా ఆసుపత్రి ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం 60 పడకల ఇంటిగ్రేటెడ్ కోరమాండల్ హాస్పటల్ నూతన భవనాన్ని మంత్రి లోకేష్ ప్రారంభించారు. కార్పోరేట్ సామాజిక బాధ్యత కింద కోరమాండల్ సంస్థ గత కొన్నేళ్లుగా అవుట్ పేషంట్ హాస్పిటల్ ను నిర్వహిస్తోంది. మొదటి దశలో ఆసుపత్రి అభివృద్ధికి రూ.8 కోట్లు వెచ్చించారు. రెండో దశలో ప్రస్తుతం రూ.32 కోట్లు వెచ్చించి ఇన్ పేషంట్ సదుపాయాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఎమ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎం.ఏ అలగప్పన్, ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శంకం సుబ్రహ్మణ్యన్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అరుణ్ అలగప్పన్,



కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ వి.నారాయణన్ తో పాటు ఎంపీ సానా సతీష్, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు,పంతం వెంకటేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి నారా లోకేష్‌కు

# ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే పంతం



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు రాష్ట్ర విద్య, ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో హలో లోకేష్ కార్యక్రమంలో పాల్గొనడానికి జెఎన్టియు కాలేజీకి విచ్చేసిన సందర్భంగా సర్పవరం జంక్షన్ లో ఆయనకు ఎమ్మెల్యే నానాజీ భారీ స్థాయిలో జనసేనులు, జనసేన వీర మహిళలతో ఘన స్వాగతం పలికారు... ఈ ఘన స్వాగతంలో కాకినాడ రూరల్ నాయకులు పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధిగ్రస్తులపై

# సామాజిక వివక్షను తొలగించాలి

**శంఖవరం వైద్యులు శ్రీరాంరాజీవ్ కుమార్ పిలుపు - మల్టీ డ్రగ్ థెరపీతో కుష్టువ్యాధి పూర్తిగా నయం**
**రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్టులో గాంధీజీ వర్ధంతి**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మల్టీ డ్రగ్ థెరపీతో కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు శెట్టిబత్తుల శ్రీరాం రాజీవ్‌కుమార్ తెలిపారు. మైకోబాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి చర్మం, నరాలు మరియు కళ్ళను ప్రభావితం చేస్తుందని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మ పేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్, ఆర్.ఆర్.ఆస్పత్రి సముదాయాల ఆవరణలో జనవరి 30 భారత జాతి పిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రపంచ కుష్టు వ్యాధి నివారణ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్ర పటానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో ముఖ్య వక్తగా శ్రీరాం రాజీవ్ కుమార్ మాట్లాడారు. కుష్టు అంటువ్యాధి అయినప్పటికీ ముందే గుర్తించి చికిత్సను ప్రారంభించిన వెంటనే వ్యాప్తి చెందదని, కుష్టు వ్యాధి నివారణకు సక్రమమైన రీతిలో క్రమం తప్పకుండా మందులను వాడుతూ ఉంటే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించడం, వ్యాధి పీడితులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, బాధితులను సమాజంలో భాగస్వాములను చేయడం ప్రభుత్వం, సమాజం ఉమ్మడి బాధ్యత, లక్ష్యమని ఆయన తెలిపారు. కుష్టు వ్యాధిగ్రస్తులపై సామాజిక వివక్షను తొలగించాలని శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు శెట్టిబత్తుల శ్రీరాం రాజీవ్ కుమార్ పిలుపును ఇచ్చారు. అనంతరం కుష్టు వ్యాధిగ్రస్తులకు ఎం.సి.ఆర్. చెప్పులు, పండ్లు, స్వీట్స్, బెడ్ షీట్స్‌ను రూరల్ ఇండియా సెల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఛైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా రూరల్ ఇండియా సెల్ డెవలప్మెంట్ ట్రస్ట్ మేనేజర్ ఆర్.కేశవరావు, సభ్యులు పాలస్ రవీందర్, రిఫరల్ స్కూల్ ఇంచార్జ రేణుక, మెడికల్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్.రాజ్‌కుమార్ పి.ఎం.ఓ. ఎన్.ప్రసాద్, ఆహూతులుగా కుష్టు వ్యాధి నుంచి విముక్తి పొందిన, ఆర్.సి.ఎస్. శస్త్ర చికిత్సలను చేయించున్న 50 మంది రోగులు, ఆర్.ఆర్. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# లెప్రసీ ముక్త్ భారత్ లక్ష్యంగా సేవలందించాలి

**ఇంచార్జ్ డిఎంహెచ్ఓ చలమయ్య - జీసస్ సాల్వేషన్, సోషల్ వర్క్ మినిస్ట్రీస్ నిర్వహణ**
**375 మంది లెప్రసీ బాధితులకు వైద్య పరీక్షలు, నిత్యావసరాలు పంపిణీ**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో కుష్టువ్యాధి నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ చలమయ్య అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జీసస్ సాల్వేషన్, సోషల్ వర్క్ మినిస్ట్రీస్ కాకినాడ విముక్తి కాలనీలో యాంటీ లెప్రసీ డేను శుక్రవారం నిర్వహించింది. సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ హానోక్ పుత్ర, కార్యదర్శి ఎలిజబెత్ పుత్ర పర్యవేక్షణ చేసారు. ముఖ్య అతిధిగా జిల్లా లెప్రసీ అధికారి, ఇంచార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ చలమయ్య, అతిధిలుగా డాక్టర్ భరత్, సంస్థ వైస్ ప్రెసిడెంట్ జాకబ్ పుత్ర, డాక్టర్ గ్లోరి శాంత, డాక్టర్ క్వీన్ గ్లోరీ, ఫిజియో తెరఫీస్ట్ ఎల్వి శ్రీనివాస్, డిపిఎంఓ జి అప్పలరాజు, పిఎంఓ ఎస్.లక్ష్మణరావు జిల్లా స్వచ్ఛంద సంస్థల కన్వీనర్ కోన కృష్ణమూర్తిలు హాజరయ్యారు. ముందుగా జాతిపిత గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఉచిత వైద్య పరీక్షలు చేసారు. నెలవారి కిట్స్ (బియ్యం, నూనె, పప్పులు)అందజేశారు. రోగులకు డ్రెస్సింగ్ మీటిరియల్ ఇచ్చారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం, కాకినాడ, రామచంద్రపురం, కాలేరు, పెద బ్రహ్మదేవం, బొమ్మూరు, రాయుడు పాకలు, కోలమూరు వంటి ప్రాంతాలలోని లెప్రసీ కాలనీలోని 375 మంది బాదితులకు సాయం అందించారు. వ్యాధి నివారణ చర్యలను వివరించారు. సమాజంలో వ్యవహరించాల్సిన విధానాలను వారు చెప్పారు.




# వలసపాకల రోడ్డును హరిత మార్గంగా తీర్చిదిద్దిన కోరమాండల్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మౌలిక సదుపాయాలు మరియు రోడ్డు భద్రతకు పెద్ద పీట వేస్తూ, వలసపాకల నుండి బీచ్‌ను కలిపే 1.3 కి.మీ పొడవైన కోరమాండల్ రోడ్డు గణనీయమైన మార్పులకు గురైంది. ఒకప్పుడు నిత్యం ట్రాఫిక్ రద్దీ మరియు ప్రమాదాలకు నెలవుగా ఉన్న ఈ రోడ్డును, కోరమాండల్ ఇంటర్నేషనల్ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ. 135 లక్షల (1.35 కోట్లు) నిధులతో విస్తరించి, ఆధునీకరించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా ఈ నూతన రోడ్డును శుక్రవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోరమాండల్ సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్పొరేట్ సంస్థల చొరవ ప్రజల భద్రతను మరియు పర్యావరణ ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో చెప్పడానికి ఈ ప్రాజెక్ట్ ఒక చక్కటి ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నతాధికారులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



### పార్టీ బలోపేతమే లక్ష్యంగా

# ప్రతి కార్యకర్త ముందుకు రావాలి

**ప్రభుత్వం చేస్తున్న మంచిని ఇంటింటికి తీసుకెళ్లాలి : నారా లోకేష్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో టౌన్, మండల స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం నిర్వహించిన 11వ శిక్షణ తరగతులు ఘనంగా జరిగాయి. ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న లాభాలను ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ప్రత్యర్థులు కావాలనే చేస్తున్న దుష్ప్రచారాలను ఐక్యంగా ఎదుర్కోవాలని, నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అలాగే పార్టీ కోసం కార్యకర్తలు చేస్తున్న సేవలు, ఎదుర్కొంటున్న కష్టాలు, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని మై టిడిపి యాప్ ద్వారా నేరుగా పార్టీకి తెలియజేయాలని నారా లోకేష్ సూచించారు. ప్రతి కార్యకర్త తమ మొబైల్‌లో మై టిడిపి యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకుని, అందులో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ శిక్షణ తరగతుల్లో అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ పాల్గొని, పార్టీ శ్రేణులతో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లేందుకు ఇది దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.

### బ్లూ కాన్వెంట్ స్కూల్ విద్యార్థుల

# సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ స్కూల్‌లో జనవరి 30న "రేస్ అఫ్ రెస్పాన్సిబిలిటీ " అనే థీమ్‌తో పాఠశాల స్థాయి విజ్ఞాన ప్రదర్శన నిర్వహించబడింది. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే ఈ ప్రదర్శన లక్ష్యం.ఈ కార్యక్రమానికి సెయింట్ జోసెఫ్ ఆఫ్ అన్నీ సంఘం ప్రావిన్షియల్ రేవరెండ్ సిస్టర్ మార్గరిటా మేరీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. మల్లారెడ్డి డీమ్డ్ టు బీ యూనివర్సిటీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన కెమిస్ట్రీ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ పి.వి.ఎస్. మాచిరాజు అతిథి గౌరవంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగ నివారణ, నీటి సంరక్షణ, కాలుష్య నియంత్రణ, పునరుత్పాదక శక్తి, సైబర్ భద్రత, మహిళా సాధికారత, స్థిరమైన వ్యవసాయం వంటి అంశాలపై నమూనాలు మరియు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ రేవరెండ్ సిస్టర్ ఇమ్మాక్యులేట్, ప్రిన్సిపల్ రేవరెండ్ సిస్టర్ మారియా రాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం వి.పద్మావతి, జీ.గుణసుందరి లక్ష్మి, బి.సూర్యకుమారి, రమేష్‌లు విజయవంతంగా నిర్వహించింది.

### నేడు పెదమల్లాపురంలో


# ప్రత్యేక మెగా వైద్య శిబిరం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. మంచి అనుభవం కలిగిన పిల్లల వైద్య నిపుణులు , కంటి వైద్య నిపుణులు, ప్రసూతి వైద్య నిపుణులు దూర ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా విచ్చేసి అనేక ఆరోగ్య సమస్యలకు వైద్యాన్ని అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు. పెదమల్లాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవా పరిధిలోని గౌరంపేట, పెదమల్లాపురం, వేళంగి గిరిజన పంచాయతీల్లోని 19 ఆదివాసీ గ్రామాల నుంచి కూడా ప్రజలు ఆస్పత్రికి ప్రత్యేకంగా తరలి వచ్చి వైద్య సేవలను పొందాలని ఈ ప్రత్యేక మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆస్పత్రికి ఎదురుగా ఉన్న స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఇదే రోజు ఇదే సమయంలో గిరిజన హక్కులపై అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సును నిర్వహించ నున్నారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఆసక్తి పరులు కూడా ఈ ప్రత్యేక మెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలను చేయించుకుని, వైద్యాన్ని పొంది శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి ప్రధాన వైద్యులు పొలసపల్లి సందీప్, ద్వితీయ వైద్యురాలు ఏలూరి సౌమ్యశ్రీ తెలిపారు. ఈ మేరకు వీరిరువురూ సంయుక్తంగా శుక్రవారం మీడియా ప్రకటనను విడుదల చేశారు.

# సుబ్బాలమ్మ దేవస్థాన భూముల స్వచ్ఛంద అప్పగింత

**దేవాలయ ఆదాయానికి బాటలు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ సుబ్బాలమ్మ, నూకాలమ్మ, రాజ్యలక్ష్మి అమ్మవార్ల దేవస్థానానికి చెందిన ఆక్రమిత భూములు క్రమంగా తిరిగి దేవస్థానానికి చేరుతున్నాయి. దేవస్థానానికి సంబంధించిన సుమారు 3.62 సెంట్ల విలువైన స్థలం అనధికార ఆక్రమణలో ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో దేవాదాయ చట్టం 30/87లోని సెక్షన్ 83(2) ప్రకారం మొత్తం 11 మంది ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశారు. అధికారులు ఇచ్చిన నోటీసులకు సానుకూలంగా స్పందించిన కర్రి బుద్దేశ్వరరావు (0.48 సెంట్లు), పొన్నాడ వెంకటేశ్వరరావు (0.24 సెంట్లు) తమ ఆధీనంలో ఉన్న భూమిని స్వచ్ఛందంగా ఖాళీ చేసి దేవస్థానానికి అప్పగించడం అభినందనీయమని అధికారులు తెలిపారు. మిగిలిన తొమ్మిది మంది ఆక్రమణదారులు కూడా త్వరలో భూములను స్వచ్ఛందంగా అప్పగిస్తారని దేవస్థానం చైర్మన్ వీరన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపుతో దేవస్థాన ఆస్తులు పరిరక్షించబడటమే కాకుండా, భవిష్యత్తులో దేవాలయ అభివృద్ధికి మరింత ఆర్థిక బలం చేకూరనుందని ఆయన అన్నారు. దేవస్థానానికి తిరిగి స్వాధీనం అయిన భూమిని అద్దె ప్రాతిపదికన వేలం వేసి, పారదర్శక విధానంలో వినియోగంలోకి తీసుకువచ్చి దేవాలయానికి అధిక ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. దేవస్థాన ఆస్తుల సంరక్షణ, అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.


### ఏ ముఖం పెట్టుకొని వైకాపా నేతలు

# సంబరాలు చేసుకుంటున్నారు

**తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి**

**తిరుపతి, విశ్వం వాయిస్ న్యూస్ :** గజినీ మహమ్మద్, గోరీ మహమ్మద్ వ్యవహరించినట్లుగా వైకాపా పాలన సాగిందని తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. నెయ్యి లేకుండా రసాయనాలు వాడి తిరుమల లడ్డూను కల్తీ చేశారని మండిపడ్డారు. "సిట్ ఇచ్చిన నివేదికలో వైకాపా నేతలకు ఎక్కడైనా క్లీన్‌చిట్ కనిపించిందా? ఏ ముఖం పెట్టుకొని సంబరాలు చేసుకుంటున్నారు? యాగాలు చేసినా, గంగానదిలో మునిగినా స్వామి క్షమించరు. ప్రజల ఆగ్రహంతో 11 స్థానాలకే పడిపోయినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదు. శ్రీవారి ఆగ్రహం వైకాపాపై.. అనుగ్రహం ఎన్డీయేపై ఉంటుంది"అని భానుప్రకాశ్ అన్నారు.

# కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం నిన్న డిఆర్వో (జిల్లా రెవిన్యూ అధికారి) జె.వెంకట్రావు అధ్యక్షతన కాకినాడ కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పని చేస్తున్న వి.నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇతర సభ్యులతో కలసి సమావేశంలో పాల్గొన్నారు. మొత్తం జిల్లా వ్యాప్తంగా 442 కార్డులను మొదటి విడతలో కమిటీ, అధికారులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో నిబంధనలు, జారీ ప్రక్రియను వేగవంతం చేయడం తదితర అంశాలపై చర్చించడం జరిగింది. వచ్చే నెల 10వ తేదీన రెండో సమావేశాన్ని నిర్వహించాలని సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారాలను డిఆర్వో ఆదేశించారు.



# నిందలతో దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు

## మీడియా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నగరంలోని వైసీపీ మద్యం షాపుల్లో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అన్ని బ్రాండ్ల పై అక్రమంగా పది రూపాయలు వసూళ్లు చేస్తున్నారని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు ఆరోపించారు.వాస్తవానికి ప్రభుత్వం రూ.99ల మద్యం బ్రాండ్లు, కొన్ని ఎంపిక చేసిన బ్రాండ్ల మినహా మిగతా వాటిపై పది రూపాయలు వసూలు చేసుకో వచ్చునని జివో ఇచ్చిందన్నారు. అయితే నగరంలోని వైసిపి మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్లపై అక్రమంగా పది రూపాయలు వసూలు చేస్తు వ్యాపారాలు చేసుకుంటున్నారని, ఫేక్ ఆడియోలతో, ఏఐ టెక్నాలజీతో తెలుగుదేశం నాయకుల పరువు ప్రతిష్టలకు భంగాకరంగా నిందలు మోపుతున్నారని విమర్శించారు. స్థానిక అన్నపూర్ణమ్మపేటలోని నాయిబ్రాహ్మణ రామాలయం కమ్యూనిటీ హాల్లో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గతంలో తమ పార్టీ నాయకులపై మద్యం వ్యాపారంలో సిండికేట్ అయ్యారని, ఎమ్మెల్యే, మీడియా, అధికారుల పేరుతో కమిషన్లు వసూళ్లు చేస్తున్నారని నిందలతో దుష్ప్రచారం చేసిన వైసీపీ నాయకులు ఈరోజు వైసీపీ వ్యాపారుల అక్రమ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్యం వ్యాపారంలోకి కొత్తవారు ప్రవేశించారని, ప్రభుత్వం 14 శాతం కమిషన్ ఇస్తుందని చెప్పి, పది శాతమే కమిషన్ ఇవ్వడంతో వ్యాపారులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. గత 30 సంవత్సరాలుగా వ్యాపార రంగంలో ఉన్నామని, మోసాలు మర్మాలు తెలియవని, లాభాలు మాట పక్కన ఉంచితే, కనీసం పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా రాలేదని రాంబాబు వాపోయారు. నగర జనాభాను రూరల్ గ్రామాల జనాభాతో కలిపి ఐదు లక్షలుగా అధికారులు నివేదిక ఇవ్వడంతో ప్రభుత్వం ఆ మేరకు నగరంలోని ఒక్కొక్క షాపుకు రూ.85 నుంచి 90 లక్షల రూపాయలు వరకు ఫీజు వసూలు చేసిందన్నారు. దాంతో వ్యాపారాలు జరగక ఆర్థికంగా నష్టపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో, ఇటీవలనే ప్రభుత్వం పది రూపాయలు పెంచుతూ జీవో ఇచ్చిందన్నారు. దాంతో వ్యాపారాలు కొంత కుదుట పడ్డాయని ఆయన తెలిపారు. హైకోర్టు తీర్పు ప్రకారం నగరంలోని మద్యం వ్యాపారులకు ఉపశమనం కలిగించిందన్నారు. నగర ఎమ్మెల్యేను లక్ష్యంగా చేసుకుని వైసిపి నాయకులు తెలుగుదేశం మద్యం వ్యాపారులపై తప్పుడు ప్రచారం చేయడం గురువింద సామెతని గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీలో బాధ్యతమైన పదవిలో ఉన్నానని, గతంలోనూ తమ వార్డులో తమ బంధువు కార్పొరేటర్ గా ఉన్న సమయంలో తరుపున పని చేశానని, మిగతా వార్డులోను పార్టీ కోసం నాడు , నేడు కూడా ఎంతో ఖర్చు చేస్తు కొనసాగుతున్నానన్నారు. దండి మార్చ్ లో స్వతంత్ర సమరయోధుల చేతిలో మద్యం బాటిల్ పెట్టడం తమ పార్టీని కూడా బాధించిందని, నిందితులు ఎవరైనా కఠినంగా శిక్షించ శిక్ష పడాల్సిందే అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కిలపర్తి శ్రీనివాసు ,కొల్లి బుజ్జి, శనపతి సత్తిబాబు, కిలపర్తి భూషణం, దాస్యం ప్రసాద్, ముసిని బాబురావు, బంగారు నాగేశ్వరరావు, చాపల చిన్ని, ఈతలపాటి రవి, రఘు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### హిందువుల మనోభావాలను

# దెబ్బతీసేలా కూటమి పాలన ఉంది

**రాజకీయ లబ్ధి కోసం దేవుళ్ళను కూడా వదలని కూటమి ప్రభుత్వం.. - సిట్ నివేదికలో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారణ అయ్యింది సిట్ నివేదికలో తప్పుపడుతూ.. నీఛాతి నీచమైన ప్రచారాలు - చంద్రబాబు, పవన్, లోకేష్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి - పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్, పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి భరత్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భరత్ మాట్లాడుతూ చంద్రబాబు, పవన్, లోకేష్ హిందూ ధర్మాన్ని, వారి మనోభావాలను దెబ్బతీసే విధముగా ఎన్ని తప్పుడు కథనాలు, సుమారు 18 నెలల నుండి చాలా దారుణంగా మాట్లాడుతూ, కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నీచ రాజకీయాలలోకి లాగారని, తప్పక దేవ దేవుడు వీళ్లను తప్పక శిక్షిస్తారని అన్నారు. రాష్ట్రంలో 6 కోట్ల ఆంధ్రులు, దేశ వ్యాప్తంగా 100 కోట్లు, ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది అని,470 పేజీల రిపోర్ట్ లో సిట్ నివేదిక లో జంతువుల కొవ్వు కలవలేదని నిర్ధారణ చేశారని, అయినా ఇంకా కూటమి నిరసనలు, సోషల్ మీడియా కథనాలు ఇవన్నీ ప్రజలు చూస్తున్నారని, చంద్రబాబు వయసు పెరిగి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్ర కూటమిలో ఉన్న ఈ ప్రభుత్వం ఇంత నీచమైన హేయమైన కార్యక్రమాలు చేస్తుంటే హిందూ సమాజం, విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్ ఏమిచేస్తున్నట్టు!! హిందూ ధర్మాన్ని అవహేళన అపహాస్యం చేస్తున్నా పట్టదా!! అలాగే ఇటీవల అన్నవరం సత్యదేవుని ప్రసాదం కౌంటర్ నందు ఎలుకలు, ఆ వీడియో హల్చల్ చేస్తున్నా ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలసి తిరుమల స్వామి వారికి మొక్కి క్షమాపణలు చెప్పాలని, లేకపోతే ఆ దేవుడే తగిన శిక్ష విధిస్తారని భరత్ తెలిపారు. పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంత దిగజారుడు రాజకీయాలు చేస్తున్నది అని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధముగా పాలన ఉందని, త్వరలోనే తగిన శిక్ష ఆ దేవుడే విధిస్తారని తెలిపారు..

# డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలి

**- రహదారి భద్రత మాసోత్సవాల్లో ఆర్టీసీ డ్రైవర్లకు సత్కారం**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చే క్రమంలో డ్రైవర్లు ఎల్లప్పుడూ ఎంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత అన్నారు. శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో ఆర్టీసీ – రెడ్ బస్సు తో విడదీయలేని అనేక మధురమైన జ్ఞాపకాలు ఉంటాయని పేర్కొన్నారు . ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత ఎంతో గొప్పదని తెలిపారు. 5, 10, 15, 20, 25 సంవత్సరాల పాటు ఎలాంటి ప్రమాదాలు లేకుండా విధులు నిర్వర్తిస్తూ డ్రైవర్లు చూపుతున్న క్రమశిక్షణ, నిబద్ధత అభినందనీయమన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఉన్నత స్థాయికి చేరుకున్న ఎందరో ఉన్నారని, వారిలో తాను కూడా ఒకరినని పేర్కొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఆర్టీసీ బస్సు ప్రయాణం తన జీవితంలో ఒక తీపి అనుభూతిగా నిలిచిందని, డ్రైవర్లతో తనకు గల అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరినీ సత్కరించడం సముచితం అని తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. దీర్ఘకాలం పాటు ఎలాంటి ప్రమాదాలు లేకుండా విధులు నిర్వర్తిస్తూ ప్రయాణికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సేవలందించిన డ్రైవర్లను డిపో వారీగా గుర్తించగా, మొత్తం 15 మంది ప్రమాద రహిత డ్రైవర్లు ఎంపికయ్యారని జిల్లా ప్రజా రవాణా అధికారి వై.వి. మూర్తి తెలిపారు. ప్రమాద రహితంగా వాహనాలను నడిపి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమని, ఈ డ్రైవర్ల సేవలు భవిష్యత్తులో మరెందరో సిబ్బందికి ప్రేరణగా నిలుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

**అవార్డు గ్రహీతులు:**

గోకవరం డిపో నుంచి పి. శ్రీనివాసరావు (27), వై. వీర్రాజు (25), జి. రాము (18), ఎ.వి. రమణ (18); కొవ్వూరు డిపో నుంచి జె. డేవిడ్ (27), కె.వి. కృష్ణ (26), కె.ఎన్. రావు (25), కె.ఆర్. కృష్ణ (25), కె.చె.వి. రావు (24); నిడదవోలు డిపో నుంచి కె. ధన రాజు (16), ఎన్.డి. రావు (15), ఎస్.డి. వల్లి (15); రాజమహేంద్రవరం డిపో నుంచి ఏ.ఎం. మెలోడీ (25), ఎం.ఆర్. రావు (24), బి.డి. ప్రసాద్ (21) ప్రమాద రహిత డ్రైవర్లుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సంపత్ కుమార్ మాట్లాడుతూ డ్రైవర్లను చులకనగా చూడడం తగదని, వారికి తగిన గుర్తింపు, గౌరవం, ప్రోత్సాహం ఇవ్వడం మన బాధ్యత అన్నారు. విదేశాల్లో డ్రైవర్లకు మంచి ఆదరణతో పాటు భారీ వేతనాలు ఇస్తున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో డ్రైవర్ల తప్పిదం లేకపోయినా అనుకోని ప్రమాదాలు జరుగుతాయని, అటువంటి సందర్భాల్లో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రైవింగ్‌లో ఎప్పటికప్పుడు నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం, మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కుమార్, డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టప్రకారం కందుకూరి ఆస్తులన్నీ విద్యాశాఖ ఆధీనంలో ఉండాలి

## విద్యార్థులకు సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ ఎంపి మార్గాని, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు, ప్రముఖులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ కందుకూరి విద్యాసంస్థల పరిరక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం రాజమండ్రి విక్రమ్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఎస్.కె.ఆర్ మహిళ కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జీవో నెం. 28 ప్రకారం కళాశాల మొత్తం విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నప్పుడు మళ్ళీ హితకారిని సమాజం చైర్మన్, ఎండోమెంట్ ఏవో ఎందుకు అడుగు పెట్టారని ఆడిగిపెడితే ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. ఈ కందుకూరి విద్యాసంస్థలు పరిరక్షణకు నేను కలిసి మీతో ఉద్యమిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మాజీ ఎమ్.పి మార్గాని భారత్ మాట్లాడుతూ విద్యార్థులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని ఈ ఉద్యమంలో మేము కలిసి పాల్గొంటామని కందుకూరి ఆశయాలకు ముందుకు తీసుకెళ్తామని తెలియజేసారు. ఎస్.ఎఫ్.ఐ మంచి కృషి చేస్తుందని అన్నారు.ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఎన్. రాజా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు కందుకూరి దంపతులు స్త్రీ విద్య, సమానత్వం మరియు మూఢనమ్మకాల వ్యతిరేక సమాజం కోసం హితకారిణి సమాజం ద్వారా వేల కోట్ల విలువైన ఆస్తులను పేద విద్యార్థులకు అప్పగించారు.ప్రభుత్వ జీవో నెం.42 ప్రకారం కందుకూరి విద్యాసంస్థల్లో నాలుగు విద్యాసంస్థలు ప్రభుత్వపరమయ్యాయి అందులో ఒక్కొక్క విద్యాసంస్థకి ఒక్క జీవో ప్రభుత్వం టెక్నాల చేసుకుంటూ ఇచ్చింది. అందులో ఒకటైన జీవో నెం. 28 ప్రకారం శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల ప్రస్తుతం పూర్తిస్థాయి ప్రభుత్వ విద్యాసంస్థగా కొనసాగుతోంది. చట్టప్రకారం ఈ ఆస్తులన్నీ విద్యాశాఖ ఆధీనంలో ఉండాలి కానీ, దురదృష్టవశాత్తూ హితకారిణి సమాజం పాలక మండలి మరియు ఎండోమెంట్ అధికారులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా 2025 డిసెంబర్ 11న కళాశాల ప్రిన్సిపాల్ అందుబాటులో లేని సమయంలో, విద్యార్థుల హాస్టల్‌ను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం అత్యంత విచారకరం. డిసెంబర్ 27న ఎండోమెంట్ కమిషనర్ నుంచి హాస్టల్‌ను అప్పగించాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చినా, స్థానిక అధికారులు వాటిని బేఖాతరు చేస్తూ పాత పద్ధతిలోనే వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా, జనవరి 26న గణతంత్ర వేడుకలను కళాశాల గ్రౌండ్‌లో జరుపుకోనివ్వకుండా అడ్డుకోవడం, తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు మరియు ఎస్.ఎఫ్.ఐ (రాఖీ×) నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని ఈ రౌండ్ టేబుల్ తీవ్రంగా ఖండిస్తోంది. వి.టి జూనియర్ కాలేజీ వంటి విద్యాసంస్థల భూములను షాపింగ్ కాంప్లెక్స్‌లుగా మార్చే ఆలోచనలు కందుకూరి ఆశయాలకు విరుద్ధమని మేము భావిస్తున్నాము. కావున, ఈ సమావేశం ద్వారా మేము పట్టుబట్టే డిమాండ్లు ఏమిటంటే: శ్రీ కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాల హాస్టల్‌ను మరియు గ్రౌండ్‌ను తక్షణమే కళాశాల విద్యాశాఖకు అప్పగించాలి. విద్యార్థులు మరియు వారి మద్దతుదారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యాసంస్థల ఆస్తులపై ఎండోమెంట్ అధికారులు మరియు రాజకీయ వ్యక్తుల వ్యక్తిగత పెత్తనాన్ని నిలిపివేసి, కందుకూరి ఆశయాల సాధనకు, ఈ విద్యాసంస్థలు పరిరక్షణకు మన జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యాభివృద్ధి కొరకు మహిళా విద్యాభివృద్ధి కొరకు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించి బలపరిచారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ ఎమ్.పి మార్గాని భరత్ పాల్గొని ఈ ఆశయ సాధనలో విద్యార్థుల పక్షాన మేము ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షులు పి. రామ్మోహన్ పాల్గొన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి జరీనా, సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. పవన్, సిఐటియు నాయకులు పూర్ణిమ రాజు, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి జె. రాంబాబు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కె. భీమయ్యా, ఎస్.సి ఎస్.టి కన్వీనర్ కోరుకొండ చిరంజీవి, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వి. రాంబాబు, ఆల్ పార్టీ కన్వీనర్ బాలరామ్ నాయుడు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిక్యాలమ్మ, టి. వసంత్ రావు న్యాయవాది, సిహెచ్. రాజేష్ అడ్వొకేట్, నాయవాధులు, ఎస్.కె.ఆర్ మహిళా కళాశాల రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ కె.ఎస్. రత్నకుమార్ , పాల్గొని భవిష్యత్తు పోరాటంలో మేము పాల్గొంటామని తెలియజేసారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో 200 మంది విద్యార్థులు, ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా దాతల సేవలు

**- జాతీయ కుష్ఠ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం**
**- బొమ్మూరు లెప్రోసి కాలనీలో రోగులకు దుప్పట్లు, భోజనం పంపిణీ**



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్ఠ నివారణ దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం బొమ్మూరు శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం, బొమ్మూరు లెప్రోసి కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కుష్ఠ నివారణ అధికారి డాక్టర్ ఎన్.వసుంధర అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర మాట్లాడుతూ కుష్ఠవ్యాధి మైకోబాక్టీరియమ్ లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే సాధారణ చర్మవ్యాధి అని, ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి స్థాయిలో చికిత్స తీసుకుంటే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. అంగవైకల్యంతో ఉన్న రోగులు ప్రతిరోజూ ముఖం, చేతులు, కాళ్లను పరిశీలించుకోవాలని, అవసరమైన మందులు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. దాతల సహకారంతో 50 మంది కుష్ఠరోగులకు దుప్పట్లు, కంచాలు, గ్లాసులు, భోజనం మరియు తాగునీరు అందజేయడం జరిగింది.

**దాతల వివరాలు:**

డా. తవిటికి శ్రీధర్, సిహెచ్ సి కడియం వారి భార్య లిల్లి వారి అమ్మ కొడమంచిలి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు.డా. హారిక, డిఎన్ఎమ్ఓ 50 మంది రోగులకు కంచాలు, గ్లాసులు అందజేశారు. శ్రీమతి కడలి వెంకటలక్ష్మి, సిహెచ్ఓ (ధవళేశ్వరం) 35 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కరుటూరి కుమారి, పీహెచ్ఎల్ (బ్రాహ్మణ గూడెం పీహెచ్సీ)రోగులకు భోజనం మరియు వాటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డా. హారిక (డిఎన్ఎమ్ఓ), డా. పరమహంస, డా. పుల్లారావు, డి పి ఎం ఓ ఎస్ డి. నాగమల్లేశ్వర రావు, ఎ. వీర్రాజు, జె. వీర్రాజు, కె. వెంకట రావు, ఎస్. మోషే , రీచ్ మీ ప్రాజెక్ట్ నుంచి పీటీ రంగనాథ్, రత్నకుమార్ , విశ్రాంత ఉద్యోగులు శివకుమార్, డేవిడ్, సి హెచ్ ఓ లక్ష్మి, పీహెచ్ఎన్ కుమారి, వైద్య సిబ్బంది వి. విద్య ( ఎం ఎల్ హెచ్ పి), ఎ. హెవెన్ ( ఏఎన్ఎం), పీ. దేవి (ఆశ) తదుతరులు పాల్గొన్నారు.

### కడియం రిజిస్ట్రార్‌పై

# ఏసీబీ అధికారులు దాడులు

**- రెండు లక్షల నగదు స్వాధీనం**



**కడియం,విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కడియం రిజిస్ట్రార్‌పై గురువారం రాత్రి రాజమహేంద్రవరం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రాజమండ్రి రూరల్ కడియం సబ్ రిజిస్ట్రర్ ఆఫీసర్ గత కొంతకాలంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ.లక్ష్మిని రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్పి కిషోర్ కుమార్ ఆయన బృందంతో కార్యాలయంపై దాడులు నిర్వహించారు. కార్యాలయంలో ఒకే రోజు ఒకే డాక్యుమెంట్ రైటర్ తో 35 డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్ అయిందని, అదనంగా గల సుమారు రూ.79వేల నగదుతో పాటు లేకర్ల వద్ద సుమారు రెండు లక్షల వరకు స్వాధీనం చేసుకున్నారు.




# మంచి సందేశాలకు షార్ట్ ఫిలిమ్స్ కీలకపాత్ర

**పోలీసుల షార్ట్ ఫిల్మ్ పోటీలకు విశేష స్పందన**
**యాంటీ డ్రగ్స్ విభాగంలో ఆపరేషన్-1972'కు తొలి బహుమతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పోలీసు శాఖ నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ క్యాంపిటేషన్‌కు అనూహ్య స్పందన లభించిందనీ జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా తూర్పుగోదావరి జిల్లా పోలీసులు నిర్వహించిన సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్, ఉమెన్ అండ్ చిల్డ్రన్ అనే మూడు విభాగాల్లో నిర్వహించిన ఈ షార్ట్ ఫిలిమ్స్ పోటీలకు సుమారు 93 మంది ప్రతిభావంతులు పాల్గొన్నారు. యాంటీ డ్రగ్ వినియోగంతో జీవితాలు ఎలా విచ్ఛిన్నం అవుతాయో అనే అంశంపై గౌతమ్ అద్యుత్ ప్రోడక్ట్స్ పై జర్నలిస్ట్ సత్య నిర్మించిన 'ఆపరేషన్--1972' అనే షార్ట్ ఫిల్మ్ మొదటి బహుమతిగా నిలిచి రూ.10,000 నగదు బహుమతిని గెలుచుకుంది.చిత్రంలో నటించిన నటీనటులను దర్శకులు, డిఓపి ఇతర తారాగణాన్ని ప్రశంసించారు. జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ చేతుల మీదుగా విజేతలకు మెమెంటో, సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు పాల్గొని విజేతలను అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో అవగాహన పెంపొందించడంలో ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, సమాజంలో జరుగుతున్న పరిస్థితులను ఇప్పుడున్న పరిజ్ఞానంతో చిత్రీకరించి తూర్పుగోదావరి జిల్లా పోలీస్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్ లో పార్టిసిపేట్ చేసిన వారందరిని అభినందించారు.మొత్తం 93 షార్ట్ ఫిలిమ్స్ కిగాను ఇందులో 27 సెలెక్ట్ అవ్వగా.. ఫైనల్ కు నాలుగు విభాగాల్లో 12 షార్ట్ ఫిలిమ్స్ ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సంపాదించుకున్నాయి. మొదటి బహుమతిగా 10000 రెండో బహుమతిగా 5000 మూడో బహుమతిగా 3000 జిల్లా ఎస్పీ చేతుల మీదుగా విజయతలకు అందజేశారు.షార్ట్ ఫిలిం విజేతలకే కాకుండా ఫిలిం తీసి జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేసిన మిగిలిన వారందరికీ మూమెంట్ సర్టిఫికెట్ ఇచ్చి ప్రోత్సహించారు జిల్లా పోలీసులు..సమాజంలో అవగాహన కొరకు ఉపయోగపడే వీడియోలు ప్రజల్లో మోటివేట్ చేయడానికి ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సబ్ ఇన్స్పెక్టర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రపంచంలోని ఇస్లామిక్ దేశాలను

# ఢిల్లీలో ఒకచోట చేర్చి మోదీ ప్రభుత్వం.. ఏం చేయబోతోంది?




నరేంద్ర మోదీ.. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో సైతం ఒక బ్రాండ్. ప్రధానిగా మోదీ పాలన భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ మరో సంచలనానికి వేదిక అవుతోంది. నరేంద్ర మోదీ.. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో సైతం ఒక బ్రాండ్. ప్రధానిగా మోదీ పాలన భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో ఖ్యాతిని గడించారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత్ మరో సంచలనానికి వేదిక అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్లామిక్ దేశాల నాయకులు శనివారం (జనవరి 31) భారత రాజధాని ఢిల్లీలో సమావేశమవుతున్నారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఈ సమావేశం తొలిసారిగా జరగనుంది. దీనికి భారతదేశం - యుఎఇ సంయుక్తంగా అధ్యక్షత వహిస్తున్నాయి. భారతదేశం - అరబ్ దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయడం, భాగస్వామ్యానికి కొత్త దిశానిర్దేశం చేయడం ఈ సమావేశం లక్ష్యం. 22 అరబ్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొంటారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఈ సమావేశానికి భారతదేశం ఆతిథ్యం ఇస్తోంది. దీనికి సంబంధించిన సమాచారాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ అందించింది. అన్ని అరబ్ లీగ్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ కూడా పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశానికి ముందు నేడు భారత్ మండపంలో సీనియర్ అధికారుల సమావేశం కూడా జరుగుతోంది. 10 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో జరుగుతున్న మొదటి సమావేశం ఇది. మునుపటి సమావేశం 2016 లో జరిగింది. అయితే ఆ సమయంలో అది బహ్రెయిన్‌లో జరిగింది. అరబ్ దేశాల సంస్థ అయిన లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్‌లో భారతదేశం పరిశీలకుడుగా ఉన్నారు. ఈ సంస్థలో మొత్తం 22 సభ్య దేశాలు ఉన్నాయి. అరబ్ దేశాల సమితి 1945 మార్చి 22న కైరోలో ఏర్పడింది. ప్రారంభంలో, ఈ సంస్థలో ఈజిప్ట్, ఇరాక్, జోర్డాన్, లెబనాన్, సౌదీ అరేబియా, సిరియా మాత్రమే ఉన్నాయి. ఇది ఏడుగురు సభ్యులతో ప్రారంభమైంది. ప్రస్తుతం, ఇది ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలతో సహా అరబ్ ప్రపంచం నుండి 22 మంది సభ్యులుగా ఉన్నారు. సిరియాను తిరిగి చేర్చుకున్నారు. లీగ్‌లో అర్మేనియా, బ్రెజిల్, చాడ్, ఎరిట్రియా, గ్రీస్, భారతదేశం, వెనిజులా వంటి పరిశీలక దేశాలు కూడా ఉన్నాయి. భారతదేశం - అరబ్ దేశాలు దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉన్నాయి. వాణిజ్యం, శక్తి, విద్య, సంస్కృతి, దౌత్యం వంటి అనేక రంగాలలో బలమైన సహకారం ఉంది. భారతదేశం-అరబ్ వాణిజ్యం 240 బిలియన్ డాలర్లను దాటింది. భారతదేశం తన చమురు, గ్యాస్, ఇ్రా+ అవసరాలలో ఎక్కువ భాగాన్ని అరబ్ దేశాల నుండి సేకరిస్తుంది. అదే సమయంలో, 9 మిలియన్లకు పైగా భారతీయులు అరబ్ దేశాలలో పనిచేస్తున్నారు. ఈ సమావేశంలో వాణిజ్యం, ఇంధనం, విద్య, సాంకేతికత, మీడియా, సంస్కృతిలో సహకారాన్ని మరింత బలోపేతం చేయడం గురించి ఇరుపక్షాలు చర్చించనున్నాయి. భారతదేశం ఇప్పుడు దీనికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా అరబ్ దేశాలతో తన సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశానికి ముందు, పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సేన్ అఘాబెకియన్ షాహిన్, గాజా పునర్నిర్మాణంలో భారతదేశం మరింత సహాయం అందించాలని, పాలస్తీనా శరణార్థుల కోసం ఖచీ=ఔాకి మద్దతు ఇవ్వడం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం ఎల్లప్పుడూ పాలస్తీనాకు మద్దతు ఇస్తుందని, రెండు దేశాల పరిష్కారం, పాలస్తీనా హక్కులు, అంతర్జాతీయ చట్టానికి మద్దతు ఇస్తుందని ఆయన అన్నారు. నేడు భారతదేశం ఇజ్రాయెల్ -- పాలస్తీనా రెండింటికీ స్నేహితుడిగా ఉందని, రెండింటి మధ్య శాంతికి మధ్యవర్తిగా ముఖ్యమైన పాత్ర పోషించగలదని షాహీన్ అన్నారు. విద్యా రంగంలో భారతదేశం అనేక ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చిందని పాలస్తీనా విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. వెస్ట్ బ్యాంక్‌లోని అనేక పాఠశాలలు భారత సహాయంతో పనిచేస్తున్నాయి. గాజాలో కొన్ని ఇటీవలి సంఘర్షణలో ధ్వంసమయ్యాయి. ఈ సమావేశంలో ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, గాజా కోసం శాంతి ప్రణాళిక గురించి కూడా చర్చించనున్నట్లు వర్గాలు తెలిపాయి. సభ్య దేశాల విదేశాంగ మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ ప్రధాన రాజకీయ విభాగం, సంవత్సరానికి రెండుసార్లు సమావేశమవుతుంది. ప్రతి సభ్యునికి ఒక ఓటు ఉంటుంది. అనుకూలంగా ఓటు వేసే దేశాలపై మాత్రమే నిర్ణయాలు ఉంటాయి. లీగ్ మెజారిటీ నియమం ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే, సమ్మతిని అమలు చేయడానికి దీనికి యంత్రాంగం లేదు. ప్రధాన అంతర్జాతీయ సమస్యలపై అంతర్గత సంఘర్షణలు, సమిష్టి నిష్క్రియాత్మకత కారణంగా ఇది విమర్శలను ఎదుర్కొంది. LAS AU, EU, ASEAN, దక్షిణ అమెరికా దేశాల యూనియన్‌తో బహుపాక్షిక సంబంధాలను కొనసాగిస్తుంది.

# తమిళనాడులో వేగంగా మారతున్న పాలిటిక్స్..

### సినిమాల్లో హీరోనే, రాజకీయాల్లో కూడా హీరో అవుతాడా?



జనం ఆయన్ను చూసి వస్తున్నారా..? సిద్ధాంతాలు నచ్చి వస్తున్నారా..? అన్న చర్చ తమిళనాట మొదలైంది. పొత్తులపై ఒక్లారిటీ వచ్చినా ఇంకా డోర్లు తెరిచే ఉన్నాయన్న సంకేతాలు దేనికి సంకేతం. పొత్తు రాజకీయాల్లో హీరో పార్టీ డెసిషన్ మారిందా.? సింహం సింగిలే అయితే పొత్తు పొడుపు కథలు ఎందుకు చెబుతున్నట్టు..? తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలల సమయమే ఉంది. ఇప్పుడిప్పుడే పొలిటికల్ సమీకరణాలు ఊహించని విధంగా మారిపోతున్నాయి. ముఖ్యంగా హీరో విజయ్ టీవీకే పార్టీపై ఓ అంచనాకు రాలేకపోతున్నాయట ప్రధాన పార్టీలు. మామూలుగా విజయ్ టీవీకే పార్టీకి పూర్తి స్థాయి రాజకీయ నిర్మాణం లేదు. బూత్ స్థాయి కేడర్ లేదు. అనుభవజ్ఞులైన రాజకీయ నేతల బృందం లేదు. విజయ్ తర్వాత చెప్పుకోదగ్గ మాస్ లీడర్ లేదు. అయినా సర్వేలు మాత్రం టీవీకేకు15 నుంచి 20 శాతం వరకు ఓట్ షేర్ వచ్చే అవకాశం ఉందని చెప్పడమే ప్రధాన పార్టీలకు మింగుడుపడడంలేదు. అంతేకాదు ఉత్తర తమిళనాడులో వీసీకే, పీఎంకే ఓట్లలో చీలిక రావడం జరిగితే పెద్ద పార్టీలకూ నష్టం తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే డీఎంకే, ఏఐఏడీఎంకే రెండూ జాగ్రత్తగా పరిస్థితిని గమనిస్తున్నాయి. అలాగే కమ్యూనిటీ ఓట్ల పరంగానూ టీవీకే పార్టీ ప్రభావం కనిపిస్తోందన్న విశ్లేషణలు వస్తున్నాయి. మైనార్టీ ఓటర్లు ఎక్కువగా డీఎంకే వైపే ఉంటారని అంచనా. అయితే క్రిస్టియన్ ఓటర్లలో ఒక వర్గం విజయ్ పట్ల ఆసక్తి చూపుతోందన్న చర్చ జరుగుతోంది. దీనికి తోడు, మొదటిసారి ఓటు వేయబోయే యువత, పట్టణాల్లో సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువకులు, విజయ్ సభలకు తండోపతండాలుగా తరలిరావడం కూడా ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తున్నాయి. ఇక్కడే రాజకీయ పార్టీలకు అసలు సవాల్ ఎదురవుతోంది. డీఎంకేకు ఏఐఏడీఎంకేతో రాజకీయంగా ఎలా పోరాడాలో తెలుసు. బీజేపీతో ఎలా వ్యవహరించాలో తెలుసు. కానీ రాజకీయాన్ని ఒక ఈవెంట్‌లా చూసే ఓ వర్గాన్ని ఎలా ఎదుర్కోవాలో మాత్రం అర్థం కావడం లేదు. కరూర్‌లో విజయ్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాట తర్వాత ఇది స్పష్టంగా కనిపించింది. ఇతర పార్టీల సభల్లో జరిగే ఘటనలపై వెంటనే చర్యలు తీసుకునే ప్రభుత్వం, కరూర్ ఘటనలో మాత్రం రియాక్షన్ చాలా లేట్‌గా కనిపించింది. కారణం విజయ్ పార్టీపై ఓ అంచనాకు డీఎంకే రాకపోవడమే కారణమంటున్నారు విశ్లేషకులు. మామూలుగా విజయ్ సభలకు వచ్చే జనాలు పొలిటికల్ ఇంట్రస్ట్‌తో రావడంలేదు. ఆయనను చూడడానికి మాత్రమే వస్తున్నారు. దగ్గరగా ఉండాలని, వీలైతే ఫోటోలు, గట్రా తీసుకోవాలన్న ఆరాటంతో వస్తున్నారే తప్ప, మరో కారణం లేదన్నది విశ్లేషకుల మాట. వారి మాటల్లో చెప్పాలంటే విజయ్ సభలు, లీడర్ -క్యాడర్ సంబంధంగా కాకుండా , హీరో -ఫ్యాన్ మధ్య సంబంధమే. అది భావోద్వేగంతో మొదలై, జనసమూహంగా మారుతోంది. విజయ్ రాజకీయాల్లోకి సిద్ధాంతాలతో అయితే రాలేదు. ఒక భావోద్వేగంతో మాత్రమే వచ్చారంటున్నారు విశ్లేషకులు. ఇప్పుడిదే తమిళనాడు రాజకీయాల్లో పెద్ద చర్చగామారింది. అయితే విజయ్ పార్టీ మాత్రం జనసందోహాన్ని చూసి ఎన్నికల్లో తమదే విజయమని చెబుతోంది. ఇక్కడ మరో ఇంట్రస్టింగ్ పాయింట్, విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలు. ఓవైపు రాబోయే ఎన్నికల్లో టీవీకే పార్టీదే విజయమని చంద్రశేఖర్ చెబుతూనే, కాంగ్రెస్‌తో కలిస్తే చరిత్ర సృష్టిస్తారని చెప్పడం కొసమెరుపు. కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉంది, సంప్రదాయం ఉంది, వారసత్వం ఉంది. కానీ ఇతర పార్టీలకు మద్దతు ఇస్తూ వచ్చిందనే కారణంతో క్రమంగా తన రాజకీయ బలం కోల్పోయింది. ఆ కోల్పోయిన శక్తిని తిరిగి కాంగ్రెస్‌కు ఇవ్వడానికి విజయ్ సిద్ధంగా ఉన్నాడు. కాంగ్రెస్ ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటే, మరోసారి చరిత్ర సృష్టించే అవకాశం ఉందని టీవీకే అధినేత విజయ్ తండ్రి చంద్రశేఖర్ అంటున్నారు. విజయ్ తండ్రి చంద్రశేఖర్ మాటలపై తమిళనాడులో పెద్ద చర్చైతే జరుగుతోంది. మరోవైపు విజయ్ సినిమాల్లోనే హీరోఅని, రాజకీయాల్లో తాము హీరోలమంటున్నారు అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి. కరూర్ ఘటనలో 41మంది చనిపోయారని, వారంతా విజయ్‌ను చూడటానికి మాత్రమే వచ్చారు కానీ, ఆయన రాజకీయ సిద్ధాంతాలు నచ్చికాదన్నారు పళనిస్వామి. 'అభిమానులు తండోపతండాలుగా రావచ్చు. అలాగని అతను రాజకీయాల్లో హీరో కాదు. జనానికి సేవ చేయాలన్నా, జనం రావాలన్నా నాతోనే సాధ్యం. టీవీకే పార్టీలా నేను పొత్తుల కోసం అటు ఇటు పరుగెట్టడంలేదు.' ాా×ాణవీఖ అధ్యక్షుడు పళనిస్వామి స్పష్టం చేశారు. మొత్తానికి టీవీకే విజయ్ పార్టీ తమిళనాడు రాజకీయాల్లో గెలిచినా, ఓడినా ప్రభావం మాత్రం ఉంటుందని సర్వేలు చెబుతున్నాయి. మరి చూడాలి పొత్తుల రాజకీయంలో విజయ్ సింగిల్‌గా దిగుతాడా, మింగిలవుతాడా అన్నది వేచి చూడాలి..!

### గాంధీ కంటే ముందు..

# భారత కరెన్సీపై ఎవరి చిత్రం ఉండేదో తెలుసా..?







స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే.. అంటే 1947 తర్వాత కూడా గాంధీజీ చిత్రం భారత కరెన్సీపై లేదని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఆ సమయంలో కరెన్సీలో బ్రిటిష్ రాజు జార్జ్ VI ఫోటో ఉండేది. భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. భారత కరెన్సీపై బ్రిటిష్ ప్రభావం వెంటనే ముగియలేదు. 1947 నుంచి 1949 వరకు, కింగ్ జార్జ్ VI చిత్రం కరెన్సీ నోట్లపై ముద్రించబడింది. మనకు తెలిసినప్పటి నుంచి భారత కరెన్సీపై మహాత్మా గాంధీ చిత్రం తప్ప మరో చిత్రాన్ని చూడలేదు. కానీ, స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే.. అంటే 1947 తర్వాత కూడా గాంధీజీ చిత్రం భారత కరెన్సీపై లేదని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఆ సమయంలో కరెన్సీలో బ్రిటిష్ రాజు జార్జ్ VI ఫోటో ఉండేది. భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందినప్పటికీ.. భారత కరెన్సీపై బ్రిటిష్ ప్రభావం వెంటనే ముగియలేదు. 1947 నుంచి 1949 వరకు, కింగ్ జార్జ్ VI చిత్రం కరెన్సీ నోట్లపై ముద్రించబడింది. కొత్త భారతదేశం తన గుర్తింపు కోసం వెతుకుతున్నా... వలసవాద హ్యాంగోవర్ ఇంకా కొనసాగిన కాలం అది. అయితే, ఆ తర్వాత గాంధీజీ చిత్రం ఎందుకు ఎంచుకోబడింది. ఈ ఫోటో ఎక్కడ తీసింది అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

భారత కరెన్సీపై మొదటిసారిగా గాంధీ చిత్రం

భారత కరెన్సీలో మొట్టమొదటి పెద్ద మార్పు 1949లో జరిగింది. ఒక రూపాయి నోటు నుంచి కింగ్ జార్జ్ VI చిత్రాన్ని తొలగించి, సారనాథ్‌లోని అశోక స్తంభం నుంచి సింహం ప్రతిరూపాన్ని ఉంచారు. అదే సమయంలో, భారత కరెన్సీపై మహాత్మా గాంధీ చిత్రాన్ని చేర్చాలనే ప్రతిపాదన కూడా చేశారు. డిజైన్ కూడా సిద్ధంగా ఉంది. కానీ, చివరికి ప్రభుత్వం అశోక స్తంభాన్ని ఖరారు చేసింది. ఎందుకంటే ఇది భారతదేశం యొక్క చారిత్రక, సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నం. మహాత్మా గాంధీ చిత్రం మొదటిసారిగా 1969లో భారత కరెన్సీ నోట్లపై కనిపించింది. ఈ సంవత్సరం గాంధీ జన్మ శతాబ్ది, ఈ సందర్భాన్ని గుర్తుచేసుకోవడానికి ఒక ప్రత్యేక స్మారక శ్రేణిని విడుదల చేశారు. ఈ శ్రేణిలో, సేవాగ్రామ్ ఆశ్రమం నేపథ్యంలో గాంధీ చిత్రం చిత్రీకరించబడింది. అయితే, ఇది సాధారణ కరెన్సీలో భాగం కాలేదు. పరిమిత కాలానికి మాత్రమే జారీ చేశారు.

**1978లో నోట్ల రద్దు తర్వాత కరెన్సీలో మార్పులు**

1978లో నోట్ల రద్దు తర్వాత, భారత కరెన్సీ నోట్ల రూపకల్పనలో కొన్ని మార్పులు వచ్చాయి. భారతీయ సంస్కృతికి సంబంధించిన చిహ్నాలను కొత్త నోట్లపై చేర్చారు. ఈ కాలంలోనే కోణార్క్ చక్రం, నెమలి, ఇతర జాతీయ చిహ్నాలు కనిపించాయి. తరువాత, 1987లో, మొదటి 500 రూపాయల నోటు జారీ చేయబడింది. ఈ నోటులో గాంధీజీ చిత్రం ఉంది, కానీ వాటర్‌మార్క్‌లో అశోక స్తంభం కూడా ఉంది.

నకిలీ నోట్ల ముప్పుతో...

1990లలో, నకిలీ నోట్ల ముప్పు వేగంగా పెరిగింది. ఈ క్రమంలో పాత భద్రతా ప్రమాణాలు బలహీనంగా ఉన్నాయని నిరూపించబడ్డాయి. ఫలితంగా, 1996లో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'మహాత్మా గాంధీ సిరీస్' అనే కొత్త కరెన్సీ సిరీస్‌ను ప్రారంభించింది. ఇది సవరించిన వాటర్‌మార్క్, ప్రక్కన మెటల్ స్ట్రిప్, రహస్య చిత్రాలు, దృష్టి లోపం ఉన్నవారి కోసం పెరిగిన ముద్రణ వంటి కొత్త భద్రతా లక్షణాలను కల్పించారు. ఈ సిరీస్ తరువాత భారత కరెన్సీ యొక్క శాశ్వత గుర్తింపుగా మారింది.

**నవ్వుతున్న గాంధీ ఫోటో ఎప్పుడు, ఎక్కడ తీయబడింది?**

నేడు భారత కరెన్సీ నోట్లపై ముద్రించబడిన గాంధీజీ చిత్రం పెయింటింగ్ లేదా స్కెచ్ కాదు. ఇది 1946లో తీసిన వాస్తవ ఛాయాచిత్ర కటౌట్. ఈ ఫోటోలో, గాంధీజీ లార్డ్ ఫ్రెడరిక్ విలియం పాథిక్ లారెన్స్‌తో నిలబడి ఏదో విషయం గురించి హాస్యభరితమైన భంగిమలో ఉన్నారు. అప్పుడు తీసిన ఫొటోనే ఇది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనిని నోట్లపై ముద్రించడానికి అత్యంత పరిపూర్ణమైన, సహజమైన చిత్రంగా పరిగణించింది. మహాత్మా గాంధీ సత్యం, అహింస, ఐక్యతకు చిహ్నం, అందుకే ఆయన చిత్రం భారత కరెన్సీకి ప్రధాన ముఖంగా రూపొందించారు.

# వామ్మో ఇదేం దోపిడి..

### 400 మీటర్లకు రూ.18వేలు వసూలు చేసిన ట్యాక్సీ డ్రైవర్!




విదేశాల నుంచి భారత పర్యటనకు వచ్చిన పర్యాటకులను వివిధ నగరాల్లోని టాక్సీ డ్రైవర్లు మోసం చేస్తున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఘటనే దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వెలుగు చూసింది. ఆమెరికా నుంచి భారత పర్యటనకు వచ్చిన ఓ యువతికి చేదు అనుభవం ఎదురైంది. ముంబైలో కేవలం 400 మీటర్ల ప్రయాణానికి ఓ ట్యాక్సీ డ్రైవర్ ఏకంగా రూ.18వేలు వసూలు చేసినట్టు ఆమె ఆరోపించింది.అమెరికా నుంచి భారత పర్యటనకు వచ్చిన ఓ యువతి నుంచి కేవలం 400 మీటర్ల ప్రయాణానికి టాక్సీ డ్రైవర్ ఏకంగా రూ.18వేలు వసూలు చేసిన ఘటన దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వెలుగు చూసింది. తనకు ఎదురైన చేదు అనుభవాన్ని సదురు యువతి ఎక్స్ వేదిగా పంచుకోగా.. ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అది కాస్తా పోలీసుల దృష్టికి వెళ్లడంతో సదురు టాక్సీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. విదేశీ యువతి చేసిన పోస్ట్ ప్రకారం.. అమెరికా నుంచి ముంబై నగరానికి చేరుకున్న తర్వాత ఎయిర్ పోర్ట్ నుంచి హోటల్‌కు వెళ్లేందుకు ఒక టాక్సీని మాట్లాడుకున్నట్టు ఆమె చెప్పుకొచ్చింది. అయితే టాక్సీ డ్రైవర్ మొదట వారిని ఏదో తెలియని ప్రదేశానికి తీసుకెళ్లాడని.. అక్కడ తమ నుంచి రూ.18వేలు వసూలు చేసి.. తర్వాత పక్కనే సుమారు 400 మీటర్ల దూరంలో ఉన్న ఒక హోటల్ వద్ద దించేసి వెళ్లిపోయాడని రాసుకొచ్చింది. దీంతో పాటు ఆ టాక్సీకి సంబంధించిన ఫోటోలు, వివరాలను కూడా ఆమె పోస్ట్‌లో పేర్కొంది. అయితే ఈ పోస్ట్ కొద్ద గంటల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అది కాస్తా పోలీసుల దృష్టికి చేరడంతో పోస్ట్‌లో ఉన్న వివరాల ఆధారంగా టాక్సీని కనిపెట్టిన పోలీసులు సదురు టాక్సీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం అతన్ని విచారించగా సదురు విదేశీ యువతిని అంధేరీ ఈస్ట్ ప్రాంతం చుట్టూ 20 నిమిషాల పాటు తిప్పి మళ్లీ అక్కడికే తీసుకొచ్చి పక్కనే ఉన్న హోటల్ వద్ద వదిలేసినట్టు టాక్సీ డ్రైరవ్ ఒప్పుకున్నట్టు పోలీసులు తెలిపారు.

బిజినెస్ వాయిస్

# 2025లో బెస్ట్ సెల్లింగ్ ఫోన్ ఏదో తెలుసా?

## ఎందుకు అంత ఎగబడి కొన్నారంటే..?



2025లో ఐఫోన్ 16 ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. ఐఫోన్ 17 విడుదలైనప్పటికీ, సరసమైన ధర, అద్భుతమైన పనితీరు, దీర్ఘకాలిక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, మరియు ఐఫోన్‌కు ఉన్న క్రేజ్ కారణంగా ఐఫోన్ 16 అమ్మకాలు దూసుకుపోయాయి. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. బెస్ట్ సెల్లింగ్ ఫోన్ అనగానే.. చాలా మంది మిడ్ రేంజ్ ప్రైజ్ ఉన్న ఫోన్ అని అనుకొని ఉంటారు. కానీ 2025లో అత్యధికంగా అమ్ముడుపోయిన ఫోన్ ఏదో తెలుసా యాపిల్ ఐఫోన్ 16. ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నుండి ఇటీవలి నివేదిక ప్రకారం ఐఫోన్ 16 2025లో ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడైన స్మార్ట్‌ఫోన్‌గా నిలిచింది. యాపిల్, శామ్‌సంగ్ కలిసి ప్రపంచవ్యాప్తంగా మొత్తం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో 19 శాతం వాటా కలిగి ఉన్నాయి. మొత్తం మార్కెట్లో ఈ రెండు కంపెనీలు అత్యధిక వాటా కలిగి ఉండటం ఇది వరుసగా నాలుగో ఏడాది. ఇక ఫోన్ మోడల్స్ విషయానికి వస్తే.. మొత్తం 10 టాప్ సెల్లింగ్ ఫోన్స్‌లో యాపిల్ పది స్థానాల్లో ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. ఐఫోన్ 16 అగ్రస్థానంలో ఉంది. శామ్‌సంగ్ మిగిలిన మూడు స్థానాలను భర్తీ చేసింది. విచిత్రమేమిటంటే యాపిల్ ఐఫోన్ 17 సిరీస్‌ను సెప్టెంబర్ 2025లో లాంచ్ చేసింది. ఆ ఫోన్‌లు కూడా బాగానే అమ్ముడైంది. కానీ ఐఫోన్ 16 ను మాత్రం దాటలేకపోయింది. ఇప్పటికీ ఐఫోన్ 16 టాప్ గేర్‌లో దూసుకెళ్తోంది. దీని ధర ఇండియాలో రూ.69,900 నుండి ప్రారంభమవుతుంది. ఐఫోన్ 17 రిలీజ్ అయిన మొదటి 3 నెలల్లో ఐఫోన్ 16 కంటే 16 శాతం ఎక్కువ అమ్మకాలను నమోదు చేసింది. కానీ ఆ తర్వాత ఐఫోన్ 16 తన క్రేజ్‌ను నిలబెట్టుకుంది.

### ఐఫోన్ 16 క్రేజ్‌కి కారణాలు

ధర.. ఐఫోన్ 16 ప్రీమియం లుక్‌తో సరసమైన ధర దానికి అమ్మకాలకు ప్రధాన కారణం. ప్రో మోడల్స్, ఫ్లాగ్‌షిప్ ఆండ్రాయిడ్‌ల ధర చాలా ఎక్కువ. అదనంగా ఫెస్టివల్ డిస్కౌంట్లు, ట్రేడ్-ఇన్ ఆఫర్‌లు, క్యారియర్ డీల్‌లతో చాలా మంది ఈ ఫోన్‌ను కొన్నారు.

పనితీరు. ఎ18 చిప్‌తో ఊహ్త్రశీఅవ 16 ఏమాత్రం తగ్గదు. గేమ్‌లు, ఫోటోలు, స్ట్రీమింగ్, వర్క్ యాప్‌లు ఎన్ని వాడినా అద్భుతంగా పనిచేస్తుంది.


అప్డేట్లు.. ఐఫోన్‌ల గురించి అత్యుత్తమ విషయాలలో ఒకటి వాటి హ్యాండ్‌సెట్‌లకు దీర్ఘకాలిక సాఫ్ట్‌వేర్ మద్దతు ట్రాక్ రికార్డ్. ఐఫోన్ 16 రాబోయే సంవత్సరాల్లో ఊూా అప్డేట్లు, సెక్యూరిటీ పరిష్కారాలను పొందుతూనే ఉంటుంది. ఇది దీర్ఘకాలిక వినియోగానికి అనువైనదిగా చేస్తుంది.

ఐఫోన్‌కి ఉన్న క్రేజ్.. **iMessage, FaceTime, iCloud, AirPods, Apple Watch** వంటి ఫీచర్లు వినియోగదారులను ఆకట్టుకుంటాయి. మీరు పాత **iPhone** వాడుతున్నట్లయితే **iPhone** 16 ఇప్పటికీ భారీ ఖర్చు లేకుండా ఒక సూపర్ అప్‌గ్రేడ్ లాగా అనిపిస్తుంది. అలాగే చాలా మందికి ఐఫోన్ వాడాలనే క్రేజ్ కూడా ఈ ఫోన్ అమ్మకాలకు కారణం.

## అదిరిపోయే ఫీచర్లలో

# రాబోతున్న నథింగ్ ఫోన్ 4ఏ ప్రో..?

## ధర ఎంతో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!



నథింగ్ ఫోన్ 4ఎ ప్రో త్వరలో మార్కెట్‌లోకి రానుంది. సర్టిఫికేషన్ డేటాబేస్‌లో కనిపించిన ఈ హ్యాండ్‌సెట్ 5080 బ్యాటరీ, 50ఔ ఛార్జింగ్‌తో వస్తుందని తెలుస్తోంది. ఐపి65 రేటింగ్‌తో కూడిన ఈ ఫోన్ స్నాప్‌డ్రాగన్ 7 సిరీస్ చిప్‌సెట్, 12జీబీ రామ్‌తో అంచనా వేయబడింది. త్వరలోనే నథింగ్ ఫోన్ 4ఎ ప్రో వస్తుందనే ప్రచారం బలంగా జరుగుతోంది. అయితే కంపెనీ మాత్రం దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ హ్యాండ్‌సెట్ ఇప్పుడు సర్టిఫికేషన్ డేటాబేస్‌లో ఉన్నట్లు సమాచారం. దీంతో త్వరలోనే మార్కెట్‌లో లాంచ్ అవుతుందనే అభిప్రాయం టెక్ నిపుణుల నుంచి వినిపిస్తోంది. తాజాగా సర్టిఫికేషన్ డేటాబేస్ లిస్ట్‌లో నథింగ్ ఫోన్ 4ఎ ప్రో బ్యాటరీ సామర్థ్యం, వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ గురించి కూడా కొన్ని వివరాలు తెలుస్తున్నాయి. ఇది స్నాప్‌డ్రాగన్ 7 సిరీస్ చిప్‌సెట్, 12జీబీ రామ్‌తో వస్తుందని భావిస్తున్నారు. నథింగ్ ఫోన్ 4ఎ ప్రో గత సంవత్సరం విజయవంతమైన నథింగ్ ఫోన్ 3ఎ ప్రోకు అప్‌గ్రేడ్‌గా వస్తోంది. ఇంకా విడుదల కాని నథింగ్ స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు యూరోపియన్ యూనియన్, యూరోపియన్ ప్రొడక్ట్ రిజిస్ట్రీ ఫర్ ఎనర్జీ లేబులింగ్ వెబ్‌సైట్‌లో మోడల్ నంబర్ **A069P**తో లిస్ట్ అయింది. ఈ మోడల్ నంబర్ నథింగ్ ఫోన్ 4ఎ ప్రో అని టెక్ నిపుణులు భావిస్తున్నారు. 50ఔ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,080ఎంఎహెచ్ బ్యాటరీ దీనికి ఉందని లిస్టింగ్ చూపిస్తుంది. నథింగ్ ఫోన్ 4ఎ ప్రో బ్యాటరీ దాని ప్రారంభ సామర్థ్యంలో 80 శాతానికి చేరుకునే ముందు 1,400 ఛార్జింగ్ సైకిల్స్‌ను తట్టుకోగలదని లిస్టింగ్ చూపిస్తుంది. ఐపి65 రేటెడ్ బిల్డ్‌ను కూడా సూచిస్తుంది. ఇది ఎ నుండి ఇ స్కేల్‌లో మరమ్మతు చేయగలగడంలో జ రేటింగ్‌ను చూపుతుంది. నథింగ్ ఫోన్ 4ఎ ప్రో 12జీబీ రామ్, 256జీబీ స్టోరేజ్ మోడల్ ధర 540 డాలర్లు (మన కరెన్సీలో దాదాపు రూ.49,000) ఉంటుందని అంచనా. ఇది నలుపు, నీలం, గులాబీ, తెలుపు రంగుల ఎంపికలలో ప్రామాణిక ఫోన్ 4ఎతో పాటు అధికారికంగా అందుబాటులో ఉంటుందని చెబుతున్నారు. ఫోన్ 4ఎ ప్రో ఫోన్ 3ఎ ప్రో కంటే అప్‌గ్రేడ్‌లతో వచ్చే అవకాశం ఉంది. ఫోన్ 3ఎ ప్రో గత ఏడాది మార్చిలో ఇండియాలో 8జీబీ +128జీబీ ఆప్షన్ ధర రూ.27,999కి ప్రారంభించబడింది. దీనికి 6.7-అంగుళాల ాామీూాజుణ డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 7ం జెన్ 3 ఎస్ఐసి ఉన్నాయి. ఈ స్మార్ట్‌ఫోన్‌లో 50-మెగాపిక్సెల్ సామ్‌సంగ్ /1.56-అంగుళాల ప్రైమరీ రియర్ సెన్సార్, 50-మెగాపిక్సెల్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా, 8-మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ షూటర్‌తో కూడిన ట్రిపుల్ రియర్ కెమెరా యూనిట్ ఉంది.


## అక్షయ తృతీయ నాటికి

# బంగారం ధర అంత పెరుగుతుందా..?

అక్షయ తృతియ అనగానే టక్కున గుర్తొచ్చేది బంగారం. అవును ఈ రోజు చాలా మంది గోల్డ్ కొంటారు. అటు షాపులు సైతం ప్రత్యేక ఆఫర్లు ఇస్తుంటాయి. ప్రస్తుతం బంగారం ధర అంతకంతకూ పెరుగుతూ షాక్ ఇస్తుంది. మరి అక్షయ తృతియ నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయి..? పెరుగుతాయా..? తగ్గుతాయా..? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రోజులలో అక్షయ తృతీయ ఒకటి. అక్షయ అంటే తరిగిపోనిది అని అర్థం. ఈ రోజున చేసే ఏ శుభకార్యమైనా, కొనుగోలు చేసే ఏ వస్తువైనా అక్షయంగా వర్ధిల్లుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయితే 2026లో అక్షయ తృతీయ ఆధ్యాత్మికంగానే కాకుండా, ఆర్థికంగా కూడా ఒక సంచలనానికి వేదిక కాబోతోంది. పురాణాల ప్రకారం అక్షయ తృతీయకు ఎంతో మతపరమైన ప్రాముఖ్యత ఉంది. సత్యయుగం, త్రేతాయుగం ఈ రోజునే ప్రారంభమయ్యాయని చెబుతారు. విష్ణుమూర్తి అవతారమైన పరశురాముడు ఈ రోజే జన్మించారు. గంగా దేవి స్వర్గం నుంచి భూమికి అవతరించిన పుణ్యదినం కూడా ఇదే. మహాభారత కాలంలో పాండవులకు శ్రీకృష్ణుడు అక్షయ పాత్రను ప్రసాదించిన రోజు ఇది. అందుకే దీనిని అభుజ ముహూర్తం అంటారు. అంటే ఎలాంటి ముహూర్త బలం చూడకుండానే ఏ శుభకార్యాన్నైనా ప్రారంభించవచ్చు.

### ముహూర్తం - పూజ సమయాలు

ఈ ఏడాది అక్షయ తృతీయ ఏప్రిల్ 19, ఆదివారం నాడు రానుంది. ఆరోజు ఉదయం 10:49 గంటలకు తిథి ప్రారంభమవుతుంది. ఏప్రిల్ 20 ఉదయం 7.27 గంటలకు తిథి ముగుస్తుంది. ఉదయం 10:49 నుంచి మధ్యాహ్నం 12:20 గంటల వరకు పూజలకు మంచి సమయం అని పండితులు తెలిపారు. ఈ సమయంలో



చేసే దానధర్మాలు, పూజలు అత్యంత ఫలప్రదమని పండితులు సూచిస్తున్నారు.

### బంగారం ధరల షాక్: రూ. 2 లక్షల దిశగా?

అక్షయ తృతీయ అంటే బంగారం కొనుగోలుకు మారుపేరు. కానీ ప్రస్తుతం బంగారం ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతున్నాయి. ప్రస్తుత ధర 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ.1.69 లక్షల వద్ద ఉంది. పండుగ నాటికి పెరిగే విపరీతమైన డిమాండ్ కారణంగా తులం బంగారం ధర ఏకంగా రూ. 2 లక్షల మార్కును తాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ఒక గ్రాము బంగారమైనా కొనగలమా అన్న సందేహం సామాన్యుల్లో నెలకొంది.

### ధరలు తగ్గుతాయా..?

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఘర్షణలు ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. అమెరికాలో ట్రంప్ పరిపాలన తీసుకుంటున్న కొన్ని కఠిన నిర్ణయాలు సైతం మార్కెట్లను ప్రభావితం చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా శాంతి స్థాపన జరిగి, రాజకీయ సమీకరణాలు మారితే తప్ప ఈ ధరలు ఇప్పుడప్పుడే అదుపులోకి వచ్చేలా లేవని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా అక్షయ తృతీయ అనేది కేవలం సంపదను పెంచుకునే రోజు మాత్రమే కాదు, ఆధ్యాత్మిక శాంతిని పొందే పవిత్ర దినం. ఈ రోజున చేసే దానధర్మాలు జీవితంలో సౌఖ్యాన్ని, సౌభాగ్యాన్ని ఇస్తాయని కోట్లాది మంది నమ్మకం.

## తక్కువ పెట్టుబడి.. ఎక్కువ లాభం..

# పతంజలి స్టోర్ ఎలా ప్రారంభించాలో తెలుసా..?




ఆరోగ్యమే మహాభాగ్యం అన్న సూత్రంతో ఆయుర్వేద ఉత్పత్తులను సామాన్యుడికి చేరువ చేసిన సంస్థ పతంజలి. ప్రస్తుతం మార్కెట్లో పతంజలి ఉత్పత్తులకు ఉన్న విపరీతమైన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా స్టోర్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కంపెనీ మరింత సులభతరం చేసింది. మీరు కూడా మీ ప్రాంతంలో పతంజలి స్టోర్ తెరవాలనుకుంటున్నారా? ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆయుర్వేద ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా ఎఫ్.ఎమ్.సి.జి రంగంలో పతంజలి సంస్థ అద్భుతమైన వృద్ధిని సాధించి ప్రతి ఇంటికీ చేరువైంది. ఈ క్రమంలో పతంజలి స్టోర్ ప్రారంభించి లాభదాయకమైన వ్యాపారం చేయాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశం. మీ బడ్జెట్, అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి మూడు రకాలుగా ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు కనీసం 200 చదరపు అడుగుల స్థలం ఉంటే సరిపోతుంది. పతంజలి ఆసుపత్రులకు మధ్య తరహా విస్తీర్ణంలో వీటిని ఏర్పాటు చేయవచ్చు. మెగా స్టోర్‌లకు కనీసం 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ స్థాయిలో వీటిని నిర్వహించవచ్చు.

### పెట్టుబడి - సెక్యూరిటీ డిపాజిట్

పతంజలి స్టోర్ ప్రారంభించడానికి పెట్టుబడి వ్యయం మీరు ఎంచుకునే స్టోర్ రకాన్ని బట్టి మారుతుంది. చిన్న దుకాణం అయితే రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెట్టుబడి అవసరం. మెగా స్టోర్ అయితే సుమారు రూ.1 కోటి వరకు ఖర్చవుతుంది. మొత్తంగా రూ.5 లక్షల రీఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. ఇందులో రూ.2.5 లక్షలు దివ్య ఫార్మసీ పేరు మీద, మిగిలిన రూ.2.5 లక్షలు పతంజలి ఆయుర్వేద్ లిమిటెడ్ పేరు మీద డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో సమర్పించాల్సి ఉంటుంది.

### కావలసిన పత్రాలు

దరఖాస్తు చేసుకునే సమయంలో ఈ క్రింది పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి..

ఆధార్ కార్డ్, పాన్ కార్డ్

నివాస, దుకాణ చిరునామా పత్రాలు

సొంత స్థలమైతే దానికి సంబంధించిన పత్రాలు లేదా అద్దె ఒప్పందం

ప్రతిపాదిత దుకాణం లేదా ప్రాంగణం యొక్క స్పష్టమైన ఛాయాచిత్రాలు

దరఖాస్తు చేసుకునే విధానం

**ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్:** పతంజలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో పూర్తి చేయవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**రుసుము చెల్లింపు:** దరఖాస్తుతో పాటు రూ.300 రుసుము చెల్లించాలి.

**తనిఖీ:** మీరు దరఖాస్తు చేసిన తర్వాత కంపెనీ ప్రతినిధులు మీ స్థలాన్ని సందర్శించి తనిఖీ చేస్తారు.

**ఆమోదం, ఒప్పందం:** స్థలం, పత్రాలు సంతృప్తికరంగా ఉంటే కంపెనీ ఆమోదం తెలుపుతుంది. ఆ తర్వాత ఒప్పందం కుదుర్చుకుని స్టాక్ ఆర్డర్ చేయడం ద్వారా స్టోర్ ప్రారంభించవచ్చు. దరఖాస్తు సమర్పించిన తర్వాత ప్రక్రియ వేగంగా సాగాలంటే కంపెనీ సేల్స్ మేనేజర్‌ను సంప్రదించడం ఉత్తమం. తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం పొందాలనుకునే వారికి ఇది ఒక గొప్ప స్వయం ఉపాధి మార్గం.

# సామాన్యులు ఎగిరి గంతేసే వార్త.. త్వరలో తగ్గనున్న పెట్రోల్-డీజిల్ ధరలు!

దేశంలోని వాహనదారులకు త్వరలోనే గుడ్‌న్యూస్ అందబోతుంది. రాబోయే రోజుల్లో పెట్రోల్, డీజీల్ ధరలు తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఫిబ్రవరి 1, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ఈ ఏడాది కేంద్ర బడ్జెట్-2026ను ప్రవేశపెట్టున్నారు. ఈ క్రమంలో పెట్రోల్, డీజిల్‌లను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి. ఒక వేళ ఇదేకనుక నిజమైతే, ఇక దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా దిగిరానున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, 2026న పార్లమెంటులో కేంద్ర బడ్జెట్-2026ను ప్రవేశపెట్టనున్నారు. చరిత్రలో తొలిసారిగా, ఈ సారి ఆదివారం పార్లమెంటులో బడ్జెట్ సెషన్స్ జరగనున్నాయి. నిర్మల సమర్పించే ఈ బడ్జెట్ కోసం దేశవ్యాప్తంగా ప్రజలు, పరిశ్రమలు, పెట్టుబడిదారులు భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇది కేవలం వార్షిక ఆర్థిక ప్రణాళిక మాత్రమే కాదు.. ఇది రాబోయే సంవత్సరాలకు భారతదేశ ఆర్థిక దిశను నిర్దేశిస్తుంది.

### మోదీ నేతృత్వంలో మూడో బడ్జెట్

ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ ఇది. ఈసారి బడ్జెట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. 'అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంతో రూపొందుతున్న బడ్జెట్, ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక సమానత్వం, ఉద్యోగ సృష్టి, దీర్ఘకాలిక స్థిరత్వంపై దృష్టి సారిస్తుందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఆర్థిక అనిశ్చితి, సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, భౌగోళిక రాజకీయ పరిణామాల మధ్య, దేశీయ ఆర్థిక వ్యవస్థను రక్షించడంలో బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ క్రమంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై పన్నులు పెరిగే అవకాశం ఉందని, ఇది సామాన్యులపై భారం పడుతుందని వార్తలు వస్తున్నాయి.

### జిఎస్‌టి పరిధిలోకి పెట్రోల్, డీజిల్?

ఈ క్రమంలో బడ్జెట్‌లో చమురు, గ్యాస్ ధరలపై పన్ను చర్చనీయాంశంగా మారే అవకాశం ఉంది. ముడి చమురు, సహజ వాయువు, విమాన టర్బైన్ ఇంధనం లను జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని పరిశ్రమ వర్గాలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం, పెట్రోల్ డీజిల్ కేంద్ర ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర వాాకి లోబడి ఉన్నాయి. దీనితో మొత్తం పన్ను భారం 50-60 శాతానికి చేరుకుంటుంది. వీటిని 5% జిఎస్‌టి శ్లాబ్‌లో చేర్చినట్లయితే, పన్ను భారం తగ్గుతుంది. అలాగే ఇంధన ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి.

### పన్నులు పెరిగే ఆవకాశం!

అయితే, ప్రభుత్వానికి ఆదాయ లోటు వచ్చే ప్రమాదం ఉన్నందున పన్నులు పెరుగుతాయా అనే సందేహం కూడా లేకపోలేదు. అయితే, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కాబట్టి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే విధానాన్ని ఎంచుకుంటుందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు, జీఎస్టీ తక్కువ సేకరణకు పరిహారంగా రూ. 30,000 కోట్లు ఇవ్వవచ్చని అంచనా ఉండగా ఇది సాధారణ కుటుంబాలకు ప్రత్యక్ష ఉపశమనం కలిగించే అవకాశం ఉంది. చమురు పన్నులను నేరుగా పెంచడం కంటే, వాటిలో మార్పులు చేసే అవకాశం ఎక్కువగా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉన్న భారతదేశం, దేశీయ ఉత్పత్తిని 100 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచే లక్ష్యంతో ముందుకు సాగుతోందని. ఈ సందర్భంలో, బడ్జెట్ చమురు అన్వేషణ, ఉత్పత్తికి ప్రోత్సాహకాలను అందించే అవకాశం ఉంది. ఉదాహరణకు, కొత్త ప్రాజెక్టులకు పన్ను సెలవులు లేదా తక్కువ సుంకాలు ప్రకటించే అవకాశం ఉంది. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి అంతర్జాతీయ పరిణామాల కారణంగా ప్రపంచ చమురు ధరలు పెరిగితే, పన్నులు లేకుండా కూడా ప్రజల జేబులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అదే సమయంలో, ప్రభుత్వ క్లీన్ ఎనర్జీ విధానంలో భాగంగా గ్రీన్ హైడ్రోజన్, సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలకు సబ్సిడీలు పెరిగే అవకాశం ఉంది.

# మీ అరచేతిలో బడ్జెట్-2026 అప్‌డేట్స్..

## లైవ్ స్ట్రీమింగ్ ఇలా చూడండి..!




బడ్జెట్ వస్తున్న ప్రతీసారి "నాకేంటి లాభం" అని సామాన్యులు ఎదురు చూస్తుంటారు. ట్యాక్స్ రిలీఫ్‌లు ఉంటాయా? నిత్యవసర ధరల పెరుగుదలపై ప్రభావ మెంతా..? ఏయే రంగాలకు ఉపశమనం కలుగుతుంది. ఏ రంగాలపై బాదుడు తప్పదు అన్న ఆసక్తి ఉంటుంది. ఈసారి ద్రవ్యోల్బణం నుండి ఉపశమనం లభిస్తుందా లేదా జేబుపై భారం పెరుగుతుందా? టీవీ లైవ్ ద్వారా బడ్జెట్ అప్‌డేట్స్ తెలుసుకోండి.. బడ్జెట్ వస్తున్న ప్రతీసారి "నాకేంటి లాభం" అని సామాన్యులు ఎదురు చూస్తుంటారు. ట్యాక్స్ రిలీఫ్‌లు ఉంటాయా? నిత్యవసర ధరల పెరుగుదలపై ప్రభావమెంతా..? ఏయే రంగాలకు ఉపశమనం కలుగుతుంది. ఏ రంగాలపై బాదుడు తప్పదు అన్న ఆసక్తి ఉంటుంది. ఈసారి ద్రవ్యోల్బణం నుండి ఉపశమనం లభిస్తుందా లేదా జేబుపై భారం పెరుగుతుందా? అనేదానిపై దేశ వ్యాప్తంగా బడ్జెట్ ప్రసంగం కోసం ఎదురు చూస్తంటారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్ 2026పై అందరి దృష్టి నెలకొంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, ఉదయం 11 గంటలకు పార్లమెంటులో తన ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ఈ సారి బడ్జెట్‌పై సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు అందరూ భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇటీవలే జీఎస్టీని కేంద్రం తగ్గించడంతో .. ఇప్పుడు బడ్జెట్‌లోనూ ఊరటనిచ్చే అంశాలు ఉంటాయని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గతంలో ఫిబ్రవరి చివరి రోజున బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ అరుణ్ జైట్లీ ఆ సంప్రదాయాన్ని మార్చి ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. కానీ ఈసారి దేశచరిత్రలో తొలిసారిగా ఆదివారం నాడు ప్రవేశపెడుతండడం గమనార్హం. బడ్జెట్ రోజున టీవీలో ప్రత్యక్ష ప్రసారం చూడలేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్‌లోనే బడ్జెట్‌ను ప్రత్యక్షంగా చూడొచ్చు.

**బడ్జెట్ కాపీని ఇలా డౌన్‌లోడ్ చేసుకోండి**

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తయిన వెంటనే ప్రభుత్వం బడ్జెట్‌ను డిజిటల్ ఫార్మాట్‌లో అందుబాటులో ఉంచుతుంది. మీరు అధికారిక వెబ్‌సైట్ indiabudget.gov.inని సందర్శించి బడ్జెట్ కాపీలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్‌లో PDF ఫార్మాట్‌లో బడ్జెట్ కాపీలు అందుబాటులో ఉంటాయి. బడ్జెట్‌కు ముందు, జనవరి 29న పార్లమెంటులో 2026-27 ఆర్థిక సర్వేను సమర్పించారు. ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక వ్యవహారాల శాఖ ఆర్థిక విభాగం రూపొందించిన ఈ సర్వే 2025-26లో ఆర్థిక పనితీరును సమీక్షిస్తుంది.తదుపరి ఆర్థిక సంవత్సరానికి ఒక అంచనాను అందిస్తుంది.

# శ్రీవారి సన్నిధిలో ఫోటో షూట్..


## క్షమాపణ చెప్పిన కొత్తజంట



తిరుమల శ్రీవారి ఆలయం ముందు ఫోటో షూట్ చేసుకొని భక్తుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న కొత్త జంట తమ తప్పు తెలుసుకొని టీటీడీకి క్షమాపణలు చెప్పింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు జరగవని స్పష్టం చేశారు. మూడు రోజుల క్రితం తిరుమలలోని టిటిడి కళ్యాణ వేదికలో పెళ్లి చేసుకున్న ఈ జంట శ్రీవారి ఆలయం ముందు ఫోటోషూట్ చేసుకున్నారు. దీంతో కొత్త జంత తీరుపై భక్తులు తీవ్ర విమర్శలు చేశారు. దీంతో వాళ్లు తమ తప్పు తెలుసుకొని టీటీడీకి క్షమాపణ చెప్పారు. తిరువణ్ణామలైకి చెందిన తిరుమాల్, గాయత్రీ దంపతులు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ వేదికలో ఈ నెల 28 న వివాహం చేసుకున్నారు. పెళ్లి చేసుకున్న తరువాత కళ్యాణ వేదిక నుంచి శ్రీవారి ఆలయం వద్దకు పసుపు బట్టలతోనే చేరుకున్న దంపతులు ఫోటోలకు ఫోజులిచ్చారు. కెమెరామెన్ల వెంట పెట్టుకుని వచ్చిన దంపతులు కాస్తా శృతి మించారు. ఆలయ ప్రాంగణంలో ఫోటోగ్రఫీ చేయరాదనే నిబంధన ఉన్నా కొత్తజంట తీసుకున్న ఫోటోలు, ఫోజులు అక్కడనున్న భక్తుల కంట పడింది. సెక్యూరిటీ సిబ్బంది గమనించకపోవడంతో ఆ వీడియోలు కాస్తా మీడియాకు చేరాయి. దీనిపై స్పందించిన టిటిడి సెక్యూరిటీ ఆ జంట వివరాలపై ఆరా తీసింది. తిరువణ్ణామలైకి చెందిన తిరుమాల్, గాయత్రీ దంపతులుగా గుర్తించింది. శ్రీవారి ఆలయం ముందు ఫోటోషూట్ చేయరాదన్న విషయం ముందుగా తెలియకపోవడంతో అనుకోకుండా కొన్ని ఫోటోలు తీసినట్లు తెలుసు కున్నారు. అయితే, ఇది ఆలయ నియమాలకు విరుద్ధమని తెలిసిన వెంటనే, ఆ ఫోటోలను పూర్తిగా తొలగించినట్లు స్పష్టం చేశారు. ఈ అనుకోని తప్పు పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆ జంట భక్తులను, టీటీడీ అధికారులను క్షమాపణలు కోరింది. తాము చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తంగా, శ్రీవారి సేవ ద్వారా సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఇందుకు అవకాశం ఇవ్వాలని కోరింది. భక్తిసేవ ద్వారా తమ తప్పును పరిహరించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసింది. ఆలయ సంప్రదాయాలు, నియమాలు ప్రతి భక్తుడూ తప్పనిసరిగా గౌరవించాల్సినవేనని, ఈ ఘటనతో గుణపాఠం నేర్చుకున్నామని దంపతులు పేర్కొన్నట్లు టీటీడీ ప్రకటనలో పేర్కొంది.

# కాఫీ తోటలో దీన్ని అంతర పంటగా వేశాడు..

## ఇంకేముందే డబ్బులే డబ్బులు..




మన్యం జిల్లాలో కాఫీ సాగుతో పాటు మిరియాల అంతర పంట గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచుతోంది. శతాబి గ్రామ రైతు లచ్చయ్య తన కాఫీ తోటలో మిరియాలను సాగుచేస్తూ ఏటా రూ.40-50 వేల నికర లాభం ఆర్జిస్తున్నాడు. కాఫీ చెట్ల నీడన పెరిగే మిరియాలకు మంచి డిమాండ్ ఉండటంతో, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు వస్తున్నాయి. ఇది గిరిజన రైతుల ఆర్థిక స్థితికి కొత్త మార్గం. రాష్ట్రంలో కాఫీ పంటలకు అరకు ప్రసిద్ధి. అంతే ధీటుగా ఇప్పుడు మన్యం జిల్లా కూడా కాఫీ సాగు విస్తీర్ణంను పెంచుకుంటుంది. మన్యం జిల్లా పాచిపెంట మండలంలోని అనంతగిరి సరిహద్దు ప్రాంతాల్లో ఈ సాగు వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా కాఫీ తోటల సాగు పెరుగుతున్న నేపథ్యంలో అంతేస్థాయిలో అంతర పంటగా మిరియాల సాగు కూడా అక్కడి రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తుంది. శతాబి గ్రామానికి చెందిన సార లచ్చయ్య అనే రైతు కాఫీ తోటలో అంతర పంటగా మిరియాల సాగు చేస్తూ సిరులు పండిస్తున్నాడు. లచ్చయ్య గతంలో బంధువుల ఇంటికి వెళ్లిన సందర్భంగా అక్కడ నుంచి వస్తూ వస్తూ వందకు పైగా మిరియాల తీగలను తీసుకొచ్చి తనకున్న నాలుగు ఎకరాల కాఫీ తోటలో నీడనిచ్చే సిల్వర్ చెట్ల మొదళ్ల వద్ద వాటిని నాటారు. సహజ పరిస్థితుల కారణంగా కొన్ని తీగలు ఎండిపోగా, ప్రస్తుతం 40 నుంచి 50 వరకు ఆరోగ్యంగా ఎదిగాయి. గత మూడేళ్లుగా ఈ మొక్కల నుంచి స్థిరమైన దిగుబడి లభిస్తోంది. ఒక్కో మిరియాల మొక్క ద్వారా సుమారు కిలోన్నర వరకు గింజలు వస్తుండగా, గత ఏడాది మొత్తం 60 కిలోల వరకు ఉత్పత్తి సాధించారు. శతాభికి లోతేరు వారపు సంత సమీపంలో ఉండటంతో మార్కెట్ సమస్య కూడా లేకుండా కిలోకు రూ.1000 వరకు ధర లభిస్తుండగా, గిరిజన రైతులకు మాత్రం రూ.800 చొప్పున విక్రయిస్తున్నారు. అన్ని ఖర్చులు పోనూ లచ్చయ్యకు ఏటా రూ.40 వేల నుంచి రూ.50 వేల వరకు నికర లాభం వస్తోంది. సముద్ర మట్టానికి సుమారు 930 మీటర్ల ఎత్తులో ఉన్న శతాబి గ్రామం మిరియాల సాగుకు అనుకూలంగా మారిందని రైతులు చెబుతున్నారు. నవంబర్‌లో పూత ప్రారంభమై, జనవరి నాటికి పంట చేతికందుతుందని లచ్చయ్య చెప్తున్నాడు. ఇలాంటి రైతులకు ఐటీడీఏ సహకారం లభిస్తే మార్కెటింగ్ మరింత మెరుగవుతుందని స్థానిక రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే అటవీ ప్రాంతంలో పండుతున్న పంటలకు నాణ్యత ఆధారంగా జీసీసీ అధికారులు. ఈ విధమైన అంతర పంటల సాగు గిరిజన ప్రాంతాల్లో ఆదాయ వనరులు పెంచేందుకు దోహదపడుతుందని, అధికారులు కూడా రైతులకు ఇలాంటి పంటల పై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహిస్తే మరింత ఆదాయం పొంది రైతుల ఇంట సిరులు పండుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# మార్కెట్ ధర కంటే తక్కువే..

## శ్రీవారి గోల్డ్, సిల్వర్ డాలర్లకు భారీ డిమాండ్




తిరుమలలో శ్రీవారి బంగారు, వెండి డాలర్లకు డిమాండ్ పెరిగింది. బులియన్ మార్కెట్‌లో రోజురోజుకు పరుగులు పెడుతున్న బంగారు, వెండి ధరలతో కొండపై డాలర్స్ గిరాకీ నెలకొంది. తిరుమలలో వారానికో రోజు మాత్రమే ధర నిర్ణయిస్తున్న టీటీడీ మార్కెట్‌లో కంటే తక్కువగా బంగారు ధర ఉండడంతో కొనుగోలుకు డిమాండ్ పెరిగింది. తిరుమలలో శ్రీవారి బంగారు, వెండి డాలర్లకు డిమాండ్ పెరిగింది. బులియన్ మార్కెట్‌లో రోజురోజుకు పరుగులు పెడుతున్న బంగారు, వెండి ధరలతో కొండపై డాలర్స్ గిరాకీ నెలకొంది. తిరుమలలో వారానికో రోజు మాత్రమే ధర నిర్ణయిస్తున్న టీటీడీ మార్కెట్‌లో కంటే తక్కువగా బంగారు ధర ఉండడంతో కొనుగోలుకు డిమాండ్ పెరిగింది. తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండము వద్ద ఉన్న కౌంటర్‌లో బంగారు వెండి డాలర్లను టీటీడీ విక్రయిస్తోంది. 10,5,2 గ్రాముల శ్రీవారి బంగారు డాలర్లు, 50,10,5 గ్రాముల వెండి డాలర్లను టిటిడి విక్రయిస్తోంది. ఈ వారం శ్రీవారి బంగారు, వెండి డాలర్ల ధరలను నిర్ణయించిన టిటిడి మార్కెట్‌లో ఉన్న బంగారు వెండి ధరలకంటే తక్కువగా ధరలు నిర్ణయించింది.

**శ్రీవారి డాలర్లకు డిమాండ్ ఎందుకు పెరిగిందంటే..?**

10 గ్రాముల 22 క్యారెట్ల శ్రీవారి బంగారు డాలర్ ధర +టూతో కలిపి రూ. 1,55,855 గా నిర్ధారించి విక్రయాలు జకరుపుతోంది. ఇక 5 గ్రాముల శ్రీవారి బంగారు డాలర్ ధర రూ. 78,801, 2 గ్రాముల బంగారు డాలర్ ధర రూ. 32,429 లు నిర్ణయించి అమ్మకాలు సాగిస్తోంది. మరోవైపు 50 గ్రాముల శ్రీవారి వెండి ధర రూ. 19,818, 10 గ్రాముల వెండి డాలర్ ధర రూ 4,095, 5 గ్రాముల వెండి డాలర్ ధర రూ 2,127లు నిర్ణయించిన టిటిడి ఈ మేరకు భక్తులకు శ్రీవారి డాలర్లను అందుబాటులో ఉంచింది. ఇక ఈ రోజు ఉదయం ఆన్ లైన్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ బంగారు ధర రూ. 1,73,40 ఉండటంతో శ్రీవారి డాలర్లకు గిరాకీ పెరిగింది. 10 గ్రాముల బంగారు ధర మార్కెట్‌లో కంటే దాదాపు రూ. 15 వేలు తక్కువ ధరకే శ్రీవారి డాలర్ దొరుకుతుండడం, మరోవైపు కూలీ, తరుగు జీఎస్టీతో పాటు టీటీడీ అమ్ముతున్న డాలర్లను మరింత తక్కువ ధరకే భక్తులు కొనుగోలు చేస్తున్నారు. భక్తులకు ఒక్కొక్కరికి ఒక్కటి మాత్రమే విక్రయిస్తోంది. భక్తుల పేరు, పాన్ కార్డు, ఫోన్ నెంబర్‌లను తీసుకుని తక్కువ ధరకే టీటీడీ శ్రీవారి డాలర్ల విక్రయిస్తుండడం పట్ల భక్తుల్లో ఆనందం వ్యక్తమౌతోంది. అయితే టీటీడీకి మాత్రం బంగారు వెండి ధరలు దోబూచులాడుతుండడం, ధరల తేడాతో డాలర్ల అమ్మకాలతో టీటీడీ లాభం పొందలేక పోతోంది.

# ఎంత కష్టమొచ్చిందో పాపం..

## పుట్టిన రెండ్రోజులకే పాపను దూరం చేసుకున్న తల్లి.. అంతలోనే



ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో బిడ్డను పోశించే శక్తిలేక.. పుట్టిన రెండ్రోజులకే పాపను మరొకరికి అప్పగించారు తల్లిదండ్రులు. అప్పటికే ముగ్గురు సంతానం ఉండగా నాలుగో సంతానం కూడా ఆడబిడ్డ అవడంతో పొత్తిల్లోనే బిడ్డను దూరం చేసుకున్నారు. పసికందును వేరొకరికి అప్పగించి హాస్పిటల్లో చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడంతో హాస్పిటల్స్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు బిడ్డను స్వాధీనం చేసుకొని మళ్లీ తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. అనంతపురం జిల్లా కంబదూరు మండలం నూతిమడుగుకు చెందిన సూరి, శివలక్ష్మి ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఉపాధి కోసం కొన్నేళ్ల క్రితమే అనంతపురం పట్టణానికి వచ్చి సూరి, శివలక్ష్మి దంపతులు నివాసం ఉంటున్నారు. టమోటా బండిలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అప్పటికే ఇద్దరు ఆడబిడ్డలు, ఒక మగ బిడ్డ ఉన్న సూరి, శివలక్ష్మి దంపతులకు తాజాగా మరో ఆడబిడ్డ జన్మించింది. ఆర్థిక ఇబ్బందులతో పుట్టిన ఆడబిడ్డను పోషించలేమని భావించిన దంపతులు.. తమకు పరిచయస్తుల ద్వారా పరిచయమైన హిందూపురం పట్టణానికి చెందిన షేక్ సెహతాజ్‌కు రెండు రోజుల పసికందును అప్పగించాడు. తర్వాత హాస్పిటల్ నుంచి వెళ్లిపోయారు. అయితే డిశ్చార్జ్ చేయకుండానే హాస్పిటల్‌లో తల్లి శివలక్ష్మి, ఆడ శిశువు కనిపించడంతో హాస్పిటల్ సిబ్బంది టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో టూ టౌన్ పోలీసులు మొదట సూరి, శివలక్ష్మి దంపతుల ఇంటికి వెళ్లి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. పోషించే శక్తి లేక తమ బిడ్డను వేరొకరికి అప్పగించామని తల్లిదండ్రులు చెప్పారు. డెలివరీ అయిన రెండు రోజులకే ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చేయడంతో బాలింత శివలక్ష్మి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆమెను తిరిగి ఆసుపత్రిలో చేర్పించారు పోలీసులు. అలాగే ఎవరికైతే బిడ్డను అప్పగించారో వారి దగ్గర నుంచి ఆడ శిశువును తీసుకొచ్చిన పోలీసులు తల్లి శివలక్ష్మి ఒడికి చేర్చారు. నిజంగానే సూరి శివలక్ష్మి దంపతుల ఆర్థిక పరిస్థితి బాగాలేదని అందుకే నాలుగవ బిడ్డను వేరొకరికి అప్పగించినట్లు విచారణలో తెలిసిందంటున్నారు పోలీసులు. బిడ్డను తల్లి ఒడికి చేర్చడమే కాకుండా ఆర్థిక పరిస్థితి బాగాలేని సూరి, శివలక్ష్మి కుటుంబాన్ని ఆదుకుంటామంటున్నారు అనంతపురం టూ టౌన్ పోలీసులు.

క్రీడా వాయిస్

# పీటీ ఉష కుటుంబంలో విషాదం..

## ఫోన్ చేసి సంతాపం తెలిపిన ప్రధాని మోదీ



భారత క్రీడా దిగ్గజం, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె భర్త వి.శ్రీనివాసన్ (67) శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ వార్త తెలిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పీటీ ఉషకు ఫోన్ చేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పీటీ ఉష భర్త వి.శ్రీనివాసన్ శుక్రవారం తెల్లవారుజామున తన నివాసంలో ఆకస్మికంగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను దగ్గర్లోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, ఫలితం లేకుండా పోయింది. వైద్యులు పరీక్షించి ఆయన అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. గత కొంతకాలంగా ఆయన వయస్సు సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. శ్రీనివాసన్ మృతితో కేరళలోని వారి నివాసం వద్ద విషాద ఛాయలు అలముకున్నాయి. కేంద్ర ప్రభుత్వ మాజీ ఉద్యోగి అయిన శ్రీనివాసన్, పీటీ ఉష క్రీడా జీవితంలోనే కాకుండా ఆమె రాజకీయ ప్రస్థానంలోనూ వెన్నెముకగా నిలిచారు. ఉష సాధించిన ఎన్నో అంతర్జాతీయ పతకాల వెనుక ఆయన ప్రోత్సాహం ఎంతో ఉంది. ఆమె పరుగుల రాణిగా ఎదిగే క్రమంలో ప్రతి అడుగులోనూ ఆయన తోడుగా ఉండేవారు. క్రీడా ప్రపంచంలో ఆయనను పీటీ ఉషకు పిల్లర్ ఆఫ్ సపోర్ట్ అని పిలుచుకుంటారు. ఈ దంపతులకు ఉజ్వల్ అనే కుమారుడు ఉన్నాడు. శ్రీనివాసన్ మరణ వార్త తెలియగానే ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. పీటీ ఉషకు ఫోన్ చేసి ఆమెను పరామర్శించారు. కష్టకాలంలో ఆమెకు, ఆమె కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ ప్రధాని తన సానుభూతిని వ్యక్తం చేశారు. క్రీడా రంగంలో ఆమె సేవలకు శ్రీనివాసన్ అందించిన సహకారాన్ని కూడా ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకుంటున్నారు. కేరళ ముఖ్యమంత్రి, పలువురు క్రీడా ప్రముఖులు కూడా ఆయన మృతికి నివాళు లర్పించారు. శ్రీనివాసన్ కేవలం ఒక భర్తగానే కాకుండా, ఉష అకాడమీ కార్యకలాపాల్లో కూడా చురుగ్గా పాల్గొనేవారు. భావి క్రీడాకారులను తీర్చిదిద్దడంలో ఉషమ్మకు ఆయన ఎంతో సహాయపడేవారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు క్రీడాకారులు, రాజకీయ నాయకులు భారీగా తరలివస్తున్నారు. ఒక నిశ్శబ్ద శ్రామికుడిలా ఉషమ్మ విజయంలో భాగస్వామి అయిన శ్రీనివాసన్ మరణం క్రీడా లోకానికి తీరని లోటని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వామ్మో.. భారీగా పెరిగిన

# టీ20 ప్రపంచకప్ 2026 ప్రైజ్ మనీ..

### విజేతకు దక్కేది ఎంతంటే?




## 20 శాతం పెరిగిన ప్రైజ్ మనీ.. ఎంతో తెలుసా?

టీ20 ప్రపంచకప్ 2026 కోసం అన్ని జట్లు రెడీ ఉన్నాయి. ఫిబ్రవరి 7 నుంచి ఈ మెగా టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది ప్రైజ్ మనీ ఎంతో తెలుసుకోవాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచకప్ 2026 కోసం సర్వం సిద్ధమైంది. ఈ క్రమంలో భారత్, శ్రీలంక దేశాలు పూర్తి సన్నద్ధం చేశాయి. ఫిబ్రవరి 7 నుంచి మొదలుకానున్న ఐసీసీ మెగా ఈవెంట్ కోసం ప్రైజ్ మనీని భారీగా పెంచినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆ వివరాలు ఏంటో ఓసారి చూద్దాం.. 2024 ఎడిషన్‌తో పోలిస్తే ఈసారి మొత్తం ప్రైజ్ పూల్‌ను సుమారు 20 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గతంలో మొత్తం ప్రైజ్ పూల్ వి11.25 మిలియన్లుగా ఉండగా, ఇప్పుడు దానిని వి13.5 మిలియన్లకు (సుమారు రూ. 120.37 కోట్లు) పెంచినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. విజేతగా నిలిచే జట్టుకు దక్కే నగదు కూడా భారీగా పెరిగింది.

**పెరిగిన నగదు బహుమతులు..**

క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన టీ20 ఫార్మాట్‌లో జరగబోయే ఈ మెగా టోర్నీ కోసం ఐసీసీ బడ్జెట్‌ను పెంచింది. 2024లో విజేత జట్టుకు వి2.45 మిలియన్లు (సుమారు రూ. 20.42 కోట్లు) లభించగా, 2026లో ఛాంపియన్‌గా నిలిచే జట్టు ఏకంగా వి3 మిలియన్ల (సుమారు రూ. 27.48 కోట్లు) నగదును సొంతం చేసుకోనుంది.

**ఫైనలిస్టులకు ఎంత దక్కుతుంది?**

రన్నరప్ (ద్వితీయ స్థానం) గా నిలిచే జట్టు కూడా తక్కువ ఏమీ కాదు. రన్నరప్ జట్టుకు వి1.6 మిలియన్ల (సుమారు రూ. 14.65 కోట్లు) నగదు బహుమతిగా అందుతుంది. అంటే ఫైనల్ చేరిన రెండు జట్లు కోట్లలో నగదును తీసుకెళ్లనున్నాయి.

**సెమీఫైనలిస్టులు, ఇతర జట్లు..**

సెమీఫైనల్‌లో ఓడిపోయిన రెండు జట్లకు ఒక్కొక్కదానికి వి7,90,000 (సుమారు రూ. 7.23 కోట్లు) లభిస్తాయి. అలాగే టోర్నీలో 5 నుంచి 12వ స్థానాల మధ్య (సూపర్ 8 నుంచి నిష్క్రమించే జట్లు) నిలిచే జట్లకు ఒక్కొక్కదానికి వి3,80,000 (సుమారు రూ. 3.48 కోట్లు) అందుతాయి. గ్రూప్ దశలోనే వెనుదిరిగే (13 నుంచి 20 స్థానాలు) జట్లకు కూడా కనీస భాగస్వామ్య రుసుము కింద వి2,50,000 (సుమారు రూ. 2.29 కోట్లు) లభించనున్నాయి. ఈ భారీ ప్రైజ్ మనీ పెంపు కేవలం పెద్ద జట్లకే కాకుండా, చిన్న జట్లకు (ఉగాండా, నమీబియా వంటివి) కూడా ఆర్థికంగా ఎంతో ఊరటనిస్తుంది. టోర్నీలో పాల్గొనడం వల్ల వచ్చే ఆదాయం ఆయా దేశాలలో క్రికెట్ అభివృద్ధికి తోడ్పడుతుంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న ఈ మెగా సమరంలో టైటిల్ గెలిచి రూ. 27 కోట్లను ఏ జట్టు సొంతం చేసుకుంటుందో చూడాలి.!

# ఆఖరి పోరులో టీమిండియా విలన్‌పై వేటు..

## టీ20 ప్రపంచకప్ ప్లేయింగ్ 11తో బరిలోకి..?






భారత్, న్యూజిలాండ్ మధ్య టీ20 సిరీస్ ఆఖరి అంకానికి చేరుకుంది. తిరువనంతపురంలో జరగనున్న 5వ టీ20 మ్యాచ్ టీమిండియాకు కీలకమని భావిస్తున్నారు. ప్రపంచకప్‌నకు ముందు సరైన తుది జట్టును ఎంపిక చేసుకోవడంపై భారత్ దృష్టి సారించింది. నాలుగో మ్యాచ్‌లో ప్రయోగాలు విఫలమవడంతో, ఈ మ్యాచ్‌లో బలమైన జట్టుతో బరిలోకి దిగే అవకాశం ఉంది. భారత్, న్యూజిలాండ్ మధ్య ఉత్కంఠగా సాగుతున్న టీ20 సిరీస్ చిట్టచివరి అంకానికి చేరుకుంది. తిరువనంతపురంలో జరగనున్న ఐదవ, ఆఖరి టీ20 మ్యాచ్, సిరీస్ ఫలితం కంటే కూడా టీమిండియా ప్రపంచకప్ సన్నాహకాలకు అత్యంత కీలకం కానుంది. భారత్ ఇప్పటికే సిరీస్‌ను 3-1 తేడాతో కైవసం చేసుకున్నప్పటికీ, నాలుగో మ్యాచ్‌లో ఎదురైన ఓటమి టీం మేనేజ్‌మెంట్‌ను పునరాలోచింపజేసింది. టీ20 ప్రపంచకప్‌నకు ముందు తమ ఆధిక్యాన్ని 4-1కి పెంచుకోవడంతో పాటు, తమ పర్ఫెక్ట్ ప్లేయింగ్ ఎలెవెన్‌ను కనుగొనడానికి భారత్ ఈ మ్యాచ్‌ను ఒక అవకాశంగా చూస్తోంది. నాలుగో మ్యాచ్‌లో టీమిండియా చేసిన ప్రయోగాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ఐదుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో బరిలోకి దిగడం వల్ల బ్యాటింగ్ డెప్త్ తగ్గింది. కీలకమైన ఛేజింగ్‌లో టీమిండియా తడబడింది. ఈ అనుభవంతో, ఆఖరి మ్యాచ్‌లో సరైన, బలమైన జట్టుతోనే భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది. ప్రపంచకప్‌నకు ముందు తుది జట్టుపై స్పష్టత రావడానికి ఇది చివరి అవకాశం కావడంతో, ఫస్ట్ ఛాయిస్ ఆటగాళ్లతోనే భారత్ మైదానంలోకి దిగనుంది. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ బరిలోకి దిగుతారని అంచనా. అభిషేక్ శర్మ దూకుడు మీదున్నా, రెండు మ్యాచ్‌లలో డకౌట్ అవ్వడం, మరో రెండు మ్యాచ్‌లలో హాఫ్ సెంచరీలు సాధించడం అతని ఫామ్‌కు అద్దం పడుతుంది. తిరువనంతపురంలో అతనిపై భారీ అంచనాలున్నాయి. అయితే, సంజూ శాంసన్ ఫామ్ టీం మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. టీ20 ప్రపంచకప్‌లో ఆత్మవిశ్వాసంతో ఆడాలంటే శాంసన్ ఈ మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంది. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న ఇషాన్ కిషన్ తిరువనంతపురంలో తిరిగి జట్టులోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్, ఐదో స్థానంలో పేస్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఆడతారు. పరిస్థితిని బట్టి శివం దూబే, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లకు అవకాశం దక్కవచ్చు. బౌలింగ్ విభాగంలోనూ కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. గత రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అక్షర్ పటేల్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. గత మ్యాచ్‌లో భారీగా పరుగులు సమర్పించిన హర్షిత్ రాణాను కొనసాగిస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. వరుసగా రెండు మ్యాచ్‌లు ఆడిన బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్‌లలో ఒకరికే అవకాశం దొరకవచ్చు. వరుణ్ చక్రవర్తి స్పిన్ అటాక్‌లో కీలకంగా మారనున్నాడు. యువ పేసర్ అర్షదీప్ సింగ్ పైన కూడా అంచనాలు నెలకొన్నాయి. అయితే, శ్రేయస్ అయ్యర్‌కు మాత్రం మరోసారి నిరాశ తప్పేలా లేదు. అతను టీ20 ప్రపంచకప్ జట్టులో లేకపోవడంతో, కివీస్‌తో మ్యాచ్‌లలో అతనికి అవకాశాలు లభించడం లేదు. ఇషాన్ కిషన్ తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నందున, టీం మేనేజ్‌మెంట్ అయ్యర్ వైపు చూడటం లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా, తిరువనంతపురంలో భారత తుది జట్టు కూర్పుపై అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రపంచకప్‌కు ముందు ఈ మ్యాచ్ టీమిండియాకు ఒక కీలకమైన పరీక్ష వంటిది.

# టీమిండియాకు భారీ ఊరట..




**టీ20 వరల్డ్ కప్‌నకు ముందే కోలుకున్న స్టార్ ప్లేయర్.. దబిడ దిబిడే ఇక..**

టీ20 ప్రపంచకప్ 2026 సమరానికి ముందు భారత జట్టుకు శుభవార్త అందింది. గాయంతో సతమతమవుతున్న స్టార్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ వేగంగా కోలుకుంటున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇప్పటికే పునరావాసం పొందుతున్న ఆయన, తాజాగా బ్యాటింగ్ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా సైడ్ స్ట్రెయిన్ గాయానికి గురైన వాషింగ్టన్ సుందర్, ప్రస్తుతం కోలుకునే ప్రక్రియలో ఉన్నాడు. తాజా నివేదికల ప్రకారం, ఆయన ఇప్పటికే బ్యాటింగ్ ప్రారంభించినట్లు తెలుస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో బౌలింగ్ కూడా మొదలుపెట్టనున్నాడు. స్వల్పంగా ఎముక చిట్లినట్లు మొదట గుర్తించినప్పటికీ, అది పెద్ద సమస్య కాదని, షెడ్యూల్ ప్రకారమే నయమవుతుందని వైద్య నిపుణులు ధృవీకరించారు. సూపర్ 8 లక్ష్యంగా వ్యూహాలు.. ఫిబ్రవరి 7న అమెరికాతో జరగనున్న తొలి మ్యాచ్‌కు సుందర్ అందుబాటు లో ఉండటం అనుమా నమే అయినప్పటికీ, మేనేజ్మెంట్ ఆయనను జట్టుతోనే ఉంచాలని నిర్ణ యించింది. జట్టులో ఉన్న ఏకైక స్పెషలిస్ట్ ఆఫ్-స్పిన్నర్ కావడంతో, టోర్నీ సెకండాఫ్ (సూపర్ 8)లో ఆయన పాత్ర అత్యంత కీలకం కానుంది. ముఖ్యంగా ప్రత్యర్థి జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉన్నప్పుడు పవర్ ప్లేలో సుందర్ బౌలింగ్ టీమ్ ఇండియాకు ప్రధాన అస్త్రం. తిలక్ వర్మ ఫిట్‌నెస్ అప్‌డేట్.. మరోవైపు యువ బ్యాటర్ తిలక్ వర్మ కూడా పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్ టీ20 సిరీస్ ముగిసిన తర్వాత ముంబైలో జట్టుతో కలిసే అవకాశం ఉంది. ప్రపంచకప్ కంటే ముందు జరిగే రెండు వార్మప్ మ్యాచ్‌లకు ఆయన అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. వైద్య సిబ్బంది క్లియరెన్స్ ఇచ్చిన వెంటనే తిలక్ వర్మ వరల్డ్ కప్ సన్నాహాల్లో పాల్గొంటాడు. జట్టు సమతుల్యతలో సుందర్ కీలకం.. వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ మధ్య ఓవర్లలో రాణిస్తున్నా, పవర్ ప్లేలో పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీయగల సామర్థ్యం వాషింగ్టన్ సుందర్ సొంతం. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో ఆయన అందించే బ్యాటింగ్ లోతు జట్టుకు అదనపు బలాన్నిస్తుంది. రియాన్ పరాగ్ ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో, సుందర్ 100 శాతం ఫిట్‌గా లేకపోయినా ఆయనను జట్టులో కొనసాగించడానికి మేనేజ్మెంట్ సిద్ధంగా ఉంది. బీసీసీఐ వైద్య బృందం సుందర్ విషయంలో ఎటువంటి తొందరపాటు ప్రదర్శించడం లేదు. అధికారిక వార్మప్ మ్యాచ్‌లు మిస్ అయినా, టోర్నీ ప్రారంభం నాటికి ఆయన జట్టుతో కలుస్తారు. సూపర్ 8 వంటి హై-స్టేక్స్ మ్యాచుల్లో సుందర్ ఉనికి భారత్‌కు కలిసొచ్చే అంశం.




# కొట్టాల్సినప్పుడే కొట్టాలి.. మా వాళ్లు ఎప్పుడూ ఇంతే..

## పాక్ మాజీ ప్లేయర్ విమర్శలు

టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే క్రికెట్ ప్రపంచంలో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ నుంచి పాకిస్థాన్ తప్పుకుంటుందా? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. పాక్ మాజీ దిగ్గజం రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే క్రికెట్ ప్రపంచంలో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న ఈ మెగా టోర్నీ నుంచి పాకిస్థాన్ తప్పుకుంటుందా? లేదా? అనే ఉత్కంఠ కొనసాగుతుండగానే.. పాక్ మాజీ దిగ్గజం రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఇప్పుడు తప్పుకోవడం వల్ల ఎలాంటి లాభం లేదని, ఆ సమయం ఇప్పటికే మించిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి కేవలం కొద్ది రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ తరుణంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు టోర్నీలో పాల్గొనాలా? వద్దా? అనే మీమాంసలో పడింది. భద్రతా కారణాల రీత్యా భారత్‌కు రావడానికి బంగ్లాదేశ్ నిరాకరించడంతో, ఐసీసీ ఆ జట్టును టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను గ్రూప్-సి లోకి చేర్చింది. ఈ పరిణామంతో అప్రమత్తమైన పాక్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, తమ ప్రభుత్వం ఆదేశిస్తే తాము కూడా టోర్నీ నుంచి తప్పుకుంటామని హెచ్చరించారు. దీనిపై తుది నిర్ణయం ఫిబ్రవరి 2 (సోమవారం) నాటికి వెలువడే అవకాశం ఉంది. అయితే, పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ మాత్రం బోర్డు తీరును తప్పుబట్టారు. "ఏ నిర్ణయానికైనా ఒక సమయం ఉంటుంది. ఇనుము వేడిగా ఉన్నప్పుడే కొట్టాలి. బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ చర్చలు జరుపుతున్నప్పుడే పాక్ గట్టిగా నిలబడాల్సింది. ఇప్పుడు ఆ సమయం దాటిపోయింది" అని ఆయన విశ్లేషించారు. టోర్నీ నుంచి పూర్తిగా తప్పుకోవడం కంటే, భారత్‌తో జరిగే మ్యాచ్‌లను బహిష్కరించడమే సరైన మార్గమని ఆయన కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా భారత్-పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. ఒకవేళ పాక్ ప్రభుత్వం భారత్‌తో ఆడవద్దని చెబితే, ఐసీసీ ఆ నిర్ణయాన్ని అంగీకరించక తప్పదని లతీఫ్ పేర్కొన్నారు. ఒకవేళ ఫైనల్‌లో భారత్ ఎదురైనా సరే ఆడకూడదని, అప్పుడే ఐసీసీపై ఒత్తిడి పెరుగుతుందని ఆయన సూచించారు. మరోవైపు ఈ టోర్నీ కోసం సల్మాన్ అలీ ఆఘా నాయకత్వంలో పాక్ ఇప్పటికే జట్టును ప్రకటించింది. మరి మొహ్సిన్ నఖ్వీ ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ పొందుతారా? లేక లతీఫ్ చెప్పినట్టు భారత్‌తో మ్యాచ్‌ను మాత్రమే బహిష్కరిస్తారా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.

### నల్లగా ఉన్నోడే కావాలి అని

# నన్ను సెలక్ట్ చేశారు..



నటనపై ఉన్న ఇష్టంతో హైదరాబాద్ వచ్చి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నవారు చాలా మంది ఉన్నారు. అందులో హీరో సుహాస్ ఒకరు. యూట్యూబ్ వీడియోలతో కెరీర్ స్టార్ట్ చేసి.. సిల్వర్ స్క్రీన్ పై నటుడిగా ఇమేజ్ సంపాదించుకున్నారు. ఆయన ప్రధాన పాత్రలో డైరెక్టర్ సందీప్ రాజ్ తెరకెక్కించిన కలర్ ఫోటో చిత్రానికి ఎంత రెస్పాన్స్ వచ్చిందో చెప్పక్కర్లేదు. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు సుహాస్. కమెడియన్ గా ఎంట్రీ ఇచ్చి కలర్ ఫొటో సినిమాతో హీరోగా మారిపోయాడు ఈ టాలెంటెడ్ హీరో.. అంతకు ముందు పలు షార్ట్ ఫిలిమ్స్ లో సోషల్ మీడియాలో మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. తన నటనతో, కామెడీ టైమింగ్ తో తక్కువ సమయంలోనే హీరోగా సక్సెస్ అయ్యాడు. సుహాస్ ఎలాంటి పాత్రలైన అలవోకగా పోషిస్తూ దూసుకుపోతున్నాడు. కేవలం హీరోగానే కాదు. నెగిటివ్ రోల్స్ లోనూ అద్భుతంగా నటిస్తున్నాడు. వైవిధ్యమైన కథలతో సినిమాలు చేస్తూ పేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాడు సుహాస్. ఇక ఇప్పుడు ఓ భామ అయ్యో రామ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు సుహాస్. ఈ సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటూ బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో సుహాస్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. సుహాస్ 2014లో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాడు. వచ్చిన మొదటి ఒకటి, రెండు సంవత్సరాలు ఆడిషన్స్‌కే సరిపోయాయని ఆయన తెలిపాడు. 2015 చివరి నాటికి చాయ్ బిస్కెట్ టీమ్ స్టార్ట్ అవ్వడం తన కెరీర్‌కు చాలా సహాయపడిందని, అది లేకపోతే తన ప్రయాణం చాలా తేడాగా ఉండేదని ఆయన అన్నాడు. చాయ్ బిస్కెట్ ద్వారా చాలా మంది దర్శకులు, నటులతో పరిచయం ఏర్పడిందని సుహాస్ పేర్కొన్నాడు. నటుడిగా మంచి రోల్స్ చేయాలని ఇండస్ట్రీకి వచ్చానని, అయితే హీరో అవ్వాలని తాను నిజంగా అనుకోలేదని సుహాస్ అన్నాడు. తాను హీరోగా మారాలని అనుకుంటున్న సమయంలోనే పుష్ప చిత్రంలో కేశవ పాత్రకు దర్శకుడు సుకుమార్ తనను సంప్రదించారని తెలిపాడు. ఆ సమయంలోనే కలర్ ఫోటో చిత్రం కోసం బిజీగా ఉండటం వలన పుష్పలో నటించే అవకాశం కోల్పోయానని సుహాస్ వివరించారు. పుష్ప సినిమా మిస్ అయ్యింది. అప్పుడు ఫ్రెండ్ రోల్స్ చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాను.. ఇప్పుడు నన్ను హీరోగా పెట్టి సినిమా తీయడం అవసరమా అని కలర్ ఫోటో దర్శకుడు నా స్నేహితుడు సందీప్ తో చెప్పినప్పుడు.. కలర్ ఫోటో సినిమాను నువ్వు హీరోగా కనిపించాలని కాదు, నల్లగా ఉన్నోడే కావాలి అందుకే అడుగుతున్నాను" అని సరదాగా అన్నారని ఆయన గుర్తుచేసుకున్నారు. పెద్ద సినిమా అవకాశం మిస్ అవుతుందని అప్పట్లో బాధపడ్డానని, అయితే ఆ తర్వాత కలర్ ఫోటో కూడా తన కెరీర్‌కు సహాయపడిందని అన్నాడు. సుకుమార్ గారు కచ్చితంగా నువ్వే చేయాలంటే చేసేసేవాడిని అని కూడా సుహాస్ తెలిపాడు. తన కొత్త చిత్రం ఓ బొమ్మ అయ్యో రాము గురించి మాట్లాడుతూ, ఇది ఒక రామ్ కామ్ అని, ఈ జోనర్‌లో మొదటిసారి నటిస్తున్నానని సుహాస్ తెలిపారు. ఈ చిత్రంలో తన పాత్ర డిఫరెంట్‌గా ఉంటుందని, మొదటి సగం ఎనర్జిటిక్‌గా ఉంటే, రెండవ సగంలో తన పాత్రకు ఒక ట్రామా ఉంటుందని, దాని ఆధారంగా కథ నడుస్తుందని వివరించారు.

### ఏంటండీ మేడమ్..

# అందంతో చంపేస్తున్నారు..

### నెట్టింట సీరియల్ బ్యూటీ అరాచకం.. ఫ్యాన్స్ రియాక్షన్ ఇదే..

ప్రస్తుతం సినిమా హీరోయిన్లతో పాటు సీరియల్ తారలకు సైతం యమ క్రేజ్ ఉంటుంది. అలాగే సోషల్ మీడియాలో సీరియల్ తారలు చేసే హడావిడి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందంతోపాటు.. గ్లామర్ ఫోజులతోనూ చంపేస్తున్నారు. పైన ఫోటోలో కనిపిస్తున్న నటిని గుర్తుపట్టారా..? తన అందంతో కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. ప్రస్తుతం బుల్లితెరపై విజయవంతంగా దూసుకుపోతున్న బ్రహ్మముడి సీరియల్లో స్వప్న పాత్రలో నటిస్తూ తన నటనతో ఆకట్టుకుంటుంది. టాప్ రేటింగ్‌తో దూసుకుపోతున్న ఈ సీరియల్లో స్వప్న పాత్రతో పాపులర్ అయ్యింది. ఆ నటి పేరు రూప ముగ్గల్ల. ఇప్పటివరకు ఈ అమ్మడు ఎన్నో సీరియల్స్ చేసింది. కానీ ఆమెకు బ్రహ్మముడి సీరియల్ పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం స్వప్న పాత్రలో చీరకట్టులో తన నటనతో ఆకట్టుకుంటున్న ఈ అమ్మడు.. సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంది. తాజాగా ఇన్ స్టాలో ఆమె షేర్ చేసిన ఫోటోస్ వైరల్ గా మారాయి. నీలిరంగు లెహంగాలో మరింత అందంగా ముస్తాబైంది. చేతిలో నెమలి పించంతో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. అందంతోపాటు నటనతోనూ ఆకట్టుకుంటుంది.



# 'అలాంటి డ్రెస్‌లో రా.. నీ బాడీ చూడాలి అన్నాడు'..

### ఆయన నిజ స్వరూపాన్ని బయట పెట్టిన ఐశ్వర్య రాజేశ్



సినిమా ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ఉదంతాలపై ఒక్కొక్కరు నోరు విప్పుతున్నారు. కొందరు దర్శకులు, నిర్మాతల చేతిలో తమకు జరిగిన చేదు అనుభవాలను ధైర్యంగా పంచుకుంటున్నారు. తాజాగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా హీరోయిన్ కూడా తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టారు. దక్షిణాది సినిమా ఇండస్ట్రీలో అందం కన్నా అభినయానికి ప్రాధాన్యమిచ్చే హీరోయిన్లలో ఐశ్వర్యా రాజేశ్ ఒకరు. తెలుగుతో పాటు తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోందీ అందాల తార. ఓ వైపు సీనియర్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలతోనూ మెప్పిస్తోందీ ముద్దుగుమ్మ. గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకుంది ఐశ్వర్య. వెంకటేశ్‌కు భార్య భాగ్యలక్ష్మి పాత్రతో అందరిమన్ననలు అందుకుంది. ప్రస్తుతం తెలుగు సినిమాలతో పాటు తమిళ్ మూవీస్ లోనూ నటిస్తోన్న ఈ అందాల తార తాజాగా ఒక ఇంటర్వ్యూకు హాజరైెది. ఇందులో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా గతంలో ఓ నిర్మాత చేతిలో తనకు ఎదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని పంచుకుంది. 'నేనే కాదు.. ప్రతి ఒక్క అమ్మాయి ఏదొక టైమ్‌లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొని ఉంటుంది. ఒక నిర్మాత నాతో.. ' నైట్ అమ్మాయిలు దుస్తులు వేసుకుంటారు కదా.. నువ్వు ??అలాగే వేసుకుంటే 'ఐ వాంట్ సీ యువర్ బాడీ'అని నాతో అన్నారు. అది చూసి ఇలా ఎంతమంది అమ్మాయిలని చేసుంటారని నాకు అనిపించింది. నటన గురించి కాకుండా ఇలా మాట్లాడటం నన్ను చాలా బాధించింది' అని ఐశ్వర్య వాపోయింది. అయితే ఆ నిర్మాత ఎవరనే విషయం మాత్రం వెల్లడించలేదీ స్టార్ హీరోయిన్.

#### డ్రెస్సింగ్ గురించి ఏమన్నారంటే?

కాగా ఆడవాళ్ల డ్రెస్‌ల విషయంపై స్పందించిన ఐశ్వర్య .. మనం సందర్భానికి తగినట్లుగా వేసుకోవడం మంచిదని సలహా ఇచ్చింది. ' మా ఇంట్లో మా బ్రదర్.. అమ్ములు ఈ డ్రెస్ బాగాలేదు అని చెబితే వెంటనే దానిని పక్కన పెట్టేస్తాను. నేను ఎప్పుడైనా ఫారెన్ వెళితే అక్కడ వెస్ట్రన్ డ్రెస్సులు వేసుకుంటా. కానీ ఇక్కడ ఉన్నప్పుడు ఎవరి ఫీలింగ్స్ ని హర్ట్ చేయడం నాకు ఇష్టం లేదు. అసలు డ్రెస్సింగ్ పై నా ఒపీనియన్ చెప్పాలి అంటే.. రెస్పాన్సిబుల్ గా ఉండాలి అని అంటాను. ఎక్కడికైనా షాపింగ్ మాల్స్ ఓపెనింగ్ కి వెళితే అక్కడ జనాలు ఎలా ఉంటారో తెలుసు. కాబట్టి రివీలింగ్ డ్రెస్సులు వేసుకోవడం మంచిది కాదు' అని చెప్పుకొచ్చిందీ అందాల తార.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com